వాసిలి
గత వారం పుస్తకాలపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

29-9-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 242 పేజీలు: 10+4 వెల: 8.00


**ఇజ్రాయెల్ దాడుల్లో హెజ్బుల్లా చీఫ్ హతం**

**నేరం రుజువైతే మాజీ ప్రిన్సిపాల్‌కు ఉరిశిక్షే**


5లో

# 'స్వర్ణాంధ్ర' సాధిద్దాం, రండి

## ప్రజల సూచనలు, సలహాలు ఇవ్వాలని సిఎం చంద్రబాబు పిలుపు

## 100 రోజుల కూటమి ప్రభుత్వంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు

### ప్రజారోగ్యంపై ప్రత్యేక చర్యలు: సిఎం



**విజయవాడ,సెప్టెంబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** స్వర్ణాంధ్ర లక్ష్యంగా ఎపి ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ క్రమంలో ప్రజలనుంచి సలహాలు,సూచనలు ఆహ్వాని స్తున్నట్లు ఆయన తెలిపారు.స్వర్ణాంధ్ర సాధనకు ప్రజల నుంచి వారి అభిప్రాయాలు ప్రభుత్వానికి పంపాలని సామాజిక మాధ్యమం ఎక్స్ (పూర్వపు ట్విటరు)లోని తన ఖాతా చంద్ర బాబు పోస్టు చేసారు. "స్వర్ణాంధ్ర.ఏపి.జీఓ.ఐఎన్/సజెక్షన్స్ (ఆంగ్లంలో చిన్నఅక్షరాలు) ద్వారా పంప వచ్చునన్నారు. ఇలా చేసిన అనంతరం అభినంద నలు ఇ-సర్టిఫికెట్ ద్వారా అందుకోవచ్చని చెప్పారు.2047 నాటికి మెరుగైన వృద్ధిరేటు సాధనే లక్ష్యమని తెలిపారు.స్వర్ణాంధ్రప్రదేశ్ .2047 వైపు ప్రయాణాన్ని ప్రారంభించామని చెప్పారు.ఏపీ భవిష్యత్తు రూపకల్పనకు పౌరుల సూచనలు ఆహ్వానిస్తున్నట్లు చంద్రబాబు పేర్కొన్నారు. ఎక్స్‌లోనే మరో పోస్టులో పేదల సమస్యల పరిష్కారం విషయంలో తమ ప్రభుత్వం రాజీపడదని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు.100 రోజుల తమ కూటమి ప్రభుత్వ పాలనలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. రాష్ట్రంలో స్వచ్ఛత. ప్రజారోగ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు. పరిపాలనా వ్యవస్థలో అన్నిలోటుపాటులను సరిచేసుకుంటూ ప్రజాప్రయోజన దిశలో ముందుకు సాగాలన్నారు,ఆ దిశలో ఆయన ఆయా శాఖల అధికారులు కీలకాదేశాలు జారీ చేసామన్నారు. చెత్త నుంచి సంపద సృష్టించవచ్చని తాను ఏనాడో చెప్పానని, ఇప్పుడు ఎన్నో ప్రైవేటు సంస్థలు చెత్తను విద్యుత్తుగా మార్చి మనకు డబ్బులు చెల్లించడానికి ముందుకొస్తున్నాయని దాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలన్నారు.

అన్ని మున్సిపాల్టీల్లో చెత్త సేకరించి, దాని నుంచి విద్యుత్తు తయారీ దిశగా అడుగులు వేయాలన్నారు. రహదారుల నిర్వహణ పిపిపి విధానంలో ప్రైవేటు సంస్థలకు అప్పగించే అంశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. రాష్ట్రం ఆరోగ్య బీమా నిర్వహణ దేశంలోనే అత్యంత బెస్ట్ మోడల్‌గా ఉండాలన్నారు. నాడు తాము వైద్య రంగంలో పిపిపి మోడల్‌లో చేపట్టిన చర్యలో భాగంగా మెడ్ టెక్ ఏర్పాటు చేస్తే అది ఇప్పుడు దేశంలోనే నెంబర్ వన్‌గా ఉందన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో నాణ్యమైన వైద్యం అందించేందుకు కృషి చేయాలి. వైద్య ఆరోగ్య శాఖ, ఆస్పత్రుల పనితీరును మెరుగుపర్చాల్సిన అవసరం ఉంది. ఓపెన్ మార్కెట్‌తో పోటీ పడేందుకు ప్రయత్నించాలి. ప్రజారోగ్యానికి పెద్ద పీట వేయాలి. సామాన్యుడికి మెరుగైన వైద్యం అందుబాటులోకి రావాలి. సామాన్యుడు ఖర్చు చేసిన ప్రతి రూపాయికి తగ్గ వైద్యం అందాలి.

కార్పొరేట్ ఆస్పత్రులు లాభాలు ఆశించి మెరుగైన వైద్యం అందిస్తున్నప్పుడు మనం ఏలాభం లేకుండా కేవలం సేవ చేస్తున్నప్పుడు ఎందుకు మెరుగైన వైద్యం అందించలేకపోతున్నాం? ఈ అంశంపై అధికారులు దృష్టిసారించాలి. ఇన్సూరెన్స్ కూడా అందరికి యూనిఫాంగాపెట్టాలి. ప్రైవేట్ ఆస్పత్రులతో మనం ఎందుకు పోటీపడలేం? రాబోయే రోజుల్లో ప్రైవేట్ ఆస్పత్రులతో >>2



శనివారం గ్రామీణాభివృద్ధి పనులపై సమీక్ష జరుపుతున్న డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

# అక్టోబర్ 14 నుంచి అభివృద్ధి 'పండుగ'

## స్థానిక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలను భాగస్వాములను చేయాలి: డి.సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ సెప్టెంబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రామాల్లో అభివృద్ధి పనుల్ని పండుగలా చేయాలని, అక్టోబరు 14 నుంచి 20 వరకు ప్రతి పల్లెలో పనులకు శ్రీకారం చుట్టాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులకు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించారు.స్థానిక ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీల్ని ఇందులో భాగస్వాముల్ని చేయాలని తెలిపారు. గ్రామీణాభివృద్ధి పనులపై తన క్యాంపు కార్యాలయంలో అధికారులతో ఆయన సమీక్షించారు. 15వ ఆర్థిక సంఘం నుంచి రూ.1987 కోట్లు, ఎన్ఆర్ఇజిఎస్ ద్వారా రూ.4500 కోట్ల నిధులు కేంద్రం >>2

# వెయ్యి కోట్లతో పర్యాటకం అభివృద్ధి



**రాష్ట్ర పర్యాటక మంత్రి దుర్గేష్**

**విజయవాడ సెప్టెంబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి:** రూ.1000 కోట్లతో రాష్ట్రంలో పర్యాటకాన్ని అభివృద్ధి చేస్తామని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. అందులో భాగంగా కేవలం అమరావతి రాజధానిలోనే మెగా టూరిజం పేరుతో రూ.500 కోట్లు ఖర్చు చేస్తామన్నారు. శ్రీశైలం అఖండ గోదావరి, సూర్య లంక బీచ్, సంగమేశ్వరంలాంటి ప్రాంతాలను ఐకానిక్ టూరిస్ట్ సెంటర్లుగా తీర్చిదిద్దుతామన్నారు. అక్టోబర్ 15 నాటికి కేంద్ర ప్రభుత్వానికి సమగ్ర నివేదిక సమర్పిస్తామన్నారు. అనంతరం రెండేళ్లలో పర్యాటక ప్రాజెక్టులన్నింటిని పట్టాలెక్కిస్తామన్నారు. రాష్ట్రంలో పర్యాటకాన్ని అభివృద్ధి చేసేందుకు విదేశాల నుండి పెట్టుబడులు వెల్లువలా వస్తున్నాయన్నారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ వియత్నాం టూరిజం కాన్ క్లేవ్ నిర్వహించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు .ఈ కార్యక్రమం తర్వాత వియత్నాంనుండి విశాఖకు ఫ్లైట్ ఏర్పాటుచేసేందుకు ముందుకు వచ్చారన్నారు. రాష్ట్రంలో నెలకొన్న శాంతియుతవాతావరణం, రాజకీయ చిత్తశుద్ధిక ఇందుకు కారణంఅన్నారు. పర్యాటక రంగంలో పెట్టు >>2

# కొత్త అబ్కారీ పాలసీ రెడీ

## అమలుకు అంతా సిద్ధం కావాలి: ఎక్సైజ్ కమిషనర్

**విజయవాడ సెప్టెంబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి:** అతి త్వరలో రానున్న నూతన ఎక్సైజ్ పాలసీ అమలుకురాష్ట్ర వ్యాప్తంగా అబ్కారీ శాఖ సంసిద్ధంగా ఉండాలని ఆ శాఖ సంచాలకులు నిషాంత్ కుమార్ తెలిపారు. అవసరమైన మౌలిక సదుపాయాలు, యంత్రాంగాన్ని సిద్ధం చేసుకోవాలని సూచించారు. శుక్రవారం కమిషనరేట్ నుండి సంచాలకు ఐఎంఎల్ డిపోలు, రిటైల్ అవుట్ లెట్ల బాధ్యులతో దృశ్య శ్రవణ విధాన సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతమున్న దేశీయ తయారీ విదేశీ మద్యం డిపోలు, రిటైల్ అవుట్‌లెట్‌ల పనితీరును ఈ సందర్భంగా మదింపు చేశారు. సమీక్షలో భాగంగా డిపోలు, ప్రభుత్వ రిటైల్ అవుట్‌లెట్‌లో నిల్వలను ఎప్పటికప్పుడు అంచనా వేయాలని నిషాంత్ కుమార్ సూచించారు.

ప్రభుత్వానికి నష్టంవచ్చే విధంగా షాపులను నిర్దేశించిన సమయానికంటే ముందుగా మూసివేయటాన్ని అంగీకరించబోమని, తప్పనిసరిగా సమయపాలన పాటించాలని స్పష్టం చేశారు. ప్రతి షాపులోనూ తగినంత మేర నిల్వలు నిర్వహించాలని అధికారు లను ఆదేశించారు. ప్రొహిబిషన్, ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్‌లు తమ పరిధిలోని స్టేషన్‌లను సందర్శించాలని >>2

# ఎవరి మెడకు 'కల్తీ' లడ్డూ!

## • పోటు విభాగం అధికారులపై వేటు తప్పదా? • తిరుపతి,తిరుమలలో 'సిట్'దర్యాప్తు



తిరుమలలో సిట్ అధికారి సర్వశ్రేష్ఠత్రిపాఠి బృందం

**తిరుమల,సెప్టెంబరు 28ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి లడ్డూప్రసాదం తయారీలో కీలకమైన నెయ్యి కల్తీచేశారనే వివాదం ఎవరి మెడకు చుట్టుకోనుందనే విషయం టిటిడి ఉద్యోగుల్లో ఆందోళన కలిగిస్తోంది. పవిత్రమైన దేవుని లడ్డూల తయారీలో గత ఐదేళ్ల వైఎస్సార్సీ ప్రభుత్వంలోని గత టిటిడి ధర్మకర్తలమండలి తక్కువ రేటుకు టెండర్ కేటాయించి నాణ్యత లేని, కల్తీ నెయ్యి సరఫరా జరిగిందనే విషయం ఇప్పటికే తిరుమల పోటులోని శ్రీవైష్ణవబ్రాహ్మణులు ప్రస్తుత టిటిడి ఇఒ జె.శ్యామలరావుకు రెండునెలల క్రిందటే ఫిర్యాదు చేసిన విషయం విదితమే. లడ్డూ రుచికరంగా, నాణ్యత తీసికట్టుగా తయారవడం వెనుక నాణ్యతలేని నెయ్యి, నాసిరకం ముడిసరుకులు వినియోగించారనే సమాచారం పోటులోని వైష్ణవ బ్రాహ్మణులు,కార్మికులు టిటిడి అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఆవునెయ్యిలో జంతువుల కొవ్వునూనె, చేపనూనెతోబాటు ఇతర శాఖాహార పదార్థాల నూనె వాడారనే ఆధారాలతో స్పష్టతకు వచ్చారు. ఆ తరువాత ఈ విషయాన్ని టిటిడి అధికారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు తెలియజేశారు. పవిత్రమైన దేవుని లడ్డూలో జంతువుల కొవ్వునూనె వాడారనే కల్తీనెయ్యి విషయం



బయటకు వచ్చింది. గత పదిరోజులుగా దేశవ్యాప్తంగా నేగాక ప్రపంచంలోని హిందు భక్తుల్లో అలజడి రేకెత్తించింది. నెయ్యి కల్తీ విషయం భక్తుల్లో సంచలనంగా మారింది.

**కల్తీనెయ్యి ఘటనపై ప్రభుత్వం సీరియస్:** కోట్లాదిమంది హిందు భక్తులు పవిత్రంగా, భక్తితో స్వీకరించే లడ్డూ ప్రసాదం కల్తీనెయ్యితో తయారుచేశారనే ఘటనను ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. జంతువుల కొవ్వునూనె వాడారనే ఆధారాలతో ఇందుకు కారకులైన వారిపై చట్టపరంగా కఠినచర్యలుతీసుకోవాలని, ఇలాంటి >>2

# భగ్గుమంటున్న పశ్చిమాసియా

## ఇరాన్‌లో హైఅలర్ట్

**టెహ్రాన్, సెప్టెంబర్ 28:** ఇజ్రాయెల్, హెజ్‌బొల్లాల మధ్య జరుగుతోన్న పోరుతో పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇజ్రాయెల్ దళాలు చేస్తోన్న భీకరదాడులతో హెజబొల్లాకు భారీ నష్టం సంభవిస్తోంది. తాజాగా ఆ గ్రూప్ చీఫ్ హసన్ నస్రల్లాను మట్టుపెట్టినట్లు సమాచారం. ఇజ్రాయెల్ సైన్యం దూకుడు వేళ ఇరాన్ అప్రమత్తమవుతోంది. తమ సుప్రీంలీడర్ అయతుల్లా అలీ ఖమేనీని సురక్షిత ప్రాంతానికి తరలించినట్లు తెలుస్తోంది. లెబనాన్ రాజధాని బీరుట్‌లోని హెజ్‌బొల్లా ప్రధాన కార్యాలయంపై ఇజ్రాయెల్ బాంబులను ప్రయోగించింది. ఈ దాడుల్లో హెజ్‌బొల్లాఅధిపతి హసన్ నస్రల్లా మరణించినట్లు తాజాగా ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ ధృవీకరించింది. ఆసమయంలో నస్రల్లాఇదే కార్యాలయంలో సమావేశం నిర్వహిస్తున్నట్లు తమకుపక్కా సమాచారం వచ్చిందని ఇజ్రాయెల్ వెల్లడించింది.

# ధర్మవరంలో ఉద్రిక్తత

## టిడిపి, బిజెపి మధ్య భగ్గుమన్న విభేదాలు

**అనంతపురం, సెప్టెంబరు 28 ప్రభాతవార్త బ్యూరో:** బిజెపి అగ్రనేత, రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రాతినిధ్యం వహిస్తున్న శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం శాసనసభ నియోజకవర్గంలో టిడిపి, బిజెపి మద్దతు దారుల మధ్య అగ్గి రాజుకుంది. ధర్మవరం మున్సిపల్ కమిషనర్‌గా మల్లికార్జున విధులు నిర్వహించ వద్దని టిడిపి నేత పరిటాల శ్రీరామ్, ఆయన మద్దతు దారులు పట్టు బడుతుంటే ధర్మవరం మున్సిపల్ కమిషనర్‌గా మల్లికార్జున ఉండాలని రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ గట్టిగా పట్టుబడుతుండడం వివాదంగా మారింది. రెండు వర్గాలు పంతానికి పోవడంతో పరిస్థితి విషమిస్తోంది. శనివారం మంత్రి కాన్వాయిని అడ్డుకునేందుకు టిడిపి వర్గీయులు యత్నించారు. అంటే పరిస్థితిఎలా ఉందో >>2



శనివారం తిరుచానూరు పద్మావతీ అమ్మవారిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ - '2'లో

# రాష్ట్రంలో ఉత్తమ రైల్వే స్టేషన్‌గా తిరుపతి ఎంపిక

## ప్రపంచ పర్యాటక పురస్కారం అందుకున్న గుంతకల్లు ఎడిఆర్ఎం సుధాకర్

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని గుంతకల్లు రైల్వే డివిజన్, తిరుపతి రైల్వే స్టేషన్‌కు రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక ఉత్తమ రైల్వే స్టేషన్ పురష్కారంలభించింది. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగావిజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో సిఎం చంద్రబాబు నాయుడు చేతుల >>2

# విద్యుదుత్పత్తిలో కొత్తపుంతలు

## సిఎం చంద్రబాబు సమక్షంలో ఎపి జెన్‌కో, నేషనల్ పవర్ కార్పొరేషన్ భాగస్వామ్య ఒప్పందం

### దాని ద్వారా రానున్న రూ. 100106 కోట్లు పెట్టుబడులు

### కొత్తగా 5070 మె.వా. విద్యుత్ అందుబాటులోకి

**విజయవాడ సెప్టెంబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యుత్తు ఉత్పత్తిరంగంలో ఎపి ప్రభుత్వం పలు మార్పులు చేపట్టింది. రాష్ట్రంలో పంప్డ్ స్టోరేజి విద్యుత్ ప్రాజెక్టుల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన విద్యుత్ ఉత్పత్తి సంస్థ ఎపి జెన్‌కో, నేషనల్ హైడ్రోఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ లు భాగస్వామ్యయ్య ఒప్పందంపై సిఎం చంద్రబాబు సమక్షంలో సంతకాలు చేశాయి. దీనిద్వారా మొత్తంగా రూ.100106 కోట్ల పెట్టుబడులు రానున్నాయి. ప్రతిపాదిత పిఎస్పీలను రెండుదశల్లో పూర్తి చేయనున్నారు. వీటిద్వారా కొత్తగా 5070 మెగావాట్ల విద్యుత్ అందుబాటులోకి రానుంది. సచివాలయంలో శుక్రవారం సాయంత్రం సిఎం చంద్రబాబు సమక్షంలో ఎన్‌హెచ్‌పీసీ వీసీ, ఎండీ రాజ్‌కుమార్ చౌదరీ, జెన్‌కో ఎండీ చక్రధర్ బాబు ఈ అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం రాష్ట్రంలో పిఎస్పీలు పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టులను రెండు సంస్థలు సంయుక్తంగా అభివృద్ధి చేస్తాయి. ప్రాజెక్టుల ఏర్పాటు వ్యయాన్ని సమానంగా భరిస్తాయి. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రాథమిక అనుమతులు నీటి కేటాయింపులు ప్రాజెక్టు ఏర్పాటుకు భూసేకరణ నిపుణులైన సిబ్బంది నిర్మాణానికి అవసరమైన నిధులను ఒప్పందంలోని వాటా మేరకు ఎపి జెన్‌కో సమకూరుస్తుంది.

కేంద్ర ప్రభుత్వ సంస్థలు సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ పర్యావరణ అటవీ శాఖల నుంచి ప్రాజెక్టులకు అనుమతులు తీసుకురావడం, సాంకేతిక సిబ్బంది. తన వాటా కింద పెట్టుబడి మొత్తాన్ని ఎన్‌హెచ్‌పీసీ సమకూరుస్తుంది. పెట్టుబడి వ్యయం కింద అవసరమైన మొత్తాన్ని జాతీయ , అంతర్జాతీయ సంస్థల నుంచి సమకూర్చేలా సంప్రదింపులు జరుపుతుంది. ప్రతి ఐదేళ్లకు రొటేషన్ విధానంలో చైర్మన్ ఎండీ నియామకం, జేవీ కంపెనీ మొదటి చైర్మన్‌గా ఎపి జెన్‌కో వ్యవహారిస్తుంది. ఒక సంస్థనుంచి చైర్మన్ ఉంటే మరో సంస్థ అధికారిని ఎండీ సిఎఫ్ఓగా జేవీకంపెనీ నామినేట్‌చేస్తుంది. రాష్ట్రంలో అందుబా >>2



ఎపి జెన్‌కో, నేషనల్ హైడ్రోఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్‌లు భాగస్వామ్య ఒప్పందం చేసుకున్న దృశ్యం

**భద్రతా మండలిలో భారత్ సభ్యత్వ డిమాండ్‌కు పెరుగుతున్న మద్దతు**

5లో



ముఖ్యమంత్రి చంద్రబాబు నుంచి ఉత్తమ రైల్వే స్టేషన్ అవార్డును అందుకున్న ఎడిఆర్ఎం సుధాకర్

# తిరుపతి ఎంపిక

>> మీదుగా రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని గుంతకల్లు రైల్వే డివిజన్ అదనపు డిఆర్ఎం సుధాకర్, తిరుపతి రైల్వే స్టేషన్ డైరెక్టర్ కె.సత్యనారాయణలు అందుకున్నారు.

**తిరుపతి రైల్వే స్టేషన్ప్రాముఖ్యం :**

దేశీయ పర్యటక రంగం అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న దక్షిణ మధ్య రైల్వే గొప్ప సాంస్కృతిక వారసత్వ, పర్యటక అవకాశాలకు భారతదేశం ప్రసిద్ధి గాంచింది. దేశ వ్యాప్తంగా పర్యటించాలనుకునే ఔత్సాహిక పర్యటకులకు సాధ్యమైనంత ఉత్తమ సేవలను అందించడంలో దక్షిణ మ ధ్య రైల్వే అగ్రగామిగా ఉంది. ఈ దిశలో భాగంగా దక్షిణ మధ్య రైల్వే భారతదేశంలోని అన్ని ప్రధాన నగరాలకు, దేశంలోని అన్ని ముఖ్యమైన యాత్రా కేంద్రాలకు రైళ్లను నడుపుతోంది. భారతదేశంలోని ఉత్తర, దక్షిణ, తూర్పు, పశ్చిమ ప్రాంతాల నుంచి ప్రపంచ ప్రఖ్యాత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి సదుపాయాల కల్పన, మెరుగైన రైలు అనుసంధానంతో తిరుమలలోని వేంకటేశ్వర స్వామి ఆలయానికి నిరంత, సౌకర్యవంతమైన ప్రయాణానికి మార్గం సుగమం చేశాయి. తిరుపతి రైల్వే స్టేషన్కు ప్రతిష్టాత్మక ఉత్తమ రైల్వే పురస్కారం ఎందుకు వచ్చిందంటే.. అంతర్జాతీయ ప్రమాణాలతో సౌకర్యాలు కల్పించడంలో భాగంగా తిరుపతి రైల్వే స్టేషన్ను అమృత్ భారత్ స్టేషన్పథకం కింద సుమారు రూ.300 కోట్ల వ్యయంతో పునరాభివృద్ధి పనులు మే 2022లో ప్రారంభమయ్యాయి. ఫిబ్రవరి 2025 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. 2024 సెప్టెంబర్ నాటికి అరవై శాతం పనులు పూర్తయ్యాయి. మిగిలిన పనులు శరవేగంగా జరుగుతున్నాయి. పునరాభివృద్ధి చేయబడిన తిరుపతి రైల్వే స్టేషన్ ప్రపంచ నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో యాత్రికులు, పర్యాటకులు రైలు వినియోగదారులకు సేవలందించేందుకు ప్రపంచ స్థాయి సౌకర్యాలు కలిగి ఉంటుంది. పునరాభివృద్ధి చేయబడిన స్టేషన్లో ఎయిర్కోర్స్, వెయిటింగ్ లాంజ్, ఫుడ్ కోర్ట్, విఐపి లాంజ్, కియోస్కులు, విశ్రాంతి గదులు, ఎస్కలేటర్లు, లిఫ్టులు మొదలైన ఆధునిక సౌకర్యాలు ఉంటాయి. అదనంగా, తిరుపతి స్టేషన్ దక్షిణం వైపు కొత్త స్టేషన్ భవన నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. బేస్మెంట్ ఫ్లోర్తోపాటు మొదటి, రెండవ, మూడవ, నాల్గవ అంతస్తులకు సంబంధించిన స్లాబ్ పనులు పూర్తయ్యాయి. అదనంగా, గ్రౌండ్, రెండవ అంతస్తుల్లో పనులు దాదాపు పూర్తయ్యాయి.

మూడవ అంతస్తులో కొనసాగుతున్న ఫ్లోరింగ్ పనుల విషయానికొస్తే గ్రౌండ్ ఫ్లోర్లో గ్రానైట్ పనులు తొంబైశాతం పూర్తయ్యాయి. రెండవ అంతస్తులో అరవైశాతం గ్రానైట్ ఫ్లోరింగ్ పనులు కూడా పూర్తయ్యాయి. తిరుపతి రైల్వే స్టేషన్లో 35 మీటర్ల వెడల్పుతో రెండు ఎయిర్ కాన్కోర్సుల నిర్మాణం వేగంగా సాగుతోంది. పునాదులు పూర్తయ్యాయి. స్టీల్ స్తంభాలు, 40 గిర్డర్లు నిర్మించ బడ్డాయి. కాంక్రీట్ ఫ్లోరింగ్ పూర్తయింది. ట్రస్సులు ప్రారంభించబడుతున్నాయి. భూగర్భ నీటి ట్యాంకులు తొంబై శాతం పూర్తయ్యాయి.

మురుగునీటి శుద్ధి కర్మాగారం పనులు కూడా ఎనబై శాతం మేర పూర్తయ్యాయి. వీటన్నింటినీ పరిగణలోకి తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం తిరుపతి రైల్వే స్టేషన్కు అంతర్జాతీయ పర్యాటక దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ పురస్కారానికి ఎంపిక చేసింది.

# 'స్వర్ణాంధ్ర' సాధిద్దాం, రండి

>> ప్రభుత్వ ఆస్పత్రులు పోటీపడాలి. ఇది సవాల్గా తీసుకొని అధికార యంత్రాంగం పనిచేయాలి. విశాఖను ఐటి హబ్ను చేసేందుకు ప్రణాళికను సిద్ధం చేయాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. మనం తీసుకుని వచ్చే నూతన ఐటీ పాలసీ కచ్చితంగా పెట్టుబడులకు ముందుకు వచ్చే వారికి అనుకూలరీతిలో ఉండే విధానాలతో అమలు చేస్తామన్నారు. తిరుపతిని ఎలక్ట్రానిక్స్ హబ్గా చేసేందుకు ప్రణాళికను సిద్ధం చేయాలని పేర్కొన్నారు. పేరున్న ఐటి. ఎలక్ట్రానిక్స్ కంపెనీలను ప్రత్యేకంగా ఆహ్వానించాలని లోకేష్ అధికారులకు సూచన చేసారు. ఉపాధి ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మన రాష్ట్రంలో ఐటి అభివృద్ధి చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులకు విద్య ముగియగానే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. ఐటి రంగంలో పెట్టుబడులకు వచ్చే వారికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండదండగా ఉంటుందన్నారు.

వి జయవాడ(కేసరపల్లి) ఐటి పార్కుతో సహా మన రాష్ట్రంలో ఎక్కడ ఐటి రంగాన్ని అభివృద్ధి చేయడానికి వీలుందో అక్కడ దృష్టిపెట్టి తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. పాఠశాల విద్యాస్థాయి నుంచే విద్యార్థులకు ఐటిపై అవగాహన కలిగించే దిశలో ప్రభుత్వ ఆలోచనా విధానం ఉంటుందన్నారు. కచ్చితంగా ఎపి ఐటి రంగంలో ఉన్నత ప్రమాణాలతో జాతీయ అంతర్జాతీయ రంగాలను ఆకర్షించే దిశలో సాగుతుందన్నారు.

# కొత్త అబ్కారీ పాలసీ రెడీ

>> ఆదేశించారు. పెండింగ్లో ఉన్న కేసులు ప్రస్తుతం విచారణలో ఉన్న కేసులను పరిశీలించి కార్యాలయానికి నివేదించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సబార్డినేట్ కార్యాలయాల్లో త్రైమాసికఅర్థ వార్షిక తనిఖీలు నిర్వహించాలన్నారు. దిగువ స్థాయి సిబ్బందికి సంబంధించి అవసరమైన బదిలీలలను నిర్వహించాలని నియామక అధికారులకు నిషాంత్ కుమార్ ఆదేశాలు జారీచేశారు. పాలసీ మార్పులు నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ రిటైల్ అవుట్లెట్లు ప్రైవేటు నిర్వహణకు మారుతున్న పరిస్థితులలో రిటైల్ అవుట్లెట్ల వద్ద ఆస్తుల భద్రతపై ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు, పిఓఎస్ మెషీన్లు, నగదు భద్రతా బీరువాలు, రిఫ్రిజిరేటర్లు ఇతర పరికరాలకు సంబంధించి జాబితాలు సిద్ధం చేయాలని ఆయా ప్రాంతాల స్టేషన్ హౌస్ ఆఫీసర్లు ఈ విషయంలో బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఈ సమస్యలను అధికమించటానికి అక్కడి ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించాలని సమస్యాత్మకంగా గుర్తించబడిన ప్రాంతాలలో అవసరమైన ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డిప్యూటీ కమిషనర్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్లు ఆయా ప్రాంతాల నుండి సమీక్షలో పాల్గొన్నారు.

# ధర్మవరంలో ఉద్రిక్తత

>> అర్థం చేసుకోవచ్చు. వివరాల్లోకి వెళ్తే.. శనివారం ఆసక్తికర సంఘటన చోటు చేసుకున్నాయి. ధర్మవరం మ ఉన్సిపల్ కమిషనర్ మల్లికార్జునను వెంటనే మార్చాలంటు మంత్రి సత్యకుమార్ కాన్వాయ్ని టిడిపి శ్రేణులు అడ్డుకున్నారు. టిడిపి, బిజెపి శ్రేణుల మధ్య వాగ్వాదం తోపులాట ఇరువర్గాలకు సర్ది చెప్పేందుకు పోలీసులు ప్రయత్నాలు చేయాల్సి వచ్చింది. కమిషనర్ను మార్చేంత వరకు ఆందోళన విరమించేది లేదంటూ టిడిపి శ్రేణులు అంటున్నారు. అందోళన కారులను సైడ్ చేసి మంత్రి సత్యకుమార్ కాన్వాయర్ పోలీసులు ముందుకు పంపించాల్సి వచ్చింది. కమిషనర్ మల్లికార్జున గోబ్యాక్.. గోబ్యాక్ కమిషనర్ డౌన్డౌన్ అంటు టిడిపి శ్రేణులు నినాదాలుచేశారు.

ధర్మవరం మున్సిపల్ కమిష నర్గా ప్రస్తుతం కొత్తగా మల్లికార్జున రావడంతో టిడిపి బిజెపి నేతల మధ్య వివాదం నెలకొంది. కమిషనర్ మల్లికార్జున గత వైసీపీ ప్రభుత్వంలో (2021 నుంచి 2023) వరకు ధర్మవరంలో కమిష నర్గా పని చేసినారు. ఆ సమయంలో టిడిపి వారిని ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ చెబుతున్నారు.

మున్సిపల్ స్థలాలను కమిషనర్ మల్లికార్జున అక్రమంగా వైసీపీ నాయకులకు అప్పనంగా కట్టబెట్టాడు అని అలాంటి వారిని మళ్లీ కమిషనర్గా ఎలా వేస్తారు పరిటాల శ్రీరామ్ ప్రశ్నిస్తున్నారు. వెంటనే కమిష నర్ మల్లికార్జున ధర్మవరం నుంచి వెళ్లిపోవాలి లేకపోతే కాలర్ పట్టుకొని బకటికి ఈడ్చేస్తామని టిడిపి నేత పరిటాల శ్రీరామ్ హెచ్చరిస్తున్నారు. అవగాహన లేకుండా వైసిపికి వత్తాసు పలికిన కమిషనర్ని మళ్లీ ఎలా నియమిస్తారు అని శ్రీరామ్ ప్రశ్నిస్తున్నారు.

**మల్లికార్జున సమర్థవంతమైన నాయకుడు అంటున్న మంత్రి సత్యకుమార్ :**

మున్సిపల్ కమిషనర్ వివాదంపై మంత్రి సత్యకుమార్ శనివారం విలేకరులకు వివరించారు. సమర్థవంతమైన అధికారి కాబట్టే కమిషనర్ మల్లికార్జునను నియమించాం.. ఆయన గతంలో ఏదో చేశాడని చెబుతున్నారు.

సరైన కారణాలు చూపలేదు అని మంత్రి సత్యకుమార్ వెల్లడించారు. గత ప్రభుత్వంలో ఆయన తప్పిదాలు ఉంటే చర్యలు తీసుకుంటామని, నాకు ధర్మవరం స్వచ్ఛ తగా ఉండాలనేది లక్ష్యం, ఇండుదకు నేను అధికారుల మీదనే ఆధారపడాలి కదా అని మంత్రి సత్యకుమార్ తన అభిప్రాయాన్ని వెల్లడించారు.

# అభివృద్ధి 'పండుగ'

>> నుంచి వచ్చినందున పనులకు ఇబ్బందులు తలెత్తవని పేర్కొన్నారు. గ్రామసభలు ఆమోదించిన పనులు ,15వ ఆర్థికసంఘం నిధులతో చేపట్టాల్సిన కార్యక్రమాలపై ప్రధానంగా చర్చించారు. 13326 పంచాయతీల్లో ఉపాధిహామీ పనులకు తీర్మానాలు చేశారని, ఈ మేరకు చేపట్టే పనుల్ని, పనిదినాల వివరాల్ని అధికారులు ఆయనకు వివరించారు.



శనివారం సిఎం చంద్రబాబుతో భేటీ అయిన కర్ణాటక మంత్రి ఈశ్వర్ బి.కండ్రే

# సిఎం చంద్రబాబుతో కర్ణాటక మంత్రి భేటీ

**విజయవాడ సెప్టెంబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం చంద్రబాబు నాయుడుని సచివాలయంలో కర్నాటక అటవీశాఖ మంత్రి ఈశ్వర్ బి. కండ్రే మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రానికి కర్నాటక నుండి కుంకీ ఏనుగులను పంపే అంశంలో ఎంఓయూ కుదుర్చుకునేందుకు వచ్చిన కర్నాటక మంత్రి ఈశ్వరన్ బి కండ్రే సీఎంను మర్యాదపూర్వకంగా కలిశారు.

# తిరుమలలో సిజెఐ జస్టిస్ చంద్రచూడ్

**తిరుమల,సెప్టెంబరు 28ప్రభాతవార్తప్రతినిధి:** భారతప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ వై.చంద్రచూడ్ కుటుంబంతో కలసి శనివారం రాత్రి తిరుమలకు చేరుకున్నారు. తిరుమల పద్మావతి అతిథిగృహం వద్ద టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ల వెంకయ్యచౌదరి, డిప్యూటీ ఇఒ భాస్కర్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. ఆదివారం ఉదయం శ్రీవారిసేవలో పాల్గొంటారు. అంతకుముందు శనివారం సాయంత్రం జస్టిస్ చంద్రచూడ్ కుటుంబంతో కలసి తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఒ శ్యామలరావు, జెఇఒ వీరబ్రహ్మం అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# సిఎం చంద్రబాబుతో లులు గ్రూప్ చైర్మన్ భేటీ

**విజయవాడ,సెప్తెంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం చంద్రబాబుతో లులుగ్రూప్ చైర్మన్యూసప్ ఆలీ భేటీ అయ్యారు. రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులుపై చర్చిం చారు. విశాఖలో మాల్ మల్టీ ఫ్లెక్స్, ఫైపర్ మార్కెట్ ఏర్పాటు విజయవాడ, తిరుపతిలోని మల్టీ ఫ్లెక్స్ లనిర్మాణంపై చర్చించారు. లులు బృందంతో సానుకూల వాతావరణంలో చర్చలు జరిగినట్లు ఎక్స్ (పూర్వపు ట్వీటరు)లో పోస్టుచేసారు. లులు ప్రతినిధులకు పూర్తి స్థాయిలో మద్దతిస్తామని, అభివృద్ధిలో పాల్గొనే భాగస్వా ములు కోసం ఎదురుచూస్తున్నామని చంద్రబాబు తెలిపారు.

# అభివృద్ధి

>> బడులు పెట్టేందుకు రాష్ట్రం నుండి పలువురు ఔత్సాహికులు ముందుకు రావాలని పిపిపి విధానంలో పర్యాటకాన్ని అభివృద్ధి చేయాలన్నారు. అందరం కలిసి సమీకృతంగా పనిచేసి రాష్ట్రాన్ని స్వర్ణ మయంగా తిర్చిదిద్దుకుందామన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు వచ్చాకే రాష్ట్రంలో శాంతిని సాధించుకుంటున్నామన్నారు. శాంతిస్థాపనకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు నిర్విరామంగా కృషిచేసి పర్యాటకాన్ని ఏ విధంగా అభివృద్ధి చేశారు మంత్రి వివరించారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా గడచిన ఐదేళ్లలో పర్యాటక రంగం క్షీణించింద న్నారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ స్వర్ణాంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. సుదీర్ఘ పరిపాలన అనుభవం ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో పేదలక కంట కన్నీరుతుడవడమే లక్ష్యంగా పాటుపడు తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆధ్వర్యంలో వీరి పైనున్న ప్రధాని నరేంద్ర మోడీ ఆశీస్సులతో రాష్ట్రం పర్యాటకంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నామని రాష్ట్ర పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.

# కొత్తపుంతలు

>> టులో ఉన్న వనరులను పూర్తి స్థాయిలో వినియోగించుకునే వెసులుబాటు, ప్రాజెక్టు వ్యయంలో భాగస్వామ్యం. ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయడం ద్వారావచ్చే అదనపు విద్యుత్తో గ్రిడ్ భద్రత . కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల నుంచి వేగంగా అనుమతులు, అంతర్జాతీయ సంస్థలు బ్యాంకులు నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీల నుంచి తక్కువ వడ్డీ రేటుకు రుణం పొందే అవకాశం. పిఎస్పీలకు సుమారు 11200 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టులను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. దీనికోసం సుమారు 50395 ఎకరాల భూమి సేకరించాలని అధికారుల అంచనా వేస్తున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 29-09-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
ద్వాదశి సా.4.48
మఖ పూర్తి
వర్జ్యం : సా.4.57-6.44
దు.సా.4.27-5.15
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** దీర్ఘకాలిక కోర్టుకేసుల నుండి బయటపడతారు. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

**వృషభం:** కళా, రాజకీయ రంగాల వారు సన్మానాలు, సత్కారాలు పొందుతారు.

**మిథునం:** బంధువులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు. కొత్త కార్యక్రమాలకు శ్రీకారంచుడతారు.

**కర్కాటకం :** దీర్ఘకాలిక సమస్యల నుండి బయటపడతారు. మానసిక ప్రశాంతత పొందుతారు. ఆరోగ్యంపట్ల జాగ్రత్త అవసరం.

**సింహం:** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. ఉద్యోగులలో ఇంక్రిమెంట్లు పొందుతారు.

**కన్య :** ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తిచేస్తారు. కుటుంబంలో శుభ కార్యాల ప్రస్తావనవుంటుంది.

**తుల :** వృత్తి, వ్యాపారాలలో ఆటుపోట్లు ఎదురై చికాకులు పెడతాయి. కీలక నిర్ణయాలలో తొందరపాటు వద్దు.

**వృశ్చికం:** అన్ని పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్విఘ్నంగా జరుగుతాయి.

**ధనుస్సు:** ఆర్థికపరమైన ఇబ్బందులు తొలుగుతాయి. ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న అవకాశం మీ చెంతకువస్తుంది.

**మకరం:** దీర్ఘకాలిక సమస్యల నుండి బయటపడతారు. రుణవత్తిడులు తొలుగుతాయి.

**కుంభం:** సోదరుల నుండి విలువైన సమాచారం అందుకొంటారు. గృహం, వాహనాల కొనుగోలు యత్నాలు నిదానంగా ఫలిస్తాయి.

**మీనం :** ప్రముఖులతో ముఖ్య విషయాలపై ఉత్తర ప్రత్యుత్తరాలు సాగిస్తారు. అనుకోని విధంగా డబ్బు చేతికందుతుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఎవరి మెడకు 'కల్తీ' లడ్డూ!

>> ఘటనలు మరోసారి పునరావృతం కాకుండా చూడాలని భక్తులు, ముఖ్యమంత్రి కోరారు. ఈ నేపథ్యంలోనే లడ్డూలకు కల్తీనెయ్యి వినియోగించారనే ఆరోపణలపై దర్యాప్తుకు ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్)ను ప్రభుత్వం నియమించింది. ఈ బృందంలో అధిపతిగా గుంటూరు రేంజి ఐజి సర్వశ్రేష్ఠత్రిపాఠి, సభ్యులుగా విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీనాథజెట్టీ, కడప జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధనరాజు, తిరుపతి అదనపు ఎస్పీ వెంకట్రావు, డిఎస్పీలు జి.సీతారామారావు, జె.శివనారాయణస్వామి, టి.సూర్యనారాయణ, అన్నమయ్యజిల్లా ఎస్బి సిఐ సత్యనారాయణ, ఎన్టీఆర్జిల్లా సిఐ కె.ఉమామహేశ్వర్, చిత్తూరు జిల్లా కల్లూరు సిఐ ఎం.సూర్యనారాయణ ఉన్నారు. ఈ సిట్ బృందం దర్యాప్తుకు శనివారం ఉదయం తిరుపతికి చేరుకుంది.

తిరుపతిలోని పద్మావతివిశ్రాంతి భవనంలో తొలుత టిటిడిలో మార్కెటింగ్ విభాగం జిఎం మురళీకృష్ణ, సూపరింటెండెంట్,ఎఇఒలను ప్రత్యేకంగా విచారణ చేసింది. అంతేగాక కల్తీనెయ్యి సరఫరాకు టెండర్లు పిలిచిన టిటిడి బోర్డు ఛైర్మన్, కొనుగోలుకమిటీలో సభ్యులు ఎవరున్నారనే సమాచారం సేకరించారు. దీనికి సంబంధించి కొన్ని రికార్డులు కూడా స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఆ తరువాత సిట్ బృందంలోని ఐజి త్రిపాఠి, డిఐజి గోపీనాథజెట్టీ, ఎస్పీ హర్షవర్ధన్రాజు శనివారం సాయంత్రం తిరుమలకు చేరుకున్నారు. తొలుత ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆ తరువాత పోటులోని బ్రాహ్మణ వైష్ణవులను, కొందరు కార్మికులను పలకరించి కొన్ని వివరాలు రాబట్టారు. ఈ వివరాలతో ఇప్పుడు పోటువిభాగంపై సిట్ దృష్టి సారించింది. లడ్డూ తయారీలో బూందీ ప్రత్యేకమని, ఇందుకు వినియోగించే నెయ్యి. శనగపిండి, యాలకులు, జీడిపప్పు,ఎండుద్రాక్ష, కుంకుమపువ్వు ఇలా వాటిని ఎక్కడ నుండి సరఫరా చేసుకున్నారు? కాంట్రాక్టర్లు ఏ ప్రాంతం వాసులు, ఎక్కడ నుండి పంపారు అనే వివరాలు సేకరించారు. పోటులో కీలకంగా ఉన్న సూపరింటెండెంట్, ఎఇఒ అధికారులను నేడు (ఆదివారం)తిరుపతిలో ప్రత్యేకంగా విచారణకు పిలవనున్నారు. కల్తీనెయ్యి ఘటనపై నిజానిజాలు వెలికితీసి నివేదికను ప్రభుత్వానికి అందించే వరకు తిరుపతిలోనే సిట్ బృందం అధికారులు ఉంటారు. వీరికి అవసరమైన తాత్కాలిక కార్యాలయం, వసతి ఏర్పాట్లు టిటిడి సమకూర్చింది.

**కొంత ప్రాథమిక సమాచారం సేకరించిన సిట్:**

లడ్డూల తయారీలో కల్తీనెయ్యి వాడారనే ఆరోపణలపై ఏర్పాటైన సిట్ బృందం శనివారం తిరుపతికి చేరుకుని నెయ్యికల్తీకి సంబంధించి పలు విషయాలపై కీలకమైన ప్రాథమిక సమాచారం సేకరించినట్లు తెలుస్తోంది. ఇందులో పోటు కార్మికులు, కొందరు ఉద్యోగులను సిట్ విచారణచేసింది. అంతేగాక ఇప్పటికే కల్తీనెయ్యి ఘటనపై తిరుపతి ఈస్టు పోలీసులు కేసు కూడానమోదు చేసిన విషయం విదితమే. ఈ కేసు సిడి ఫైల్ను సిట్ అధికారులు తెప్పించుకుని ఆరా తీసింది. మరీ మరో మూడునాలుగు రోజుల్లో కల్తీనెయ్యి సరఫరా, జంతువుల కొవ్వునూనె వాడటంపై పూర్తిస్థాయిలో సిట్ చేపట్టే విచారణలో ఎలాంటి నిజాలు బయటకు వస్తాయనేది, ఎవరిని టార్గెట్ చేసి ఎవరిపై కేసులు నమోదు చేయనున్నారనేది అటు టిటిడి ఉద్యోగులు ఇటు శ్రీవారి భక్తులు ఆసక్తికరంగా చర్చ మొదలు పెట్టేశారు. మరీ ఇదే పోటులో కార్మికులు, పోటు అధికారులు నాణ్యతలేని నెయ్యిపై నోరుమెదపలేదనే అంశంపై ఈనెల 23వతేదీ "వార్త"లో "అప్పుడు ఎందుకలా...!? ఇప్పుడు గోల ఇలా!!-"కల్తీ" నెయ్యి యవ్వారం "పోటు"పైనేనా!?" కథనం ముందుగానే ప్రచురించింది. ఇప్పుడు సిట్ బృందం కూడా ఆ కోణంలో విచారణ చేపట్టారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 28/09/2024
M.R.P. ₹.2/-

Bodoland Territorial Council Secretariat ★ KOKRAJHAR ★

FUTURE SERIES Dr No:13
1st Prize Rs.100000/- 415804
2nd Prize Rs.7000/- 17620
3rd Prize Rs.3500/-
06177 09376 16489 20070 42519
46599 51297 70360 72578 95558
4th Prize Rs.200/-
0313 2050 3301 3534 4140
4528 7073 7298 9927 9967
5th Prize Rs.100/-
0019 0033 0653 1405 2803
5210 5892 5927 7154 7925
6th Prize Rs.50/-
0236 1835 2937 4469 6927 8646
0247 1860 2955 4773 6956 8695
0352 1863 2999 4854 6978 8725
0473 1984 3098 5559 7062 8838
0489 2030 3121 5717 7344 9089
0663 2113 3226 5856 7372 9102
0685 2158 3302 5911 7484 9105
0805 2169 3308 5956 7919 9136
0846 2179 3343 6052 7927 9301
0857 2216 3426 6302 7970 9307
1182 2375 3545 6427 8167 9312
1188 2652 3612 6551 8209 9681
1287 2721 3658 6562 8474 9707
1434 2759 3664 6594 8499 9868
1574 2761 3951 6684 8539 9871
1768 2805 4055 6685 8559
1829 2900 4228 6702 8574

SINGAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 554931
2nd Prize Rs.7000/- 54021
3rd Prize Rs.3500/-
01774 11485 12040 12820 15979
21243 32082 55742 62109 88314
4th Prize Rs.200/-
0807 2561 4423 4882 6033
6216 7908 8242 9267 9791
5th Prize Rs.100/-
0995 2105 2916 3374 3506
3573 4728 5969 7155 9061
6th Prize Rs.50/-
0009 1473 3195 5500 7270 8974
0117 1639 3419 5573 7288 9042
0153 1904 3555 5733 7309 9046
0290 2098 3564 6120 7428 9048
0501 2151 3787 6236 7528 9159
0618 2189 3795 6434 7652 9258
0693 2296 3993 6519 7703 9364
0703 2375 4308 6587 7814 9374
0831 2388 4452 6667 7879 9516
0847 2458 4457 6792 7990 9705
1030 2530 5020 6932 8014 9722
1035 2705 5033 6951 8092 9743
1237 2754 5070 6996 8278 9771
1297 2963 5148 7045 8523 9855
1356 3015 5290 7080 8626 9871
1358 3071 5450 7082 8721
1398 3175 5488 7165 8752

KUIL SERIES Dr No:13
1st Prize Rs.100000/- 273210
2nd Prize Rs.7000/- 35126
3rd Prize Rs.3500/-
06708 35512 35650 40441 41487
42907 49052 56324 86192 99444
4th Prize Rs.200/-
1652 3430 3910 4633 5589
6103 6388 7366 7479 8928
5th Prize Rs.100/-
2036 3660 4491 4851 5162
5242 6193 6565 7226 8688
6th Prize Rs.50/-
0030 2383 3755 5428 6918 8519
0580 2475 3905 5503 6955 8600
0670 2476 3982 5573 7045 8684
0700 2601 4009 5836 7098 8719
0845 2602 4113 5864 7293 8830
0859 2687 4144 5943 7410 8910
0863 2835 4158 6002 7441 8914
0869 2840 4334 6156 7519 8954
1125 2862 4470 6280 7687 9321
1207 2941 4658 6317 7699 9425
1450 3067 4672 6453 7905 9456
1485 3143 4937 6554 7996 9527
1585 3291 5057 6568 8058 9685
1643 3294 5222 6575 8284 9893
1774 3313 5253 6686 8394 9905
1895 3334 5305 6733 8457
2324 3622 5375 6870 8495

ROSA SERIES Dr No:13
1st Prize Rs.100000/- 117843
2nd Prize Rs.7000/- 52504
3rd Prize Rs.3500/-
00225 00692 11874 26374 56238
60891 74328 81765 88143 96460
4th Prize Rs.200/-
0408 1590 1739 3408 5286
6636 7857 8227 8812 9775
5th Prize Rs.100/-
1138 1388 1957 2199 2336
2894 4103 4918 6524 9071
6th Prize Rs.50/-
0024 1859 3263 5046 6562 8216
0278 1983 3558 5147 6740 8248
0306 2105 3624 5327 6881 8291
0355 2180 3698 5409 7036 8437
0493 2381 3846 5427 7046 8566
0610 2437 3981 5549 7083 8787
0629 2530 4063 5580 7148 8793
0750 2532 4092 5599 7188 8848
0805 2540 4159 5774 7308 8990
0844 2703 4340 5827 7353 9194
0951 2977 4400 5912 7358 9274
0964 3010 4546 5992 7647 9492
1455 3025 4582 6033 7668 9559
1465 3117 4663 6170 7787 9721
1577 3154 4694 6282 7874 9929
1679 3224 4858 6440 8123
1724 3242 4996 6512 8131

KUMARAN SERIES Dr No:13
1st Prize Rs.100000/- 524561
2nd Prize Rs.7000/- 81855
3rd Prize Rs.3500/-
08037 20116 20292 33545 34947
42084 43946 64390 91309 95310
4th Prize Rs.200/-
2544 3252 4346 4821 5744
6227 6300 7102 7647 9600
5th Prize Rs.100/-
0268 1650 2747 3025 3290
5588 5614 6565 7970 8492
6th Prize Rs.50/-
0039 0991 1938 3884 6080 7939
0062 1177 1944 4046 6249 7976
0123 1093 1965 4081 6321 8081
0145 1170 2155 4394 6348 8087
0220 1191 2181 4516 6664 8115
0311 1220 2526 4562 6700 8420
0512 1275 2534 4794 6713 8641
0524 1449 2823 4950 6721 8676
0532 1611 3007 5017 6922 9043
0533 1612 3283 5417 7013 9181
0550 1708 3392 5423 7112 9316
0619 1749 3682 5637 7140 9341
0740 1765 3718 5660 7218 9488
0841 1824 3736 5706 7235 9587
0856 1890 3785 5835 7296 9809
0889 1895 3836 5865 7323
0892 1927 3869 5938 7415

VISHNU SERIES Dr No:13
1st Prize Rs.100000/- 148755
2nd Prize Rs.7000/- 57092
3rd Prize Rs.3500/-
10152 15633 19964 21405 26235
33379 34167 42580 56953 58144
4th Prize Rs.200/-
0049 2461 3816 3932 4464
6671 6874 8803 9267 9511
5th Prize Rs.100/-
2185 2290 4484 5112 5948
7084 7342 9097 9125 9688
6th Prize Rs.50/-
0034 1214 2988 5000 6715 8705
0137 1215 3037 5047 6780 8810
0209 1227 3210 5119 7088 8847
0272 1232 3501 5249 7390 8877
0430 1263 3709 5289 7477 9122
0536 1302 3995 5294 7633 9208
0633 1344 4053 5350 7757 9224
0663 1413 4335 5429 7787 9291
0916 1603 4385 5571 7820 9322
0932 1715 4429 6238 7962 9515
0934 1819 4515 6331 8021 9542
0956 2297 4518 6340 8218 9769
0979 2327 4529 6403 8259 9863
1034 2332 4681 6428 8269 9935
1047 2433 4719 6589 8308 9997
1071 2763 4863 6679 8463
1096 2771 4980 6696 8583

THE GOVERNMENT OF BODOLAND
Results of 28/09/2024
M.R.P. ₹.2/-

Bodoland Territorial Council Secretariat ★ KOKRAJHAR ★

DEAR SERIES Dr No:13
1st Prize Rs.100000/- 548262
2nd Prize Rs.7000/- 25167
3rd Prize Rs.3500/-
04453 13253 22400 26050 26926
30148 35188 38428 58737 68795
4th Prize Rs.200/-
0601 2067 2923 3030 4464
5974 6651 7048 7663 7894
5th Prize Rs.100/-
2344 2673 4920 5129 5502
5559 5652 5724 7202 8225
6th Prize Rs.50/-
0447 2157 3643 5423 6849 8513
0455 2305 3668 5581 6878 8610
0509 2364 3699 5710 6898 8892
0621 2542 3822 5768 6907 8910
0779 2564 4070 5801 6923 8927
0843 2582 4248 5831 7189 8996
1051 2594 4331 5884 7196 9016
1064 2630 4442 5927 7394 9047
1173 2666 4471 6113 7412 9054
1300 2788 4474 6131 7543 9072
1316 2917 4523 6182 7777 9556
1408 2949 4546 6185 7796 9564
1672 3055 4765 6237 7863 9729
1787 3232 4798 6244 7960 9737
1789 3396 4830 6477 8016 9854
1914 3445 5021 6585 8203
1981 3567 5159 6827 8454

THANGAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 126616
2nd Prize Rs.7000/- 27177
3rd Prize Rs.3500/-
20906 33093 34248 35577 55146
74772 76297 76873 78899 83752
4th Prize Rs.200/-
1153 2017 2947 4837 6844
7241 7572 7598 8341 9949
5th Prize Rs.100/-
0053 1170 2094 4091 5029
5130 6457 6585 8777 9301
6th Prize Rs.50/-
0417 1984 3947 5361 6747 7855
0600 1993 4076 5438 6788 8073
0669 2027 4156 5472 7003 8120
0715 2083 4213 5519 7111 8178
0727 2065 4204 5588 7076 8218
0736 2262 4480 5681 7100 8415
0756 2463 4653 5686 7104 8602
0800 2543 4704 5735 7140 8681
0848 2569 4810 5934 7145 8859
0942 2997 4862 6085 7238 8979
0990 3010 4961 6162 7259 9209
1034 3163 4975 6333 7564 9401
1201 3186 4986 6339 7618 9828
1293 3243 5052 6430 7626 9884
1340 3317 5077 6493 7638 9897
1529 3596 5106 6535 7641
1953 3908 5320 6592 7659

ABBLE SERIES Dr No:13
1st Prize Rs.100000/- 482133
2nd Prize Rs.7000/- 14627
3rd Prize Rs.3500/-
02140 10950 13731 16483 26971
42696 43243 46521 48355 80644
4th Prize Rs.200/-
0214 0859 0860 2159 3415
3739 4634 5695 6403 9034
5th Prize Rs.100/-
0094 2254 3149 3810 5098
5631 5861 6368 6855 7070
6th Prize Rs.50/-
0061 1344 2355 4516 6560 8176
0129 1337 2559 4828 6570 8194
0201 1347 2644 4932 6593 8207
0459 1373 2670 4984 6827 8334
0508 1402 2930 5063 6924 8451
0561 1423 3020 5104 6941 8785
0768 1587 3052 5144 6978 8792
0819 1620 3082 5167 7139 8836
0823 1752 3199 5194 7166 8932
0825 1753 3327 5344 7473 9256
0922 1883 3425 5391 7516 9468
0952 1950 3437 6009 7636 9690
0980 1964 3491 6023 7648 9793
1039 2009 3735 6089 7748 9835
1129 2036 3820 6170 7791 9998
1152 2054 3952 6441 8169
1288 2115 3987 6461 8170

NALLANERAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 984686
2nd Prize Rs.7000/- 75105
3rd Prize Rs.3500/-
02832 06642 07229 11841 39009
59247 68501 84421 90138 98819
4th Prize Rs.200/-
0518 1244 2481 2625 3885
5611 5889 5924 7203 7865
5th Prize Rs.100/-
0814 1058 1097 2117 2319
2571 5321 7777 8985 9638
6th Prize Rs.50/-
0045 2233 4114 5286 7331 8783
0241 2519 4199 5394 7450 8792
0297 2602 4376 5556 7480 8813
0416 2685 4441 5582 7666 8815
0782 3040 4444 6009 7750 9097
0953 3056 4459 6200 7873 9294
1064 3221 4502 6440 7890 9455
1074 3387 4671 6525 8059 9529
1075 3471 4736 6536 8241 9534
1190 3608 4789 6554 8250 9633
1392 3628 4790 6562 8251 9648
1450 3828 4903 6801 8373 9666
1558 3853 4910 6848 8409 9706
1697 3889 4936 6940 8557 9876
1736 4047 4997 7015 8563 9997
1893 4051 5171 7039 8646
2049 4068 5243 7242 8778

SWARNALAXMI SERIES Dr No:13
1st Prize Rs.100000/- 843771
2nd Prize Rs.7000/- 65603
3rd Prize Rs.3500/-
19543 21195 32562 32963 54412
65451 76215 87419 98211 98375
4th Prize Rs.200/-
0617 4003 4310 6015 6858
7025 8065 8788 9169 9411
5th Prize Rs.100/-
0205 0555 2980 3751 3809
4814 5420 6592 8699 9728
6th Prize Rs.50/-
0324 1808 2952 4189 6473 8755
0341 1892 3177 4473 6480 8770
0506 2029 3207 4825 6522 8823
0567 2057 3485 4879 6606 8870
0660 2101 3495 4980 6796 8923
0744 2332 3530 5415 6824 9162
0793 2398 3545 5508 6916 9215
1018 2458 3644 5535 7035 9273
1188 2513 3661 5642 7354 9304
1260 2601 3676 5752 7519 9382
1268 2615 3722 5800 7577 9445
1321 2644 3850 5802 7755 9550
1336 2767 3920 6031 7864 9886
1489 2794 3948 6115 8283 9987
1585 2844 3970 6216 8404 9990
1617 2866 4039 6307 8574
1686 2900 4120 6416 8702

LION SERIES Dr No:13
1st Prize Rs.100000/- 929100
2nd Prize Rs.7000/- 53437
3rd Prize Rs.3500/-
18407 18915 29539 31606 42580
64265 64834 86178 86854 97838
4th Prize Rs.200/-
0283 0299 0693 1971 3102
4608 5721 8024 8319 9973
5th Prize Rs.100/-
0013 0715 2895 4637 4907
5147 5652 5915 7289 8747
6th Prize Rs.50/-
0101 1358 2551 4561 6714 8979
0404 1469 2607 4649 6756 9020
0413 1536 2662 4728 6828 9023
0456 1618 2688 4915 6844 9044
0490 1635 2823 4948 6887 9048
0675 1800 2937 4987 6889 9066
0829 1881 3076 5115 7191 9376
0892 1890 3152 5200 7406 9585
0906 1939 3412 5573 7825 9631
0943 1964 3598 5600 8007 9699
0956 2010 3627 5745 8033 9711
1026 2147 3650 5830 8261 9715
1071 2271 3887 6042 8274 9793
1101 2306 4055 6243 8405 9884
1122 2308 4261 6383 8521 9929
1134 2338 4278 6429 8569
1161 2463 4414 6474 8795



విశ్వకవి జాషువా జయంతి సందర్భంగా ఆయన పేరిట నెలకొల్పిన పురస్కారాలను అందుకున్న కవులతో మంత్రి కందుల

# కవులు, కళాకారులకు ప్రభుత్వం చేయూత

### నలుగురికి గుర్రంజాషువా పురస్కారం ప్రదానం చేసిన మంత్రి దుర్గేష్

**విజయవాడ సెప్టెంబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆధునిక తెలుగు కవుల్లో ప్రముఖ స్థానం పొందిన కవి గుర్రం జాషువా అని సామాజిక ప్రయోజనం ఆశించి ఆయన రచనలు చేశారని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. కవి కోకిల కవి విశారద, కళాప్రపూర్ణ గుర్రం జాషువా 129 వ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ శనివారం ఎన్టీఆర్ జిల్లా విజయవాడలోని కలెక్టరేట్లో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి దుర్గేష్ పాల్గొన్నారు. జాషువా చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా భాషా సాంస్కృతిక శాఖ ఎంపిక చేసిన కర్రి సంజీవరావు దుగ్గినపల్లి ఎజ్రా, శాస్త్రి, టి. వరప్రసాద్ పి.రమణయ్యలకు గుర్రం జాషువా కవి కోకిల పురస్కారం -2024 ప్రధానం చేసిన మంత్రి దుర్గేష్ వారిని ఘనంగా సత్కారించి అభినందనలు తెలిపారు. ఒక్కో పురస్కార తరపున మంత్రి అందించారు. కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన పెయింటింగును మంత్రి ఆసక్తిగా తిలకించారు. ప్రభుత్వం ఎప్పుడు వెన్నంటే ఉంటుందని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అభిజ్ఞ రసజ్ఞులైన ప్రేక్షకులను ఉద్దేశించి మంత్రి కందల దుర్గేష్ మాట్లాడుతూ తన కవితాప్రతిభతో తెలుగు సాహితీ లో కంలో ప్రజ్వరిల్లిన తేజోమూర్తి విశ్వమానవుడు గుర్రం జాషువా అని కీర్తించారు. నిరంతరం రాజకీయ విమర్శలు, ప్రతి విమర్శలతో సతమతమయ్యే తమకు ఆహ్లాదకరమైన జాషువా కవిత సౌరభాన్ని విని తరించే భాగ్యం కలగడం అదృష్టమని మంత్రి అన్నారు. పద్మభూషణ్ గుర్రం జాషువా అద్భుతమైన సామాజిక కవి అన్నారు. నేడు ఆయన జయంతి సందర్భంగా ఆయన చూపించిన మార్గాన్ని అనుసరించాలని ఆయన అందించిన స్ఫూర్తికిక పునర్ అంకితం కావాలని మంత్రి సూచించారు. నాటి సామాజిక పరిస్థితులకు వ్యతిరేకంగా కొందరు ఉద్యమకారులు ఉద్యమాల ద్వారా ఎలుగెత్తిచాటితే గుర్రం జాషువా తనదైన రీతిలో సాహితీ సౌరభంతో సామాజికి రుగ్మతలను ఎదిరించాలని మంత్రి వివరించారు. సామాజిక చైతన్యానికి పెద్దపీట వేసి సాహిత్య ప్రక్రియను సుసంపన్నం చేసిన మహానుభావులు గుర్రం జాషువా అని పేర్కొన్నారు. గుర్రం జాషువా జీవించిన తప్పును నిర్భయంగా చెప్పారన్నారు. సాంఘీక దురాచారాలను అరికట్టాలన్న పరంపరను కొనసాగిస్తూనే తన వారిలో ఉన్న ఇబ్బందులను సరిదిద్దాలని ముందుకు వెళ్లిన నిజమైన కవి గుర్రం జాషువా అన్నారు. నాడు ఆలయాల్లోకి దళితులకు ప్రవేశం లేదని గుర్తించి వారణాసి విశ్వనాథుడికి గబ్బిలం ద్వారా తన ఆవేదనను సందేశం రూపంలో నివేదించిన కవి గుర్రం జాషువా అని మంత్రి తెలిపారు.



## ఏం మాట్లాడుతున్నారో తెలీని స్థితిలో జగన్ :

### హోంమంత్రి అనిత విమర్శ

**విజయవాడ,సెప్టెంబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** ఎప్పుడు ఏమీ మాట్లాడాతున్నారో తెలియని స్థితిలో మాజీ సీఎం జగన్ ఉన్నారని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. పూటకో మాట జగన్‌కు బాగా అల వాటుగా మారిందన్నారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ జగన్ ఆఖరి నిమిషంలో తిరుమల పర్యటన ఆపేసుకున్నారు. నోటీసులు ఇచ్చారంటూ అబద్దాలు చెబుతున్నారు. అసత్యాలతో ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నారు. ఒక్క నాయకుడినైనా గృహనిర్బంధం చేసారా?, ఆయన్ను రావద్దని ఎవరు నోటీసు ఇవ్వలేదే?, తిరుమల వెళ్ళేందుకు జగన్‌కు ఇష్టం లేదు.డిక్లరేషన్ ఇచ్చే ఉద్దేశం లేకనే పర్యటన ఆపేస్తున్నారు. ప్రసాదం ఇస్తే పక్కన పెట్టేవాళ్ళు గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.లడ్డూ రుచిపై మాట్లాడిన జగన్, ఏ రోజైనా తిరుమల లడ్డూ తిన్నారా?, ఆయనకు ప్రసాదం ఇస్తేత టిష్యూ పేపర్‌లో చుట్టి పక్కన పెట్టేస్తారు.అక్షింతలు వేస్తే దులుసేసుకున్న సందర్భాలు ఎన్నో చూడలేదా? డిక్లరేషన్ ఇవ్వమంటే దళితుల అంశాన్ని ముడిపెడుతున్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేసారు. మానవత్వంపై ఆయన మాట్లాడుతుంటే, ఆ పదమే సిగ్గుపడతుంధి,. జగన్ పర్యటన సందర్భంగా ఒక్కరినైనా బైండోవర్ చేసామా ? సెక్షన్ 30 యాక్ట్ చేస్తే తనకే అది జారీ చేసినట్లు కథలు అల్లారు.,జగన్ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకోవాలన్నారు.

### గత ప్రభుత్వ హయాంలో జరిగిన మైనింగ్ కుంభకోణంపై సమగ్ర దర్యాప్తు చేయండి

### రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**విజయవాడ,సెప్టెంబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలనలో జరిగిన గనుల దోపిడిపై మైనింగ్‌శాఖ మాజీ డైరెక్టర్ వెంకట్‌రెడ్డి లాంటి తీగలేకాదని,పెద్ద డొంకలు కుడా కదలాలని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు.గత ప్రభుత్వ హయంలో జరిగిన మైనింగ్ కుంభకోణంపై ఏసీబీ విచారణతో పాటు పూర్తి స్థాయి సమగ్ర దర్యాప్తు జరిపించాలన్నారు.ఆమె విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ పెద్ద డొంక ఏ ప్యాలెస్‌లో ఉన్నా,విచారణ జరపాలని ఆమె డిమాండ్ చేసారు. రూ.2,566కోట్ల దోపిడికి పాల్పడిన ఘనుడు వెంకట్‌రెడ్డి అయితే, తెర వెనుక ఉండి, సర్వం తానై రూ. వేల కోట్లు కాజేసిన ఆ ఘనాపాటి ఎవరో రాష్ట్ర ప్రజలందరికి తెలుసునని విమర్శించారు.ఐదేళ్ళగా రాష్ట్రంలో అడ్డగోలుగా సహజ సంపదను దోచుకుని తిన్నారన్నారు.

అస్మదీయు కంపెనీలకు మైనింగ్ కాంట్రాక్టులు ఇచ్చారన్నారు.

# తిరుమల సమాచారం

## భక్తులకు అసౌకర్యం కలుగకుండా పూర్తిస్థాయిలో ఏర్పాట్లు

### - భద్రతాపరంగా పటిష్ట చర్యలు - టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి



**తిరుమల,సెప్టెంబర్ 28ప్రభాత వార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి వారంరోజుల్లో మొదలుకానున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్స వాలను విజయవంతం చేద్దామని, భక్తులకు అసౌకర్యం కలగకుండా విస్తృత ఏర్పాట్లు చేశామని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. బ్రహ్మోత్స వాల్లో వాహనసేవల వీక్షణంతో బాటు మూలవిరాట్టు దర్శనం ప్రశాంతంగా చేసుకునేలా చూడాలన్నారు. ఆలయ మాఢవీధుల్లోనా గ్యాలరీల్లో ఎలాంటి అసౌకర్యం కలగకుండా భద్రత ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. శనివారం మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు తిరుమల అన్నమయ్యభవనంలో తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, టిటిడి సివిఎస్ఒ శ్రీధర్, విఎస్ఒలు ఎస్టీవి రామ్‌కుమార్, ఎ.సురేంద్ర, సిఇ సత్యనారాయణ, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం,తిరుపతి అదనపు ఎస్పీ వెంకట్రావు, తిరుమల డిఎస్పీ విజయశేఖర్, టిటిడి సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి సమీక్షించారు. భక్తుల భద్రత అంశాల్లో టిటిడి విజిలెన్స్, తిరుపతి జిల్లా పోలీసులు పరస్పరం సహాయసహకారాలు, సమన్వయంతో పనిచేయాలన్నారు. వార్షిక బ్రహ్మోత్స వాలకు అశేషభక్తులు వస్తారని, భద్రత పరంగా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా మాఢవీధుల్లోని గ్యాలరీల్లోకి సాఫీగా ప్రవేశం, నిష్క్రమణ ఉండేలా చూడాలన్నారు. భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. అక్టోబర్ 8వతేదీ మంగళవారం రాత్రి గరుడసేవరోజు లక్షలాదిగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున వారికి సాఫీగా వాహనసేవతోబాటు మూలవిరాట్టును దర్శించుకునేలా ఏర్పాట్లు చేయాలన్నారు. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు ఇఒ అన్నారు.

## తిరుమలలో జోరువాన



**తిరుమల,సెప్టెంబర్ 28ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా శనివారం ఉదయం తిరుమలలో జోరువాన కురిసింది. ఉదయం కొంతసమయం ఎండవేడి తీవ్రత ఉన్నా ఆ తరువాత ఉదయం కొద్దిసేపు, సాయంత్రం జోరు వానకురిసింది. కురిసిన వర్షానికి భక్తులు ఆలయం ముందు సంతోషం చెందారు.గత కొంతకాలంగా వర్షాలు లేకపోవడంతో తిరుమలలో ఉష్ణోగ్రత తీవ్రంగా ఉంది. భక్తులు అసౌకర్యం చెందారు.శనివారం ఉదయం కురిసిన వర్షానికి ఆలయం ముందు నీరుచేరింది. సాయంత్రం వాతావరణం మారడంతో చల్లటిగాలులు వీస్తున్నాయి. బ్రహ్మోత్స వాలు ముందు వాన కురవడం కొంత భక్తులు ఊరటచెందారు.

## అక్టోబర్ 1న కోయిల్ ఆళ్వార్‌తిరుమంజనం

### - ఎల్లుండి విఐపి బ్రేక్ రద్దు - రేపు సిఫార్సులేఖలు తేవద్దండి

**తిరుమల,సెప్టెంబర్ 28ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్స వాలకు తొలిఘట్టంగా అక్టోబర్ 1వతేదీ మంగళవారం ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరగనుంది. ఉదయం 6గంటల నుండి 11 గంటల వరకు జరిగే మహాయజ్ఞంలో ఆలయం ప్రాంగణాలు, ఉప ఆలయాలు, సన్నిధి, బంగారువాకిలి, ధ్వజస్తంభం, మహ ద్వారం వరకు సుగంధద్రవ్యాల పరిమళజలంతో శుద్ధిచేస్తారు. అక్టోబర్ 1వతేదీ మంగళవారం విఐపి బ్రేక్ దర్శనాలు రద్దుచేశారు. దీనికి ముందు ఈనెల 30వతేదీ విఐపి బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించరు. ఆ రోజు ఆలయంలో అష్టదళపాదపద్మారాధన సేవ రద్దుచేశారు. బ్రహ్మోత్స వాలకు అక్టోబర్ 3వతేదీ గురువారం సాయంత్రం అంకురార్పణం, 4న శుక్రవారం సాయంత్రం ధ్వజారోహణంతో బ్రహ్మోత్స వాలకు శ్రీకారమవుతాయి. తొలిరోజు అక్టోబర్ 4వతేదీన ధ్వజారోహణంరోజునే రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు తిరుమలకు చేరుకుని శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. 4వతేదీ రాత్రి తొలివాహనంగా శుక్రవారం రాత్రి 9గంటలకు వైకుంఠ శ్రీమహావిష్ణువు కలియుగప్రత్యక్షదైవంగా శ్రీనివాసుడు అవతారంలో ఏడుతలల పెద్దశేషవాహనంపై అధిరోహించి ఆలయమాఢవీధుల్లో ఊరేగుతారు. ప్రతిరోజూ ఉదయం వాహనసేవ 8గంటలకు ప్రారంభమవుతుంది. రాత్రి వాహనసేవ 7గంటలకు జరగనున్నాయి. అక్టోబర్ 8వతేదీ మంగళవారం రాత్రికి గరుడవాహనసేవమాత్రం సాయంత్రం 6.30గంటలకే మొదలవుతుంది. బ్రహ్మోత్స వాలు జరిగే తొమ్మిదిరోజులు పూర్తిగా ఆలయంలో అన్ని ప్రత్యేక దర్శనాలు, ఆర్జితసేవలు రద్దుచేశారు.

సర్వదర్శనంలోనే భక్తులు స్వామివారి మూలవిరాట్టుతోబాటు వాహనసేవలు వీక్షించాల్సి ఉంటుంది.

# రాష్ట్ర వ్యాప్తంగా చేనేత ఎగ్జిబిషన్లు ఏర్పాటు

### చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత



చేనేత ఎగ్జిబిషనులో చీర కొనుగోలు చేస్తున్న మంత్రి సవిత

**విజయవాడ సెప్టెంబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి:** చేనేతలకు ఆర్థిక భరోసా కల్పించేలా రాష్ట్ర వ్యాప్తంగా ఎగ్జిబిషన్లు, హ్యాండ్లూమ్ బజార్లు ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర బీసీ ఈడబ్ల్యూఎస్ సంక్షేమ చేనేత మరియు జౌళి శాఖమంత్రి ఎస్.సవిత తెలిపారు. విజయవాడ నగరంలోని పీవీపీ స్క్వేర్ మాల్‌లో ఏర్పాటుచేసిన హాండ్లూమ్ బజార్‌ను శనివారం ఆమె జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ చేనేత కార్మికులకు పరిశ్రమ అభివృద్ధి సీఎం చంద్రబాబు నాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. ప్రస్తుత మార్పులకనుగుణంగా ట్రెండ్ కు తగ్గట్లుగా చేనేత దుస్తుల తయారీలో డిజైన్లను క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఏపీ ఆధ్వర్యంలో నూతన డిజైన్లు రూపొందిస్తున్నామన్నారు. ఈడిజైన్లను చేనేత వస్త్రాల తయారీలో వినియోగించేలా నేతన్నలకు శిక్షనిస్తున్నామన్నారు. చేనేత వస్త్రాల తయారీలో నేచరల్ కలర్స్ వినియోగంపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కేవలండిజైన్లు రూపొందించడమే కాకుండా నేతన్నలు తయారు చేసి వస్త్రాలు మార్కెటింగ్ సదుపాయం కూడాచంద్రబాబు ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. అంతిమంగా చేనేతలకు మేలు చేయాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు ప్రధాన లక్ష్యమన్నారు. అంతకుముందు మంత్రి సవిత హ్యాండ్లూమ్ బజార్లు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ప్రతి స్టాల్ వద్దకు వెళ్లి, ఎక్కడి నుండి వచ్చారు. అమ్మకాలు సాగుతున్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. ఏపీతో పాటు బెంగుళూరు చెన్నై బికనీర్ సహీ ఇతర రాష్ట్రాలకు చెందిన చేనేత కార్మికులు స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన క్రాఫ్ట్ స్టాల్ వద్ద ఆభరణాలను పరిశీలించారు. ఏ మెటీరియల్ తో తయారు చేశారో అక్కడి ఉన్న సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. చేనేత వస్త్రాల అమ్మకాలను ప్రోత్సహించడంలో భాగంగా ఓ స్టాల్ వద్ద చేనేత చీరను మంత్రి సవిత కొనుగోలు చేశారు. చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి కూడా చీరలు కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఏపీ ప్రతినిదిలు రంజన, సుజాత పాల్గొన్నారు.

# గిరిజనులు, ఆదివాసీల సంక్షేమానికి జాతీయ షెడ్యూల్ తెగల కమిషన్ కృషి

### - కమిషన్ సభ్యుడు జాతోతు హుస్సేన్



**ఒంగోలు, ప్రభాతవార్త** గిరిజనులు, ఆదివాసీల సంక్షేమానికి జాతీయ షెడ్యూల్ తెగల కమీషన్ కృషి చేస్తుందని జాతీయ షెడ్యూల్ తెగల కమీషన్ సభ్యులు జాతోతు హుస్సేన్ పేర్కొన్నారు. శనివారం ఉదయం చీమకుర్తి మండల కేంద్రంలోని గరికమిట్టలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలను జాతీయ షెడ్యూల్ తెగల కమీషన్ సభ్యులు జాతోతు హుస్సేన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాలలో విద్యార్థుల సంఖ్య, అందిస్తున్న భోజనం మెనూ వివరాలు, వసతి సౌకర్యాలను హెచ్ఎం ప్రవీణ్‌కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది హాజరు పట్టిక, పలు రిజిష్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వంట గది, మరుగుదొడ్లు, స్టోర్ రూమ్, విద్యార్థుల నివాస గదులు, తరగతి గదులను సభ్యులు హుస్సేన్ పరిశీలించారు. విద్యార్థులతో మమేకమై వారి అభ్యసన సామార్థ్యాలను పరీక్షించారు. అలాగే రెసిడెన్షియల్ పాఠశాలలో అందుతున్న వసతులు, భోజన వసతులు, అందిస్తున్న విద్య తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. నేటి పరిస్థితుల్లో చిన్నపాటి ఉపాధి కలగాలన్న చదువు అవసరమని, ముఖ్యంగా ఆంగ్ల విద్య వచ్చి ఉండాలని, విద్యార్థులు తెలుగు భాషతో పాటు ఆంగ్లం, హిందీ భాషలపై పట్టు సాధించాలని ఈ సందర్భంగా కమీషన్ సభ్యులు హుస్సేన్ విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. రోజువారి సిలబస్‌తో పాటు విద్యార్థులకు కనీస విషయ పరిజ్ఞానం ఉండేలా ఆంగ్ల బోధనపై విద్యార్థులు నైపుణ్యం సాధించేలా ప్రత్యేకంగాస్టడీ అవర్స్ నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ముఖ్యంగా విద్యార్థులకు ఆంగ్ల బోధన పటిష్టంగా అమలు చేసేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఇదే ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న భవనాన్ని పరిశీలించారు. 2016 సంవత్సరంలో వసతి గృహాన్ని రెసిడెన్షియల్ పాఠశాలగా మారుస్తూ నూతన భవనాన్ని ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని, నిధులు పూర్తి స్థాయిలో మంజూరు కాకపోవడంతో కొన్ని పనులు అసంపూర్తిగా మిగిలి పోయాయని, ఈ పాఠశాలలో 3వ తరగతి నుండి 10వ తరగతి వరకు తరగతి 40 మంది విద్యార్థులతో మొత్తం 320 మంది విద్యార్థులను మంజూరు చేయగా, ప్రస్తుతం అన్నీ తరగతుల్లో కలిపి 134 మంది విద్యార్థులు ఈ పాఠశాలలో ఉన్నారని, అలాగే శాశ్వత ప్రాతిపదికన ఉపాధ్యాయుల నియామకం జరగలేదని, ఆరు మంది ఔట్‌సోర్సింగ్ ఉపాధ్యాయులతో విద్యను అందించడం జరుగుతుందని పాఠశాల ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్ కమీషన్ సభ్యులకు వివరించారు.

## లడ్డూ దుర్మార్గపు వ్యాఖ్యలు చేయించిన పాపం చంద్రబాబుదే!

### - ప్రభుత్వ మాజీ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి

**విజయవాడ,సెప్టెంబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబ తిరుమల స్వామివారి లడ్డూ ప్రసాదంపై దుర్మార్గపు వ్యాఖ్యలు చేసారని వైకాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఆ వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. కొన్ని యూట్యూబ్ ఛానల్స్ ద్వారా లడ్డూ కల్తీ జరిగిందని బలీయంగా ప్రచారం జరిపించారన్నారు. ఆ రోజే వైవీ సుబ్బారెడ్డి కోర్టును ఆశ్రయించారన్నారు. చంద్రబాబు చేసిన అపచార వ్యాఖ్యలు మాములుగా ప్రజల్లోకి వెళ్ళవన్నారు.ఆ పాపం చంద్రబాబుదేన్న నిజం ప్రజలకు తెలియాలన్నారు.అయోధ్య రామాలయం వారు కుడా ఇక్కడి విధానం నచ్చి ఇక్కడి నుంచి తీసుకోవడానికి ముందుకు వచ్చారన్నారు.కల్తీ లేకుండా ప్రసాదాలు, భోజనాలు అందించిన చరిత్ర టీటీడీదన్నారు.ఇప్పుడు ఆ నమ్మకాన్ని చంద్రబాబు పోగొట్టే ప్రయత్నం చేసారన్నారు. సంజాయి లేఖలోను జంతువుల కొవ్వుకు సంబంధించిన అంశం లేదన్నారు.నేషనల్ ల్యాబ్‌లు ఎవరు కుడా ముందుకు రావడం లేదన్నారు.జంతువులు కొవ్వు ఉన్నట్లు ఏ రిపోర్టులోను చూపించడం లేదన్నారు.వాణ్యాతా లోపం ఉన్న ఏ ఒక్క నెయ్యి ట్యాంకర్ కుడా మేములోనికి రానివ్వలేదని ఆయన వెల్లడించారు.స్వయంగా చంద్రబాబు కొడుకు నారా లోకేష్‌కుమార్ ట్యాంకర్‌లోని వెళ్ళలేదు అంటున్నారన్నారు. చంద్రబాబు మాత్రం పదే,పదే ట్యాంకరు లోనికి వెళ్ళిందని అనడం వెనుక అంతర్యమేమిటో అర్ధం కావడబ లేదన్నారు.వారి ప్రభుత్వంలో మాదిరిగానే మా ప్రభుత్వంలో కుడా కొన్ని ట్యాంకర్లు వెనక్కి వెళ్ళిన సందర్భాలు ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రే జంతువుల కొవ్వు ఉందని ప్రస్తావించినా కుడా నోటీస్‌లో ఎందుకు చేర్చలేదని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు ఘోరమైన అబద్ధం ఆడారని ఆయన విమర్శించారు.యానిమల్ ఫ్యాట్ అని చెప్పినా రిపోర్టులో ఎందుకు లేదని ప్రజలందరు అడగాలన్నారు.హిందువుల మనోబావాలు దెబ్బతీసేలా చంద్రబాబు వ్యాఖ్యలు చేస్తే బీజేపీ స్పందించడం లేదన్నారు.భారతీయ జనతాపార్టీ చంద్రబాబును ప్రశ్నించాల్సింది పోయి,మా పై మాట్లాడుతున్నారన్నారు, జగన్ పట్టుదలకు పోకుండా టీటీడీకి వెళ్ళకుండా ఆగిపోయా రన్నారు. జగన్ వెళ్తే అక్కడ అనవసర సీన్ క్రియెట్ చేయాలని చూస్తున్నారని ,దాని వలకల అక్కడ వున్న భక్తులకు ఇబ్బంది జరుగకుండా జగన్ వెళ్ళక పోవడం అభినందించాల్సిన విషయం అన్నారు.

## వరదబాధితుల సహాయార్థం సిఎంఆర్ భారీ విరాళం

### -సిఎం చంద్రబాబుకు 50లక్షల చెక్కును అందజేత



**విశాఖపట్నం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త** ఆపత్కాలంలో అన్నివిధాలా ఆదుకుంటున్న సిఎంఆర్ సంస్థ మరో బృహత్ కార్యక్రమానికి ముందుకు వచ్చింది. విజయవాడను అతలాకుతలం చేసిన బుడమేరు వరదబాధితుల్ని ఆదుకునేందుకు మరోమారు సిఎంఆర్ సంస్థ్ సిద్ధమైంది వరదబాదితుల్ని ఆదుకునేందుకు రూ.50లక్షల సాయం ప్రకటించింది. సిఎంఆర్ ఫౌండర్ చైర్మన్ మావూరి వెంకటరమణ సిఎంరిలీఫ్ ఫండ్‌కు అందజేశారు. విజయవాడలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి 50లక్షల రూపాయల చెక్కు అందజేసి జ్ఞాపికను కూడా అందజేశారు.

# కట్టుబొట్టుపై ఉద్యోగులపై కట్టడి:ఆకస్మిక తనిఖీలు

### శ్రీకాళహస్తీశ్వరాలయంపై ఆర్‌జెసి ప్రత్యేక దృష్టి




**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 28 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో పని చేసే ఉద్యోగులకు కట్టుబొట్టుపై ఆర్‌జెసి ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ దృష్టి సారించారు. వారం క్రితం చంద్రశేఖర్ ఆజాద్ శ్రీకాళహస్తీశ్వరాలయ ఆదనపు పూర్తి బాధ్యత ఇఓగా కూడా స్వీకరించారు.ఆయన బాధ్యతలు చేపట్టిన మొదటి రోజే ఆలయంలో పరిశీలనల పేరుతో సిబ్బందికి దడ పుట్టించారు.అంతేకాక ఆ రోజు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇఒ కార్యాలయాన్ని కంచుగడప వద్ద ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఆయన బాధ్యతలు చేపట్టిన మరుసటి రోజు వేకువ జాము 3గంటల నుంచే పరిశీలనలు ప్రారంభించారు.మొదట సప్త గోకులంను పరిశీలించి అక్కడ ఉద్యోగం చేస్తున్న ఉద్యోగి కట్టుబొట్టుపై దిశ దెశ నిర్దేశం చేసారు.తరువాత అతిథి గృహాలను పరిశీలించి బాత్‌రూంలో షవర్ పని చేయకపోవటంపై డిఇఇపై శివమెత్తారు.అలాగే ఆలయంలో కలియ జూసి సిబ్బందికి సూచనలు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న 17 రకాల పూజలకు సంబంధించిన వివరాలతో పాటు టిక్కెట్ కౌంటర్ వద్ద ధరల పట్టికను భక్తులకు అర్థమయ్యేరీతిలో పలు భాషల్లో ఏర్పాటు చేసారు. గత ఏడాదిగా ఇక్కడ ధరల పట్టిక లేదంటూ గగ్గోలు పెడుతున్న ఇక్కడ పని చేసే ఉద్యోగులు,అధికారులు పట్టించుకోలేదు.ఆజాద్ ఈ సమస్యను గుర్తించి మూడు రోజుల్లో ఏర్పాటు చేసారు.పరిపాలనా పరంగానూ, భక్తుల సౌకర్యాల కల్పనలోనూ ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. శ్రీకాళహస్తీశ్వరాలయ రెగ్యూలర్ ఇఓగానే రావాలని ఆజాద్ ప్రయత్నించినట్లు చర్చలు చోటు చేసుకున్నాయి.అయితే స్థానిక నాయకుడు నుడాలో పని చేస్తున్న స్పెషల్ డెప్యూటీ కలెక్టర్ (నుడా వైస్ చైర్మెన్)ను నియమించుకోవాలని భావించటంతో ఆయన ప్రయత్నాలు ఫలించలేదు.అయితే తిరుపతి ఆర్‌జెసిగా దేవాదాయశాఖ నియమించింది. గతంలో తిరుపతి ఆర్‌జెసిగా పని చేసిన ఎన్‌వియస్ఎన్ మూర్తి శ్రీకాళహస్తీశ్వరాలయ ఇఓగా ఆదనపు ఫుల్ అడిషనల్ చార్జిగా వ్యవహరించారు. ఆయన బదిలి అయ్యారు కాబట్టి దేవాదాయశాఖ కమిషనర్ సూచనలతో చంద్రశేఖర్ ఆజాద్ శ్రీకాళహస్తీశ్వరాలయ పాలనను పర్యవేక్షిస్తున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో పని చేసే ఉద్యోగులెవరో? దళారులు ఎవరో సునాయాసంగా కనిపెట్టుటకు కట్టుబొట్టు సిగను ఆచరించాలని కట్టడి చేసిన ఆర్‌జెసి చంద్రశేఖర్ ఆజాద్ భక్తులకు సంబంధించిన డ్రెస్ కోడ్‌ను కూడా ఛాయా చిత్రాల మూలకంగా ఏర్పాటు చేసారు.

## భారీగా జనసేన ప్రాయశ్చిత్త పాదయాత్ర




**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:** తిరుమల తిరుపతి లడ్డు ప్రసాద కల్తీ విషయంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా అమలాపురంలో మహా పాదయాత్ర చేపట్టారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు నల్లా శ్రీధర్ పర్యవేక్షణలో ఈ ప్రాయశ్చిత్త మహా పాదయాత్రకు అనూహ్య స్పందన లభించింది. అమలాపురం నుంచి అప్పనపల్లి వరకూ సాగిన ఈ పాదయాత్ర సందర్భంగా గోవింద నామస్మరణతో మారుమ్రోగింది. భక్తులు పసుపురంగు ప్రత్యేక వస్త్రధారణతో పాటు స్వామిని ఊరేగింపుగా స్థానిక వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి అప్పనపల్లి బాల బాలాజీ దేవాలయం వరకు కొనసాగింది. ఈ పాదయాత్రలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, కూటమి నాయకులు, ధార్మిక సంఘాలు పాల్గొన్నాయి. తొలుత ఉదయం వెంకన్న ఆలయంలో కోలాటంతో భక్తులందరిలో చైతన్య పరచి అనంతరం నిర్వాహకులు ప్రత్యేకంగా తయారు చేయించిన స్వామి రథానికి పూజలు నిర్వహించారు. పాదయాత్ర చేసేందుకు విచ్చేసిన వందలాది మందిని అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు జండా ఊపి మహా పాదయాత్రను ప్రారంభించారు. మహిపాల వీధి

### ఒకే రాష్ట్రం.... ఒకే డిజిటల్‌కార్డు

రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ డిజిటల్ కార్డు జారీకి సన్నాహాలు తెలంగాణ ప్రభుత్వం చేస్తున్నది. రాష్ట్రంలోని ప్రతి శాసనసభ నియోజకవర్గంలోని ఒక పట్టణం, ఒక గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసుకొని కుటుంబసభ్యుల హెల్త్ ప్రొఫైల్‌తో కూడిన డిజిటల్ కార్డు జారీ చేయాలని కసరత్తు చేస్తున్నది. అందులో భాగంగా డిజిటల్ కార్డులు జారీచేసిన కర్ణాటక, రాజస్థాన్, హరియానా రాష్ట్రాలలో తెలంగాణ అధికారులు సమగ్ర అధ్యయనం చేస్తున్నారు. ఒకే రాష్ట్రం ఒకే డిజిటల్ కార్డు విధానంతో ముందుకు పోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రేషన్ కార్డుల జారీకి దిశా నిర్ధేశనం చేశారు. అర్హులందరికి సంక్షేమ పథకాలు అందేలా డిజిటల్ కార్డు ఉండాలి. వీటితో లబ్దిదారులు



రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్ ఆరోగ్యసేవలు పొందేలా ఉండాలి. డిజిటల్ కార్డులో ఆయా కుటుంబాల్లో కొత్త సభ్యులు చేరిక, తొలగింపు సంబంధించినవి ఎప్పటికప్పుడు కార్డులను అప్‌డేట్ చేసుకొనేలా కొత్తగా జిల్లాల కేంద్రాలలో పర్యవేక్షకులను ఏర్పాటు చేసేందుకు కూడా సన్నాహాలు చేస్తున్నారు. కుటుంబాల సమగ్ర వివరాల నమోదుతో ఇప్పటికే కర్ణాటక, రాజస్థాన్, హరియానాలు కార్డులు ఇచ్చాయి. అందులో ఉన్నమంచి చెడు బేరీజు వేసుకొని దానికంటే మెరుగైన డిజిటల్ కార్డులు తీసుకొని వచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం చొరవ తీసుకొంటే అది సత్ఫలితాలను ఇస్తుంది. డిజిటిల్ కార్డు చిప్‌లో కుటుంబ వివరాలు నిక్షిప్తమవుతుంది.

# తెలుగు రాష్ట్రాల్లో 'రేషన్' పరేషాన్

**భాగ్యనగర్ భాస్కర్‌కుమార్**

తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు, ప్రజలు రేషన్ కోసం నిత్యం పరేషాన్ అవడం సర్వసాధారణంగా మారింది. బియ్యం పథకంతోనే బోగస్ కార్డులు పుట్టాయి. అంతిమ లబ్దిదారు రేషన్ బియ్యం కోసం కార్డుకోసం కళ్లుకాయలు కాసేలా ఎదురుచూస్తుంటే, మరోవైపు బోగస్ లబ్దిదారులను కట్టడి చేయక ప్రభుత్వాలు ఆపసోపాలు పడుతూ పరేషాన్ అవుతున్నాయి. తెలుగు రాష్ట్రాల నుంచి అక్రమంగా సరఫరా అయ్యే చౌకబియ్యం కొనేందుకు తెలుగు రాష్ట్రాలను ఆనుకొని ఉన్న పొరుగు రాష్ట్రాలలో సరిహద్దుల్లోనే దళారులు కొనుగోలు కేంద్రాల దుకాణాలు తెరిచి ఇక్కడి అక్రమార్కులకు రాచబాటలు వేస్తూ సహకరిస్తున్నారు. రేషన్ బియ్యం వందల లోడ్‌ల లారీలు రీసైకిల్ చేసి పొరుగు రాష్ట్రాలకు తరలిపోతున్నాయి. బీరు ఫ్యాక్టరీలకు పశువుల దాణాకో, కోళ్ల దాణాకో వాటిని ఉపయోగించుకొంటున్నారు. ఎన్టీఆర్ నేతృత్వంలోని తెలుగుదేశం ప్రభుత్వం ఏప్రిల్ 1983లో రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం ప్రవేశపెట్టిన తరువాత రేషన్‌కార్డులకు తెలుగు నేలపై డిమాండ్ పెరిగింది. పౌరసరఫరాలశాఖ సంవత్సరానికి తొలుత 22లక్షల టన్నుల బియ్యం అవిభక్తఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పేద ప్రజలకు పంపిణీ చేసింది. రెండు రూపాయలకు కిలో బియ్యం లబ్దిపొందాలంటే అప్పుడు వార్షిక ఆదాయం మూడువేల కంటే తక్కువ ఉండాలని నియమముండేది. వారికి గ్రీన్‌కార్డు ఇచ్చారు. ఆకుపచ్చ రేషన్ కార్డు కోసం 1985లో వార్షిక ఆదాయం ఆరువేలకు పెంచారు ఫలితంగా 10.2మిలియన్‌కు లబ్దిదారుల కుటుంబాలు చేరుకున్నాయి. ఆదాయపరిమితి ఆరువేలకు ఎక్కువ ఉన్నవారికి రూ.2.75 కిలో బియ్యాన్ని అందజేశారు. రాష్ట్రంలోని 34వేల చౌకధరల దుకాణాలకు బియ్యం రవాణా చేసేందుకు అప్పుడు ఏటారూ. 24కోట్ల రూపాయలు ఖర్చుచేసేవారు. వార్షిక ఆదాయం మూడువేలు ఉన్నప్పుడు సంవత్సరానికి 13.7లక్షల టన్నులు మాత్రమే బియ్యం సరిపోయేవి. ఎప్పుడైతే వార్షిక ఆదాయం పెరిగిందో 1985 -86లో బియ్యం కోటాను 21.95లక్షల కోట్ల టన్నులకు పెంచారు. 1983లో బియ్యం కోసం 80కోట్లు పేద లకు రెండు రూపాయలకు కిలోబియ్యం సరఫరాకు ఖర్చుచేస్తే 1986-87నాటికి 230కోట్లకు ఆ వ్యయం పెరిగింది. పిడి ఎస్ బియ్యం భారం పెరగడంతో ఎపిఎస్‌సిఎస్‌సి బియ్యం ధరను 2:50కు పెంచాలని సూచించినా ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీరామారావు ససెమిరా అన్నారు. ఆంధ్రప్రదేశ్‌పై భారం తగ్గించుకోవడానికి బోగస్ కార్డుల ఏరివేత చేసినా అంతగా ఫలితం ఇవ్వలేదు. అవిభక్త ఆంధ్రప్రదేశ్ రెండురాష్ట్రాలుగా 2014న విడిపోయినా ఇప్పటికీ బోగస్ కార్డులు బియ్యం అక్రమరవాణా మాత్రం ఆగిపోలేదు.



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2011 జనాభా లెక్కల ప్రకారం 2,10,22,588 కుటుం బాలలో 8,45,80,777 మంది జనాభా ఉంది. ప్రస్తుతం ఒక్క తెలంగాణలో 89,96,083 కుటుంబాలు ఫుడ్‌సెక్యూ రిటి కార్డులు కలిగిఉన్నారు. 2.83కోట్లు కుటుంబ సభ్యులకు యూనిట్‌కు 6కిలోల చొప్పన బియ్యం పంపిణీ చేస్తారు. నెలకు లక్షా79వేల మెట్రిక్ టన్నులు చొప్పున సంవత్సరానికి 21.48 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం పేదలకు పంపిణీ చేస్తున్నారు. దీనికోసం ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం 3586 కోట్ల రూపాయలు ఖర్చుచేస్తున్నది. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ లో 1.49 రేషన్ కార్డుదారులు ఉన్నారు వారికి సరఫరా చేసే బియ్యంకు ఏటా 3580కోట్ల రూపాయలు వ్యయం చేస్తున్నది. ఇంటిముందుకే బియ్యం సరఫరా చేసే పథకం గతంలో వైఎస్ జగన్ అమలు చేసేవారు దీనికోసం 530 కోట్లరూపాయలు ఆనాటిప్రభుత్వం ఏటా ఖర్చుచేసేది. 9260మంది వాహనమిత్రులు ఉపాధి కూడా పొందేవారు. వైట్ రేషన్‌కార్డు తో ఉచిత వైద్య పథకం ముడిపడి వుండటంతో వైద్యం కోసం బియ్యం కార్డులు తీసుకొంటున్నారు. దారిద్ర్యరేఖకు ఎగువన ఉన్నవారు కూడా రేషన్‌కార్డులు కలిగి ఉంటున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో వాహన మిత్ర బియ్యం అక్రమరవాణాకు ఉపయోగించడానికి మార్గం మరింత సులభతరం చేశాయని ప్రస్తుత ప్రభుత్వం వాటిని రద్దుచేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో రేషన్ బియ్యం పక్కదారి పట్టడం సర్వసాధారణమైన అంశంగా మారింది. తెలంగాణలో రేషన్ కార్డుల జారీ విషయంలో క్యాబినెట్ సబ్ కమిటి వేశారు. అక్టోబర్ నెల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని సెప్టెంబర్16 జరిగిన క్యాబినెట్ సబ్‌కమిటి ప్రకటన చేసింది. అయితే సోమవారం ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి మంత్రులు రాజనర్సింహ, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సిఎస్ శాంతికుమారి, పౌరసరఫరాలశాఖ కమీషనర్ డిఎస్‌చౌహాన్ డిజిటల్ కార్డు జారీచేయాలని నిర్ణయించారు. తెలంగాణ ప్రభుత్వం ఒకే కార్డు ఒకే రాష్ట్రంతో సరికొత్త ప్రయోగం చేయడంతో కొత్తగా రేషన్‌కార్డు కోసం ఎదురు చూసేవారికి ఆశాభంగం అవుతున్నది. అక్టోబర్ నుంచి దరఖా స్తులు స్వీకరిస్తారని భావించిన ఔత్సాహికు ఉత్సాహంపై నీళ్లు చల్లినట్లు అయింది. సెప్టెంబర్ 16న జలసౌధలో సమావేశమైన మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైన అనంతరం సివిల్ సప్లయ్ శాఖమంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రెవెన్యూమంత్రి కొత్తగా అక్టోబర్ నుంచి దరఖాస్తు చేసు కొనేవారికి ఆదాయ పరిమితి నిబంధనలపై కూడా పరిశీలన చేస్తున్నామని తెలిపారు. గ్రామీణప్రాంతాల్లో లక్షన్నర ఆదాయం లేదా మూడున్న ఎకరాల తరి, ఏడు ఎకరాలఖుష్కీ ఉన్నవారు ఆహారభద్రత కార్డు పొందటానికి దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. పట్టణ ప్రాంతాలవారికి రెండు లక్షల వార్షిక ఆదాయం తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన నాటి నుంచి రేషన్ కార్డులు జారీచేస్తామని ఊరిస్తూనే ఉన్నారు. ప్రజాభవన్‌లో రేషన్ కార్డుల కోసం వేలాది దరఖాస్తు చేసుకున్నారు. అంతే కాదు డిసెంబర్ 20,21,22 తేదీల్లో మీ సేవ కేంద్రాల వద్దకు పెద్దఎత్తున రాష్ట్ర వ్యాప్తం గా దరఖాస్తు చేసుకోవడానికి లబ్దిదారులు తరలివచ్చారు. ఆరుగ్యారెంటీలు రేషన్ కార్డుల కోసం దర ఖాస్తు చేసుకోవడానిని అని ప్రజలు పోటిపడ్డారు. రేషన్‌కార్డు వైద్యంకు సంబంధించిన కార్డులు వేరువేరుగా ఉంటాయని ప్రభుత్వం నుంచి లీక్‌లు వచ్చాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పా టైన తరువాత ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినకెసిఆర్ రేషన్‌కార్డుల జారీకి ఒక విధానం ఆచరించలేదు. ఉప ఎన్నికలు ఉన్న ప్రాంతాల్లో మాత్రమే రేషన్‌కార్డులు ఇచ్చి గెలుపుబాటలో పయనించేవారు. ఆయన హయాంలో 49,476 ఫుడ్‌సెక్యూరిటి కార్డులు జారీ చేశారు. మొత్తం పదిసంవత్సరాలలో కేసిఆర్ కారణంగా కొత్తగా విడిపోయిన కుటుంబాలకు రేషన్‌కార్డులు లభించలేదు. చివరకు పెండ్లి చేసుకుని ఇంటికి వచ్చిన ఇల్లాలు పేరు కూడా రేషన్ కార్డులోకి చేర్చడానికి అనుమతి ఇచ్చే అవకాశం కూడా ఇవ్వలేదు. ఫలితంగా అనేకమంది పేదలకు యూనిట్‌కు ఆరు కిలోల బియ్యం అందకుండాపోయింది. ఇంట్లో పిల్లలు పుట్టినా వారి పేరుకూడా కుటుంబ జాబితాలో లేకుండాపోయింది. ●

కర్ణాటక

# చిక్కుల్లో 'రామయ్య'!

**ఎ.వి.వి ప్రసాద్**

ముడా కుంభకోణం కోరలు కర్ణాటకలో మరింతగా పరచుకొంటున్నాయి. ముఖ్యమంత్రి సిద్దరామయ్య మెడకు బలంగా చుట్టుకొంటున్నాయి. ఆయన రాజీనామా డిమాండ్ చేస్తూ విధానసౌధ (అసెంబ్లీ) వద్ద, బెంగళూరు నగరంలోని మరికొన్ని ప్రాంతాలలో బిజెపి పెద్దఎత్తున ఆందోళనలు జరుపుతుండడంతో కర్ణాటక రాజకీయం గతవారం మరింత వేడెక్కింది. మైసూరు పట్టణాభివృద్ధి ప్రాధికార సంస్థ (ముడా) స్థలాల కేటాయింపుల్లో భారీగా అక్రమాలు జరిగాయనీ, వాటిలో ముఖ్యమంత్రి సిద్దరామయ్య కుటుంబ సభ్యుల హస్తం ఉన్నదనీ ఆరోపణలు రావడంతో అవి అటు తిరిగి, ఇటు తిరిగి ఆయన మెడకే బలంగా చుట్టుకోవడం ఆరంభించాయి. గతవారం ఆయనపై విచారణకు హైకోర్టు అనుమతించడంతో అవి ఇప్పుడు మరింతగా బిగియడం మొదలు పెట్టాయి. అటు ముడా కుంభకోణం, ఇటు వాల్మీకి కుంభకోణం రెండూ బిగియడంతో సిద్దరామయ్యకు ఊపిరి సలపని పరిస్థితి ఏర్పడింది. ఆయన సీటు కోసం నిరీక్షిస్తున్న ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్‌కు ఈ వ్యవహారం ఊతమిచ్చినట్లయింది. ముఖ్యమంత్రిని అవినీతి కేసులో ప్రాసిక్యూట్ చేసేందుకు గవర్నర్ తవర్ చంద్ గెహ్లాట్ ఇది వరకే అనుమతి ఇచ్చారు. దాని రద్దుకోసం సిఎం సిద్దరామయ్య హైకోర్టులో వేసిన పిటిషన్ వీగిపోవడంతో ఆయనకు గట్టి దెబ్బే తగిలింది. ముడా లేఔట్ల ద్వారా సిఎం సతీమణి పార్వతి, ఆయన బావమరిది ప్రధానంగా లబ్ది పొందారన్నది ప్రధానమైన ఆరోపణ. దానితో తనకు సంబంధం లేదని సిద్దరామయ్య అంటున్నప్పటికి ఎవరైనా ఎలా ఒప్పుకోగలరు? ముడా కుంభకోణంలో సిద్దరామయ్య కుటుంబం భారీగానే లబ్ధిపొందిందన్నది ప్రత్యర్థుల వాదం. ముఖ్యమంత్రి భార్య పార్వతి నుంచి కెసరె అనే గ్రామంలో 'ముడా' 3.16 ఎకరాలుసేకరించింది. ఈ స్థలాన్ని పార్వతి సోదరుడు మల్లికార్జున ఓ రైతు వద్ద 2004లో కొనుగోలు చేశారనీ, 2005లో పార్వతికి బహుమతిగా ఇచ్చారనీ రికార్డులు తెలుపుతున్నాయి. కాగా, ఆస్థలం అసలు యజమాని అయిన రైతుకు కేవలం రూ.5.95లక్షలు మాత్రమే ఇచ్చి కొనుగోలు చేశారు. ఈ భూమిని మూడాకు ఇచ్చి, ప్రతిగా ఖరీదైన ప్రాంతంలో పార్వతిఅందుకున్న స్థలాల విలువ ఇప్పుడుదాదాపు 65కోట్లు. ఎక్కడ స్థలం కావాలో తెలుపుతూ తన భార్య 'ముడా'ను కోరలేదనీ, ఆమెకువాటిని ఎలా రాబట్టుకోవాలో తెలుసుననీ సిద్దరామయ్య చేసిన ఓ ప్రకటన కూడా తాజాగా సంచలనం సృష్టిస్తోంది. ముఖ్యమంత్రి చేసే ప్రకటనలకు, వెలుగులోకి వస్తున్న విషయాలకు మధ్యపొంతన కుదరడం లేదని కూడా భావిస్తున్నారు. తనకు భూములు ఎక్కడ కావాలో పేర్కొంటూ భార్య సిద్దరామయ్యకు 2014 లోనే ఓ లేఖరాశారనీ, ఆ లేఖలో ఇంకా చాలా విషయాలు ఉన్నాయనీ అంటున్నారు. ఆ లేఖ ప్రకారమే అప్పట్లో ఎసింగా ఉన్న సిద్దరామయ్య భూములు కేటాయించారనీ, వాట విలువచాలా అధికంగా ఉన్నా, సిఎం నుంచి ఆదేశాలు రావడంతో అధికారులు ఆమెకు స్థలాలు కేటాయించారనీ తెలుస్తోంది. పార్వతికి స్థలాన్ని కేటాయించడానికి 3,500ప్రదేశాలు ఉన్నప్పటికీ, ఖరీదైన విజయనగర్‌లోనే ముడా కేటాయించిందనే విషయం ఆర్‌టిఐ ద్వారా వెలుగులోకి వచ్చింది. అంతేగాక, సిద్దరామయ్య కుమారుడు యతీంద్ర ఎమ్మెల్యే హోదాలో ముడా సమావేశంలో పాల్గొన్న విషయం కూడావెలుగులోకి వచ్చింది. దానితో విచారణ జరపవలసిందిగా గవర్నర్ గెహ్లాట్ ఆదేశించడం, దానిపై ముఖ్యమంత్రి హైకోర్టుకు వెళ్లడం, తర్వాత కోర్టు కూడా గవర్నర్ ఆదేశాలను బలపరుస్తూ తీర్పునివ్వడంజరిగాయి. గత మంగళవారం (24, సెప్టెంబరు) హైకోర్టు గవర్నర్ ఉత్తర్వులు చట్టబద్ధమే అనిస్పష్టం చేయడంతో సిద్దరామయ్య పరిస్థితి ముందు నుయ్యి, వెనుక గొయ్యిలా మారింది. నెల రోజుల క్రితం ఆగస్టు16న గవర్నర్ ఉత్తర్వులు వెలువడినప్పటి నుంచి కర్ణాటక రాజకీయం వేడెక్కినా, తాజాగా హైకోర్టు ఆదేశాలతో మరింత వేడెక్కింది. విచారణకు తాను వెనుకాడడం లేదనీ, అయితే రాజీనామా చేసే ప్రసక్తికూడా లేదనీ, ఆయన అంటుండడంతో వ్యవహారం మరింత ఆసక్తికరంగా మారింది. పార్టీ పరువును దృష్టిలో ఉంచుకొని ఆయన రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ నేతలనుంచి కూడా డిమాండ్ రావడంతో ప్రత్యర్థి బిజెపికి మరింత బలం చేకూరినట్లయింది. మైసూరు జిల్లా కెసెరెగ్రామంలో సిఎం భార్యపార్వతికి ఉన్న మూడుఎకరాల 16 గుంటల భూమిని దేవనార్ లేఔట్‌కోసం ముడా సేకరించింది. పరిహారంగా 50:50 పథకం కింద 2021లో మైసూరులోని ఖరీదైన విజయనగర ప్రాంతంలో ఏకంగా 14ఖాళీ ప్లాట్లను కేటాయించింది. పార్వతి నుంచి తీసుకున్న భూమి కంటె వీటివిలువ రూ. 45 కోట్లు ఎక్కువ. ఆమె సోదరుడు మల్లికార్జున స్వామి ఆ భూమిని ఆమెకు బహుమతిగా ఇచ్చారని సిద్దరామయ్య చెప్పగా, ఇతరుల భూమిని అక్రమంగా లాక్కున్నట్లు విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ముఖ్యమంత్రి హోదాలో సిద్దరామయ్య స్వయంగా అన్నిప్లాట్లు ఆమెకు కేటాయించేట్లు చేశారనీ, అందుకు అనేక లిఖిత సాక్ష్యాలున్నాయనీ విపక్షాలుంటున్నాయి. ఈ వివాదం తేలాలంటే విచారణ ఒక్కటేమార్గం. హైకోర్టు నుంచిఆదేశాలు రాగానే ప్రజాప్రతినిధుల ప్రత్యేకకోర్టు న్యాయాధికారి సంతోష్ భట్ ఉత్తర్వులిస్తూ లోకాయుక్త పోలీసులు ఆరోపణలపై విచారణ జరపాలనీ, దర్యాప్తు నివేదికను డిసెంబరు24లోగా సమర్పించాలనీ పేర్కొన్నారు. లోకాయుక్త పోలీసులు అవసరమైతే ఆయన్ని అదుపులోకి తీసుకుని కూడా విచారణ జరపవచ్చు. ఇటువంటి సంక్లిష్ట స్థితిలో ఆయన అధికారానికి దూరంగా ఉంటేనే విచారణ సజావుగా సాగడానికి అవకాశం ఉంటుంది. కోర్టు ఆదేశించే వరకు ఆగకుండా నైతిక విలువలను దృష్టిలో ఉంచుకొని విచారణ కాలంలో ఆయన అధికారం చెలాయించకపోవడమే ఉత్తమం. విచారణలో నిర్దోషిగా రుజువైతే ఆయన అభిమానులకు అంతకంటె కావలసింది ఏముంటుంది. ●




సిద్దరామయ్య

జపాన్

# నిత్య అసమ్మతినేతకు పట్టం!

**గన్ని మోహన్**

అంతర్జాతీయంగా ఆసియా దేశాల్లో జపాన్‌కు ఉన్న ప్రాధాన్యం ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఆర్థికంగా కానీ, సాంకేతికపరంగా కానీ, పారిశ్రామిక రంగంలోను భారీస్థాయిలో పెట్టుబడులతో ప్రపంచ దేశాల్లో సైతం తన ఉనికిని చాటుకున్న దేశం. అభివృద్ధి చెందిన దేశాల్లో అగ్రగామిగా వెలుగొందుతున్న ఈ దేశంలో రాజకీయ అనిశ్చితి ఒక ప్రధాన మంత్రిని సాక్షాత్తూ బహిరంగ సభలోనే కాల్చివేసిన సంఘటనలతో అట్టుడికిన తరుణంలో ప్రస్తుత ప్రధాని ఫుమియో కిషిడా రాజకీయ వారసుడి ఎంపిక అనివార్యం అయింది. ఈ నేపథ్యంలో జరిగిన ప్రధాని ఎంపిక ఇప్పుడు ప్రపంచ దేశాలను ఆకర్షించింది. జపాన్‌లోని అధికారంలో ఉన్న లిబరల్ డెమొక్రటిక్ పార్టీ ఎల్డీపీ నిర్వహించిన ఓటింగ్‌లో ఒకప్పుడు రక్షణ మంత్రిగా పనిచేసిన 67ఏళ్ల షిగేరు ఇషిబా ఎంపికయ్యారు. ప్రస్తుత ప్రధానమంత్రి ఫుమియో కిషిడా పదవీకాలం సెప్టెంబరు నెలాఖరుతో పూర్తవుతుంది. అవినీతి ఆరోపణలు ఆయన్ను వెంటా డటంతో ఎన్నికల్లో పోటీకి ఆయన ఆసక్తి చూపించలేదు. దీనితో ఎల్డీపికి అనివార్యంగా కొత్త అభ్యర్థి ఎంపిక చేపట్టాల్సి వచ్చింది. పార్లమెంటులో మెజార్టీ ఉన్న పార్టీ నాయకుడే ప్రధానిగా ఎన్నికవుతూ వస్తుండటం జపాన్‌లోని రాజకీయ సాంప్రదాయంగా వస్తుంది. అందుకు అనుగుణంగానే ఎల్డీపీ పార్లమెంటు సభ్యులతో పాటు పది లక్షలమంది పార్టీ ప్రతినిధులు ఓటింగ్‌లో పాల్గొన్నారు. ప్రధానమంత్రి పదవి కోసం ఇద్దరు మహిళలు సహా మొత్తం తొమ్మిది మంది ఎంపిలు పోటీ పడ్డారు. ఇషిబాతోపాటు ఆర్థిక భద్రత మంత్రి సనాయెతకైచి చివరివరకూ పోటీలో నిలిచినా ఇషిబాకే పార్టీ కేడర్, ఎంపిలు పట్టం కట్టారు. ప్రధాన ప్రత్యర్థిగా నిలిచిన తకైచి గెలిస్తే జపాన్ మొట్టమొదటి మహిళా ప్రధానిగా రికార్డుసాధించి ఉండేవారు. ఎంపిల ఓట్లు 368, స్థానిక ప్రభుత్వాల్లోని ఓట్లు 47వరకూ ఉన్నాయి. ఇషిబాకు అనుకూలంగా 215 ఓట్లు, తకైచికి అనుకూలంగా 194ఓట్లు వచ్చాయి. కొందరు ఎంపిలు ఓటింగ్‌కు గైర్హాజరయ్యారు. ప్రస్తుత జపాన్ ప్రధాని కిషిడా, ఆయన కేబినెట్ మంత్రులు ఇక ప్రభుత్వం నుంచి తప్పుకోవా ల్సిందే. అక్టోబరు ఒకటవ తేదీ వారు రాజీనామా చేసిన తర్వాత అదేరోజు పార్లమెంటరీ ఓటింగ్‌లో ఇషిబాను ప్రధానిగా ఎన్నుకోవడం ఇక లాంఛనప్రాయమేనని చెప్పాలి. 1957 ఫిబ్రవరి నాలుగో తేదీ జన్మించిన ఇషిబా టోక్యోలోని చియోడావవార్డులో జన్మించారు. తండ్రి జిరో ఇషిబబా కూడా ప్రభుత్వంలో నిర్మాణరంగ వైస్‌మినిస్టర్‌గా పని చేసారు. ఆ తర్వాత తండ్రి జిరో తట్టోరి ప్రిఫెక్చర్‌కు గవర్నర్‌గా కూడా పని చేసారు. దీనితో కుటుంబం తట్టోరికే తరలి వెళ్లింది. 67ఏళ్ల షిగేరు ఇషిబా న్యాయ విద్యను అభ్యసించిన తర్వాత పిన్న వయసులోనే రాజకీయ అరంగేట్రంచేసారు. 29 ఏళ్ల వయసులో 1986 లో ఎల్డీపి టికెట్‌పై తొలిసారిగా పార్లమెంటుకు ఎన్నికయ్యారు. 38 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎన్నో కీలక పదవులు చేపట్టారు. ఎల్డీపీ సెక్రటరీ జనరల్‌గా కూడా వ్యవహరించారు. వ్యవసాయం రక్షణశాఖల మంత్రిగా పనిచేసారు. ప్రధానికావాలని ఎప్పటి నుంచో తన ఫోకస్‌ను పెంచుకుంటూ వచ్చారు. గతంలో కూడా నాలుగు పర్యాయాలు శక్తి వంచన లేకుండా ప్రయత్నించి విఫలమయ్యారు. ఐదోసారి ప్రయత్నించి విజయం సాధించారు. షింజో అబేతో కూడా ఆయన పార్టీ అధ్యక్ష పదవికి పోటీపడ్డారు. అయితే స్వల్ప మెజార్టీతో అబే చేతిలోఓటమి చవిచూసారు. ఇషిబా తండ్రి కూడా రాజకీయ నాయకుడే. ఆయన కేబినెట్ మంత్రిగా కూడా పనిచేసారు. కిషిడాకు, ఇషిబాకు ఉన్న భేదాభిప్రాయాల వల్లనే ఎల్డీపీలో ఇషిబాకు ప్రాధాన్యం తగ్గింది. అందువల్లనే ఇషిబాకు అధికార పార్టీలో ఉంటూనే అంతర్గత నిరంతర అసమ్మతి నేతగా ముద్రపడింది. అందువల్లనే ఇషిబాకు గత ప్రభుత్వంలో మంత్రి పదవి లభించలేదు. తరచూ తన విమర్శలతో ప్రభుత్వాన్ని ఇరుకున పెడుతున్న ఇషిబాను కిషిడా ప్రభుత్వం పక్కన పెట్టింది. అయినా కూడా తన నిరసన గళాన్ని వినిపిస్తూనే వచ్చారు. ప్రజలపట్ల తనకు ఎంతో నమ్మకం ఉందని ధైర్యం, నిజాయితీతో ఎల్లప్పుడూ నిజాలే మాట్లాడతానని అందుకే తాను అధికార పార్టీపెద్దలకు మింగుడుపడనని చెపుతుంటారు. ఎల్డీపీ అధ్యక్షుడుగా ఎన్నికైన తర్వాత ఇషిబా మాట్లాడుతూ జపాన్‌ను సురక్షితమైన, సౌభాగ్యవంతమైన దేశంగా మార్చివేస్తానని చెప్పుకొచ్చారు. ద్రవ్యోల్బణం, అధిక ధరల నుంచి ప్రజలకు విముక్తి కల్పించడమే తన లక్ష్యంగా వెల్లడించారు. ప్రజల జీవనప్రమాణాలు పెరిగితే దేశం ఆర్థికంగా మరింత అభివృద్ధిలోకి వస్తుందని, పునరుత్పాదక ఇంధన వనరులకు ప్రాధాన్యం ఇస్తామంటూ చెప్పారు. కొత్తప్రధాని వ్యాఖ్యలను బట్టి చూస్తుంటే అణుఇంధన వినియోగం తగ్గించే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఇంధనంపై ఆధారపడే తత్వం తగ్గాలని చెపుతున్నారు. అలాగే నాటో తరహా కూటమి ఆసియా ఖండంలో కూడా ఏర్పాటు కావాలన్నదే తన ఆకాంక్ష అని చెపుతున్న ఇషిబా ధోరణి అమెరికా ఇతర అగ్రరాజ్యాలకు వ్యతిరేక దిశగా వెళుతున్నారా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. అంతేకాకుండా సహజంగా పెళ్లయిన మహిళలకు అటు అత్తింటి ఇంటిపేరు లేదా పుట్టింటి వారి ఇంటి పేరు ఉంటుంది. కానీ ఇషిబా రెండు ఇంటిపేర్లతో కొనసాగేలా చట్టం తీసుకు రావాలని భావించారు. ఇలాంటి చట్టం అవసరమని ఆయన ఎప్పటినుంచో డిమాండ్ చేయడమే కాదు ప్రభుత్వంపై ఒత్తిడి కూడా తెచ్చేవారు. అలాగే స్వలింగ వివాహాలపట్ల కూడా ఆయన సానుకూలంగా ఉన్నారు. ఈనేపథ్యంలో ఇషిబా అనుసరించే విదేశాంగ విధానం, దేశ ఆర్థికవృద్ధికి చేపట్టే ప్రణాళికలు ఇరుగుపొరుగు సంబంధాలపై షిగేరు అనుసరించే విధివిధానాలు ఇప్పుడు జపాన్ ఆర్థిక వృద్ధికి దిక్సూచిగా మారతాయని చెప్పాలి. ●



షిగేరు ఇషిబా

# ప్రజాభిప్రాయాన్ని మారుస్తున్న సోషల్ మీడియా!



శ్రీనివాస్ గుండోజు

సోషల్ మీడియా.. ఇప్పుడు దీని ప్రభావం సమాజంపై తీవ్రంగాఉందని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ఓవైపు రీల్స్ పిచ్చితో యువత, మహిళలు వెర్రెక్కిపోతున్నారు. మరోవైపు ఫేక్ న్యూస్‌తో ప్రజలు కన్ఫ్యూజన్‌కు గురవుతున్నారు. ప్రపంచాన్ని అరచేతిలో ఉంచుతూ ఎన్నో ఉపయోగాలను సామాన్యునికి చేరువ చేసింది సోషల్ మీడియా. సాంఘిక, అసాంఘిక కార్యకలాపాలకు సోషల్ మీడియా వినియోగం గణనీయంగా పెరిగిపోయింది. విఐపీల నుంచి సామాన్య నిరక్షరాస్యుని వరకు సోషల్ మీడియా టూల్స్ వాడుతుండటంతో సమాజంలో, రాజకీయాల్లో మార్పులు తీసుకురాగలిగే శక్తిగా సోషల్ మీడియా అవతరించింది. ముఖ్యంగా ఫేస్‌బుక్, యూట్యూబ్, వాట్సాప్‌లు మేధావుల నుంచి నిరక్షరాస్యుల వరకు ప్రభావితం చేస్తున్నాయి. సమాజంలో మార్పులకు సోషల్ మీడియా యాప్స్‌లో కంటెంట్ విస్తృతంగా వ్యాప్తి చెందిందనే చెప్పవచ్చు. దీనితో సోషల్ మీడియాలో వ్యాప్తి చెందే కంటెంట్ ఆధారంగా పౌరులు ఆయా ప్రభుత్వాల పనితీరునుఅంచనా వేసే పరిస్థితులు ప్రస్తుతం నెలకొన్నాయి. ముఖ్యంగా రాజకీయ పార్టీల భవితవ్యాన్ని ప్రస్తుతం సోషల్ మీడియా వేదికలు నిర్ణయిస్తున్నాయని భావించవచ్చు. రెండు తెలుగు రాష్ట్రాల్లో తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను పరిశీలిస్తే ఈ విషయం బోధపడుతుంది. తెలంగాణలో రాజకీయ పరిస్థితిని పరిశీలిస్తే 2018 అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఘన విజయం సాధించి రెండోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అయితే, అప్పటికే బిఆర్ఎస్‌పై సోషల్ మీడియా వేదికల్లో తీవ్రమైన వ్యతిరేక భావజాలం విస్తరించినప్పటికీ అప్పటికి తెలంగాణలో ప్రధాన ప్రత్యామ్నాయ పార్టీ ఏదీ స్ట్రాంగ్‌గా లేకపోవడంతో బిఆర్ఎస్‌కు అడ్డు లేకుండా పోయింది. పైపెచ్చు ప్రత్యర్థి పార్టీలు ఎన్నికలకు సిద్ధం కాకముందే ముందస్తుకు బిఆర్ఎస్ వెళ్లి ముందస్తుగా ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించి వ్యతిరేకతను క్షేత్ర స్థాయిలో చక్కదిద్దుకొని ఎన్నికల్లో విజయం సాధించింది. అయితే, ఆ తరువాత పరిస్థితులు బిఆర్ఎస్ ప్రభుత్వం పట్ల తీవ్రంగా మారాయి. అయినప్పటికీ కేసిఆర్ అందించిన ఉచిత సంక్షేమ పథకాలు, జిల్లా స్థాయి నుంచి తండా స్థాయి వరకు చేసిన అభివృద్ధికి ప్రజలు అనుకూలంగానే ఉన్నప్పటికీ యూట్యూబ్, ఫేస్‌బుక్, వాట్సాప్ లాంటి సోషల్ మీడియా మాధ్యమాల్లో బిఆర్ఎస్ వ్యతిరేక భావజాలం తీవ్రంగా వ్యాప్తి చెందుతూ వచ్చింది. అయినప్పటికీ ఫేస్‌బుక్, యూట్యూబ్ లాంటి సామాజిక మాధ్యమాల్లో బిఆర్ఎస్ వ్యతిరేక భావజాలం తీవ్రంగా వ్యాప్తి చెందింది. తీన్‌మార్ మల్లన్నతో పాటు పలువురు జర్నలిస్టులు యాంటీ బిఆర్ఎస్ భావజాలాన్ని యూట్యూబ్ ఛానెళ్ల ద్వారా భారీ స్థాయిలో విస్తరించారు. అలాగే, లక్షల సభ్యులు కలిగిన ఫేస్‌బుక్ పేజీలు కూడా యాంటీ బిఆర్ఎస్ కంటెంట్‌తో విస్తరించాయి. ఈ పరిస్థితులను అప్పటి టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి బాగా క్యాష్ చేసుకొని ప్రచార కార్యక్రమాల్లో సోషల్ మీడియా వార్తల తాలూకు ఉదంతాలను గట్టిగానే లేవనెత్తారు. దీంతో ప్రజల్లో బిఆర్ఎస్ పట్ల తీవ్ర వ్యతిరేకత మొదలైంది. అయితే, కేసిఆర్‌తో పాటు కేటిఆర్ కూడా సోషల్ మీడియా ప్రభావాన్ని తక్కువగా అంచనా వేస్తూ సోషల్ మీడియాలో తీవ్రంగా అవినీతి, భూకబ్జా ఆరోపణలు ఎదుర్కొన్న సిట్టింగ్ ఎమ్మెల్యేలకే మళ్లీ అసెంబ్లీ టికెట్స్ అందించి ముందుకు సాగారు. దీంతో ఎవరిపైనైతే సోషల్ మీడియా వేదికల్లో అవినీతి, భూకబ్జా ఆరోపణలు తీవ్రంగా వచ్చాయో దాదాపు వారందరూ ఓడిపోయారు. ఫలితంగా బిఆర్ఎస్ అధికార పీఠాన్ని కోల్పోవాల్సి వచ్చింది. దీనితో తెలంగాణలో సోషల్ మీడియా వేదికలు ప్రభుత్వ మార్పుకు నాంది పలికినట్టయింది. ఇక ఆంధ్రప్రదేశ్ రాజకీయ పరిస్థితులను పరిశీలిస్తే వైసిపి ప్రభుత్వంపై క్షేత్ర స్థాయిలో ప్రజల్లో అంతగా వ్యతిరేకత లేదనే చెప్పాలి. జగన్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పెన్షన్లు, అమ్మ ఒడి, పేదలకు ఉచిత ఇంటి స్థలం, ఆరోగ్యశ్రీ లాంటి పథకాలతో పాటు, కోవిడ్ సమయంలో



జగన్ పరిపాలన చాలా సమర్థవంతంగా నిర్వహించడం జరిగింది. జగన్ మాత్రం ప్రధాన మీడియా ఛానెళ్లను దినపత్రికలతో పాటు సోషల్ మీడియాను సైతం పెద్దగా లెక్క చేయలేదనే చెప్పాలి. ప్రధాన మీడియా ఛానెళ్ళు, దినపత్రికలను జగన్ విస్మరించినప్పటికీ సోషల్ మీడియాపై దృష్టి సారించి తగు జాగ్రత్తలు తీసుకొని ఉంటే 2024 ఎన్నికల ఫలితాలు మరీ ఇంత దారుణంగా ఉండేవి కావేమో. అసెంబ్లీలో చంద్రబాబు సతీమణిని అవమానించడం, చంద్రబాబు అరెస్ట్ ఉదంతాలు అపర చాణక్యుడైన చంద్రబాబు సోషల్ మీడియా వేదికల ద్వారా సానుభూతిని పొందడమే కాకుండా ఆ ఉదంతాలు జగన్ సర్కార్ పట్ల ఆగ్రహంగా మార్చుకోగలిగారని చెప్పవచ్చు. అలాగే, జగన్ సర్కార్‌లోని మంత్రుల భాష సోషల్ మీడియాలో చాలా ప్రభావం చూపింది. మంత్రులు, ఎమ్మెల్యేల రౌడీయిజం, భూకబ్జా ఆరోపణలు సైతం సోషల్ మీడియా వేదికల్లో అత్యధికంగా విస్తరించాయి. సోషల్ మీడియాలో యాంటీ జగన్ భావజాలం లక్షల సభ్యులున్న ఫేస్‌బుక్ పేజీలు, ట్విట్టర్, వాట్సాప్ వేదికల ద్వారా విచ్చలవిడిగా వ్యాప్తి చెందాయి. అయితే, ఇవేవీ పట్టించుకోకుండా ప్రజలకు ఉచిత పథకాలు అందించాం కాబట్టి తమకు ఓట్లు అనుకూలంగా వేస్తారనే నమ్మకంతో ఎన్నికల్లో ముందుకు సాగడంతో 2024 ఎన్నికల్లో జగన్ అట్టర్ ఫ్లాప్ అయ్యారని చెప్పవచ్చు. నిజానికి 2022 చివరి వరకూ జగన్ సర్కార్ పైన ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత లేదు. 2023 ప్రథమార్థం నుంచే పొలిటికల్ సోషల్ మీడియా క్యాంపెయిన్లు తమ పనిని మొదలుపెట్టి ఎన్నికల నాటికి జగన్ సర్కార్‌పై ప్రజాభిప్రాయాన్ని పూర్తిగా మార్చగలిగాయని చెప్పవచ్చు. రాజకీయాలపై సోషల్ మీడియా ప్రభావాన్ని పరిశీలిస్తే రెండు తెలుగు రాష్ట్రాల్లోని బిఆర్ఎస్, వైసిపి పార్టీలు అధికారం రాకముందు ఒకలా.. అధికారం వచ్చాక ఒకలా వ్యవహరించాయి. ఏపిలో చంద్రబాబు పాలనను పడగొట్టడానికి వైసిపి సోషల్ మీడియాను సమర్థవంతంగా వినియోగించుకొని "బైబై బాబు" అంటూ వీడియోలు ట్రెండ్ చేసి సోషల్ మీడియా వేదికగా భారీగా వ్యాప్తి చేసింది. చంద్రబాబు వ్యతిరేక కంటెంట్‌ను భారీగా వ్యాప్తి చెందించి 2019 ఎన్నికల్లో భారీ విజయం సాధించింది వైసిపి. అయితే, అధికారంలోకి వచ్చాక సోషల్ మీడియాపై శ్రద్ధ తగ్గించి అధికార కార్యకలాపాలకే పరిమితమైంది. దీనితో ప్రతిపక్ష టిడిపి సోషల్ మీడియాపై పట్టు సాధించి జగన్ వ్యతిరేక భావజాలాన్ని భారీగా వ్యాప్తి చెందించింది. ఫలితంగా తాజా ఎన్నికల్లో వైసిపిని చిత్తు చిత్తుగా ఓడించింది. అదేవిధంగా, తెలంగాణసాధన కాలం నుంచి, అధికార పగ్గాలు చేపట్టేదాక నాటి టిఆర్ఎస్‌కుసోషల్ మీడియా అండగా నిలిచింది. అయితే, అధికార పగ్గాలు చేపట్టాక అప్పటి టిఆర్ఎస్, ఇప్పటి బిఆర్ఎస్ సోషల్ మీడియాపై శ్రద్ధ వహించకుండా వ్యవహరిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు, వీడియోలుచేసినవారిని అరెస్టులు కూడా చేయించింది. కానీ, ప్రభుత్వంపై వ్యాప్తిచెందే వ్యతిరేక భావజాలానికి ధీటుగా ప్రభుత్వ అనుకూలాంశాలను సోషల్ మీడియాలో వ్యాప్తి చెందించటంలో విఫలమైంది. దీనితో బిఆర్ఎస్‌పై అభిప్రాయ మార్పు మొదలై అది కాంగ్రెస్‌కు అనుకూలంగామారి ఎన్నికల్లో ఓటమి చవిచూడాల్సి వచ్చింది. మొత్తం మీద రాజకీయాలపై సోషల్‌మీడియా తీవ్రప్రభావం చూపుతోందని చెప్పవచ్చు. క్షేత్రస్థాయిలో ప్రజాభిప్రాయాలను మొదట కృత్రిమంగా మార్చుతూ ఎన్నికలు సమీపించే నాటికి అది సహజ వ్యతిరేకతగా రూపుదాల్చేలా సోషల్ మీడియా చేయగలుగుతోందని రెండు తెలుగు రాష్ట్రాల్లో మారుతున్న ప్రభుత్వాల పరిస్థితులను బట్టి అంచనా వేయవచ్చు. నేటి తీరికలేని సమాజంలో అరచేతిలో వైకుంఠంలా సోషల్ మీడియా ప్రతి ఒక్కరి చేతిలోకి రావడంతో వాస్తవ పరిస్థితులను చూడలేనిస్థితిలో ప్రజలందరూ ఉన్నారు. ఫలితంగా సోషల్ మీడియాలో భారీగా ఎలాంటి భావజాలాన్ని వ్యాప్తి చేయగలిగితే ఆ దిశగానే ప్రజాభిప్రాయం మారుతోందని చెప్పవచ్చు. ఈ క్రమంలోనే తెలంగాణలో బిఆర్ఎస్ వ్యూహాత్మకంగా అడు గులు వేస్తోందని చెప్పవచ్చు. సోషల్ మీడియా ప్రభావాన్ని గుర్తించకుండా గతంలో కేసిఆర్ చేసిన తప్పునే ప్రస్తుతం ముఖ్యమంత్రి చేస్తున్నారని భావించవచ్చు. మరి ఈ పరిస్థితులు ముఖ్యమంత్రికి ఎలాంటి ఫలితాలను ఇస్తాయో వేచి చూడాలి. ●



# ఇజ్రాయెల్ దాడుల్లో హెజ్బుల్లా చీఫ్ హసన్ నస్రల్లా హతం

## డిఫెన్స్ ఫోర్స్ ధ్రువీకరణ

**బీరుట్, సెప్టెంబరు 28:** హెజ్బుల్లా లక్ష్యంగా దాడులు కొనసాగిస్తున్న ఇజ్రాయెల్ శుక్రవారం భీకరంగా విరుచుకుపడింది. ఈ క్రమంలోపే బీరుట్‌లోని హెజ్‌బొల్లా ప్రధాన కార్యాలయంపై విధ్వంసకర బాంబులను ప్రయోగించింది. ఈ దాడుల్లో హెజ్బుల్లా చీఫ్ హసన్ నస్రల్లా మరణించినట్లు తాజాగా ఇజ్రాయెల్ డిఫెన్స్ ధ్రువీకరించింది. ఈ మేరకు తమ 'ఎక్స్' ఖాతాలో పోస్టు చేసింది. 'నస్రల్లా ఇక ఈ ప్రపంచాన్ని ఉగ్రవాదంతో భయభ్రాంతులకు గురిచేయలేడు' అని రాసుకొచ్చింది. అటు ఇజ్రాయెల్ వార్ రూమ్ దీనిపై స్పందించింది. 'ఆపరేషన్ న్యూ ఆర్డర్' మిషన్ విజయవంతమైనట్లు వెల్లడించింది. శుక్రవారం రాత్రి దక్షిణ లెబనాన్‌లోని దాహియాలోని ఇళ్ల కింద నేలమాలిగలో ఉన్న హెజ్‌బొల్లా ప్రధాన కార్యాలయంపై ఐడిఎఫ్ వైమానిక దాడులు చేసిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో నస్రల్లా ఇదే కార్యాలయంలో సమావేశం నిర్వహిస్తున్నట్లు తమకు పక్కా సమాచారం వచ్చిందని ఇజ్రాయెల్ మిలిటరీ వెల్లడించింది. ఈ దాడుల్లో భవనం పూర్తిగా ధ్వంసమైందని, ఇందులో నస్రల్లా సహా ఎవరూ బతికే అవకాశాలు లేవని ఆ తర్వాత ఐడిఎఫ్ అభిప్రాయం వ్యక్తం చేసింది. తాజాగా అతడు మృతి చెందినట్లు ధ్రువీకరించింది. ఈ దాడుల్లో ఆరుగురు మృతి చెందినట్లు లెబనాన్ ఆరోగ్య శాఖ ప్రకటించింది. హసన్ నస్రల్లా మరణ వార్తలపై హెజ్బుల్లా ఇంకా స్పందించలేదు. అయితే, శుక్రవారం రాత్రి అతడు కాంటాక్ట్‌లో లేదని హెజ్‌బొల్లా వర్గాలు వెల్లడించాయి. అలు నస్రల్లా కుమార్తె కూడా ఈ దాడుల్లో చనిపోయినట్లు ఇజ్రాయెల్ మీడియా కథనాలు వెల్లడించిన సంగతి తెలిసిందే. దక్షిణ బీరుట్‌లోని హెజ్బుల్లా స్థావరాలపై జరిపిన వైమానిక దాడుల్లో జైనబ్ నస్రల్లా మరణించినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. ఆమె మృతిని కూడా హెజ్‌బొల్లా గానీ, లెబనాన్ అధికారులు గానీ ధ్రువీకరించలేదు. శనివారం ఉదయం కూడా లెబనాన్‌లోని బెకా వ్యాలీలో ఐడిఎఫ్ వైమానిక దాడులతో విరుచుకుపడింది. ఇందులో హెజ్బుల్లా క్షిపణి యూనిట్ కమాండర్ మహమ్మద్ అలీ ఇస్మాయిల్‌ను తుదముట్టించినట్లు ఇజ్రాయెలన సైన్యం తెలిపింది. మరోవైపు, బీరుట్‌లో దాడుల నేపథ్యంలో హెజ్బుల్లా ప్రతీకార చర్యలకు దిగింది. ఇజ్రాయెల్ భూభాగాలను లక్ష్యంగా చేసుకొని రాకెట్లతో విరుచుకుపడింది.



# ఆ మూడు కుటుంబాలే నాశనం చేశాయ్..

## జమ్ముకాశ్మీర్ ప్రచారంలో ప్రధాని మోడీ

**శ్రీనగర్, సెప్టెంబరు 28:** కాంగ్రెస్, ఎ న్సీ, పిడిపి ఈమూడు కుటుంబ పార్టీలతో జమ్ము కాశ్మీర్‌ప్రజలు విసిగిపోయారని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. మూడో విడత జరిగే ఎన్నికల కోసం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధానిమోడీ అవినీతి, ఉద్యోగాల్లో వివక్షను ఈప్రాంత ప్రజలు కోరుకోవడం లేదన్నారు. ఉగ్రవాదం, వేర్పాటువాదం, రక్తపాతానికి దూరంగా ఉండాలనే జమ్ము కాశ్మీర్‌ప్రజలు కోరుకుంటున్నారని ప్రధాని అన్నారు. దేశం కోసం ప్రాణాలు త్యాగంచేసిన జవాన్ల విలువ కాంగ్రెస్‌కు తెలియదంటూ ఆ పార్టీపై తీవ్ర ఆరోపణలు చేసారు. కాంగ్రెస్ హయాంలో సరిహద్దుల్లో కాల్పులు జరిగినప్పుడల్లా ఆ పార్టీ తెల్ల జెండాలను ఎగురవేసింది. కానీ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భారత్ ఉగ్రవాదులపై ఎదురుకాల్పులకు దిగింది. 2016 సెప్టెంబరు 28 రాత్రి మెరుపుదాడులు జరిగాయి. శత్రువుల భూభాగంలోకి వెళ్లి దాడిచేసి నవభారత్‌ను నేడు ప్రపంచం అంతాచూసిందని మోడీ అన్నారు. దేశ రక్షణకోసం జవాన్లుచేసిన త్యాగం విలువ ఆ పార్టీకి తెలియదని వారిని ఎన్నటికీ దేశం గౌరవించదని నాలుగుద శాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ సైనికులకు మాయమాటలు చెప్పిందని వన్ ర్యాంక్ వన్ పెన్షన్ ఇస్తామంటూ వారికి ఆశలు కల్పించి ఇవ్వలేదని తీవ్ర ఆరోపణలు చేసారు. జమ్ముకాశ్మీర్‌లోని ఏడు జిల్లాల పరిధిలో తొలిదశకింద 24 శాసనసభ నియోజక వర్గాలకు ఎన్నికలు జరిగాయి. ఎన్నికల్లో బిజెపి విజయం సాధిస్తుందని ప్రధాని ధీమా వ్యక్తం చేసారు. ఈ విజయదశమి మనందరికీ ఎంతో ప్రత్యేకమని జమ్ముకాశ్మీర్‌లో తొలిసారిగా బిజెపి ప్రభుత్వం పూర్తి మెజార్టీతో అధికారంలోకి వస్తుందని మోడీ విశ్వాసం ప్రకటించారు.

# 300 యూనిట్ల విద్యుత్ ఉచితం

## రూ.25 లక్షల వరకూ ఉచిత వైద్యం

## 200 గజాల ఇళ్లస్థలం లేదా పక్కా ఇల్లు

## హర్యానాలో కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో



**చండీఘర్, సెప్టెంబరు 28:** హర్యానా అసెంబ్లీ ఎన్నికలకోసం కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోను విడుదలచేసింది. ఉచిత విద్యుత్, ఉచిత వైద్యం, మహిళలకు ఆర్థికసాయం, పంటలకు గిట్టుబాటు ధరలు, ఎంఎస్‌పి, కులగణన నిర్వహణ వంటి అంశాలు మేనిఫెస్టోలో ఉన్నాయి. కాంగ్రెస్ నేత భూపీందర్‌సింగ్ హూడా, రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గెహ్లోత్, హర్యానా పిసిసి అధ్యక్షుడు ఉదయ్‌భాన్‌లు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. తమ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి కుటుంబానికి 300 యూనిట్ల విద్యుత్ ఉచితంగా అందచేస్తామని, 25 లక్షలరూపాయల వరకూ ఉచిత వైద్య సౌకర్యం కల్పిస్తామని వెల్లడించింది. మద్యప్రదేశ్‌లో ప్రకటించిన లాడ్లీ బెహెన్ యోజన, మహారాష్ట్రలో నలడ్కీబెహెన్ యోజనా పథకాల తరహాలోనే హర్యానాలో కూడా మహిళలకు పథకం ప్రకటించారు. ప్రతి నెలా 18 నుంచి 60 ఏళ్ల మహిళలకు నెలసరి 2000 రూపాయలు అందచేస్తామని చెప్పారు. మేనిఫెస్టోలో గ్యాస్ సిలిండర్లను మహిళలకు 500 కే అందిస్తామనికూడా హామీ ఇచ్చింది. లోక్‌సభ ఎన్నికల తరహాలోనే కాంగ్రెస్ ఎంఎస్‌పికి చట్టబద్ధత కల్పిస్తామని, పంటలకు నష్టపరిహారం వెంటనే అందచేస్తామని వెల్లడించింది. అలాగే రైతు కమిషన్‌ను ఏర్పాటుచేస్తామని, రైతులకు డీజిల్‌పై సబ్సిడీ కూడా ఇస్తామని వివరించింది. అలాగే హర్యానాలోని నిరుపేదలకు 200గజాలస్థలం, ఇల్లు కట్టుకోలేనివారైతే వారికి రెండుగదుల పక్కా ఇల్లు అందిస్తామని వివరించింది. అలాగే ప్రభుత్వం పాలన చేపట్టిన వెంటనే రాష్ట్రంలో కులగణన చేపడతామని ప్రకటించింది. అలాగే క్రీమీలేయర్‌ను పదిలక్షలకు పెంచుతామని వెల్లడించింది. కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుద్యోగ యువతకు రెండులక్షలు ఉద్యోగాలు కల్పిస్తామని, రాష్ట్రాన్ని డ్రగ్‌రహితంగా మారుస్తామని ప్రకటించింది. అలాగే పింఛన్‌దార్లకోసం పాత పింఛన్ వ్యవస్థనే అమలు చేస్తామని, సామాజిక న్యాయం అందిస్తామని చెపుతూ పార్టీ సీనియర్ సిటిజన్లకు ఆరువేల రూపాయలు, వితంతువులు, వికలాంగులకు బుధపా పింఛన్ అందిస్తామని, దివ్యాంగ్ పెన్షన్, విధవా పెన్షన్లను కూడా అందచేస్తామని ప్రకటించింది. కురుక్షేత్రలో యూనివర్సిటీని ఏర్పాటుచేస్తామని, గురుగోవింద్‌సింగ్‌జీ పేరిట వర్సిటీ ఏర్పాటవుతుందని హామీ ఇచ్చింది. అలాగే పంజాబి భాషను గౌరవిస్తామని, మేవత్‌లో ఇందుకోసం ప్రత్యేక వర్సిటీని ఏర్పాటుచేస్తామన్నారు. కాంగ్రెస్ నాయకుడు భూపేందర్‌సింగ్ హూడా మాట్లాడుతూ కఠోరశ్రమతో మేనిఫెస్టోను రూపొందించామని రాజస్థాన్‌తోపాటు అనేక ఇతరరాష్ట్రాల్లో అమలవుతున్న పథకాలను పరిశీలనచేసి కొత్తగా రూపొందించామన్నారు. మేనిఫెస్టో ఛైర్మన్ గీతా, రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గెహ్లోత్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. 90 స్థానాలున్న హర్యానా అసెంబ్లీకి వచ్చేనెల ఐదున ఎన్నికలు జరుగుతాయి. ఓట్ల లెక్కింపు అదేనెల 8వ తేదీ జరుగుతుంది. 2019లో బిజెపి ఏకైక అతిపెద్దపార్టీగా వచ్చింది. 40 స్థానాలు గెలుచుకుంది. కాంగ్రెస్ 30 స్థానాలతో రెండో అతిపెద్దపార్టీగా నిలిచింది. మరో ప్రాంతీయ పార్టీ జన్‌నాయక్ జనతాపార్టీ పదిమందితో మూడోస్థానంలో నిలిచింది. అందువల్లనే మనోహర్‌లాల్ ఖట్టర్ ప్రభుత్వం జెజెపి మద్దతుతో ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

# మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలపై సిఇసి ప్రత్యేక సమీక్ష



**ముంబయి,సెప్టెంబరు 28:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సన్నాహకాలను ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్ శనివారం సమీక్షించారు. ముంబయికి వచ్చిన ఆయన అన్ని విభాగాల అధికారులతో సమావేశం అయ్యారు. ఎన్నికల కమిషనర్లు జ్ఞానేష్‌కుమార్, ఎస్ఎస్ సంధు, జిల్లా ఎలక్టోరల్ అధికారులు ఎస్పీలు, మున్సిపల్‌కమిషనర్లు, డివిజనల్ కమిషనర్లు పలువురు ప్రభుత్వ సీనియర్ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ ఏడాది ప్రారంభంలో లోక్‌సభ ఎన్నికల సమయంలో జరిగిన ఎన్నికల నేరాలపై విచారణ వేగవంతంచేయాలని రాష్ట్రపోలీస్‌లకు రాజీవ్‌కుమార్ ఆదేశాలు జారీ చేసారు. తర్వాత జరిగిన మీడియా సమావేశంలో ఎన్నికల తేదీలపై రాజీవ్‌కుమార్ స్పందించారు. మహారాష్ట్రలోని 288 నియోజక వర్గాల్లో 25ఎస్సీ, 29 ఎస్టీ నియోజకవర్గాలు ఉన్నట్లు చెప్పారు. ప్రస్తుత మహారాష్ట్ర అసెంబ్లీ గడువు నవంబరు 26వ తేదీతోముగుస్తున్నదని అందువల్ల ఆ తేదీకి ముందే ఎన్నికలు పూర్తికావాల్సి ఉంటుందని వివరించారు. రాష్ట్రంలో మొత్తం 9.59 కోట్లమంది ఓటర్లు ఉన్నారని, వారిలో 4.59 కోట్లమంది పురుషులు, 4.64 కోట్లమంది స్త్రీలు ఉన్నట్లు తెలిపారు. 18-19 ఏళ్లకలిగి తొలిసారి ఓటింగ్ హక్కు పొందినవారి సంఖ్య ప్రోత్సాహకరంగా ఉందని సుమారు 19.48 లక్షలమందివరకూ ఉంటారని చెప్పారు. నవంబరు 26వ తేదీతో అసెంబ్లీ గడువు ముగియనుందని ఈసీ వివరించిన నేపథ్యంలో అక్టోబరులో ఎన్నికలు ఉంటాయని రెండు విడతల్లో ఎన్నికలు జరిగే అవకాశం ఉందని మహారాష్ట్రలోని రాజకీయ పార్టీల నాయకులు చెపుతున్నారు.

# ముంబయికి మరోసారి ఉగ్రముప్పు

## నగర వ్యాప్తంగా ముందస్తు జాగ్రత్తలు

**ముంబయి, సెప్టెంబరు 28:** దేశ ఆర్థిక రాజధాని ముంబయిలో భయానక పరిస్థితులు నెలకొన్నాయి. ముంబయి మహానగరానికి మరోసారి ఉగ్రముప్పు పొంచి ఉందని కేంద్ర నిఘా వర్గాలు హెచ్చరించాయి. దీనితో అప్రమత్తమైన నగర పోలీసులు ముంబై వ్యాప్తంగాభద్రతను కట్టుదిట్టంచేసారు. ఎక్కడికక్కడ తనిఖీలుచేపట్టారు. రద్దీప్రాంతాలతోపాటు మతపరమైన ప్రాంతాల్లోసైతం పోలీసులు భారీగా మొహరించారు. ఆయా ప్రాంతాల్లో మాక్‌డ్రిల్స్‌కూడా నిర్వహించారు. నగరంలోని డిసిపిలు కూడా తమ తమ జోన్లలో భద్రతా ఏర్పాట్లపై అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ ఆదేశాలు జారీ చేసారు. ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలు జరుగుతున్నట్లు గుర్తిస్తే ముందు జాగ్రత్త చర్యగా వెంటనే పోలీసులకు సమాచారం అందచేయాలని సూచించారు. అయితే పండుగల సీజన్ నేపథ్యంలో నగరంలో భద్రతను కట్టుదిట్టంచేసినట్లు అధికారులు తెలిపారు.



ఈ నెల 10 రోజుల పాటు గణేశ్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకున్న ముంబయి వాసులు ఇపుడు దుర్గాపూజ, దసరా, దీపావళి పండుగలకు సిద్ధం అవుతున్నారు. నవంబరులో మహారాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు జరిగే అవకాశం ఉండటంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తగా భద్రతను కట్టుదిట్టం చేసినట్లు పోలీసు ఉన్నతాధికారులు వివరించారు.



# ఐఎన్ఎస్ అధ్యక్షుడుగా శ్రేయామ్స్ కుమార్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 28:** ది ఇండియన్ న్యూస్ పేపర్ సొసైటీ అధ్యక్షుడుగా ఎంవి శ్రేయామ్స్ కుమార్ ఎన్నికయ్యారు. ఆయన మాతృభూమి దినపత్రికకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. న్యూఢిల్లీలోని ఐఎన్ఎస్ భవనంలో 85వ వార్షిక సమావేశం విడియోకాన్ఫరెన్స్‌ద్వారా జరిగింది. ఈ సమావేశంలో 2024-25 సంవత్సరానికి అధ్యక్షుడుగా ఎంవి శ్రేయామ్స్‌కుమార్‌ను ఎన్నుకున్నారు. డిప్యూటీ అధ్యక్షుడుగా వివేక్ గుప్తా, ఉపాధ్యక్షుడుగా లోక్‌మత్ ప్రతినిధి కరణ్ రాజేంద్ర దర్దా, అమర్ ఉజాలానుంచి తన్మయ్ మహశ్వరి కోశాధికారిగాను, మేరీపాల్ ప్రధాన కార్యదర్శిగాను ఎన్నికైనట్లు ఇండియన్ న్యూస్ పేపర్ సొసైటీ తెలిపింది. ఇక తెలుగు పత్రికల పరంగా సాక్షి నుంచి కెఆర్‌పి రెడ్డి, ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ నుంచి వివేక్ గోయెంకా, టెలిగ్రాఫ్ నుంచి అతిదేవ్ సర్కార్, దైనిక్ జాగరణ్‌నుంచి మహేంద్రమోహన్‌గుప్తా, ఈనాడు నుంచి ఐ. వెంకట్, మళయాల మనోరమ నుంచి జయంత్ మెమెన్ మాథ్యూలు కార్యవర్గంలో సభ్యులుగా ఎంపికయ్యారు.

# నేరం రుజువయితే మాజీ ప్రిన్సిపాల్‌కు ఉరిశిక్షే

## బెయిల్ నిరాకరించిన సిబిఐ కోర్టు జడ్జి

**కోల్‌కత్తా, సెప్టెంబరు 28:** ఆర్జీకర్ మెడికల్ కళాశాలప్రిన్సిపల్‌పై సిబిఐ నమోదు చేసిన కేసులు విచారణ చేస్తున్న సిబిఐ ప్రత్యేక కోర్టు మాజీ ప్రిన్సిపాల్ సందీప్‌ఘోష్‌కు బెయిల్ నిరాకరించింది. ఆయనపై నమోదయిన అభియోగాలు తీవ్రస్థాయిలో ఉన్నాయని, నేరాలు రుజువయితే ఆయనకు మరణశిక్ష కూడా పడుతుందని న్యాయమూర్తి వ్యాఖ్యలుచేయడంతో ఈకేసు సంచలనంగా మారింది. సిబిఐ ఘోష్‌తోపాటు టాలా పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఒను కూడా అరెస్టుచేసింది. సాక్ష్యాలను తారుమారు చేయడం, ఎఫ్ఐఆర్‌నమోదుచేయడంలో జాప్యం వంటివి చోటుచేసుకున్నాయని, ట్రైనీడాక్టర్ సాక్షాత్తూ ఆసుపత్రిలోనే అత్యాచారానికి గురయి ఆ తర్వాత హత్యకు గురయినా కళాశాల యాజమాన్యం సవ్యరీతిలో కేసును చేపట్టలేదని సిబిఐ చేసిన ఆరోపణలతో కోర్టు ఏకీభవించింది. ఈనెల 25వ తేదీ జారీచేసిన ఈ ఉత్తర్వుల్లో కేసు డైయిరీని పరిశీలిస్తే కేంద్ర దర్యాప్తుసంస్థ చేపట్టిన విచారణ వేగవంతంగానే ఉన్నట్లు విశ్వసించింది. అదనపు చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఎస్ దే గోష్‌కు బెయిల్ నిరాకరించారు. ఈకేసు అత్యంత అరుదైన కేసు అని ఆరోపణలు రుజువయితే నిందితుడికి మరణశిక్ష ఒక్కటే పడుతుందని ఆయన అన్నారు. కోర్టు ఆయనకు



బెయిల్‌మంజూరుచేస్తే న్యాయాన్ని పక్కన పెట్టినట్లే అవుతుందని వానయఖ్యానించారు. మరికొందరితోకలిసి నేరానికి పాల్పడితే ప్రధాన నిందితుడితోపాటు నేరం జరిగిన ప్రాంతంలో ఇతరులు కూడా ఉండాల్సిన అవసరం లేదని చెప్పారు. కోర్టు అభిజిత్ మోండల్‌కు కూడా బెయిల్ నిరాకరించింది. సిబిఐ అభ్యర్థనమేరకు మోండల్‌ను, ఘోష్‌ను ఈనెల 30వ తేదీవరకూ జ్యుడిషియల్ కస్టడీకి అనుమతించింది. ఘోష్‌ను తప్పుడు కేసుల్లో ఇరికించారని ఆయన తరపు న్యాయవాది వ్యాఖ్యలుచేసారు. ఈ నేరం చేసారనడానికి ఆయనపై ఎలాంటి ఆధారాలను సేకరించలేకపోయారని, సాక్ష్యాలు తారుమారు చేసేందుకు కుట్రలు చేసారని కల్లబొల్లి ఆరోపణలు సిబిఐ చేస్తోందని వాదించారు.



# కేంద్ర ఆర్థికమంత్రిపై కేసు నమోదు చేయాలి: గజానన హెగ్డే

**బెంగళూరు, సెప్టెంబర్ 28:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌పై కేసు నమోదుకు చట్టసభ ప్రతినిధుల న్యాయస్థానం బెంగుళూరు తిలక్ నగర్ పోలీసులకు ఉత్తర్వులు జారీ చేసింది. బిజెపికి నిధులు వచ్చేందుకు ఎన్నికల బాండ్ల పేరుతో పలువురు పారిశ్రామికవేత్తలను నిర్మలా సీతారామన్ బెదిరించారని జనాధికార సంఘర్ష పరిషత్తుకు చెందిన ఆదర్శ్ అయ్యర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు దాఖలు చేయటానికి వెళ్లగా, పోలీసులు ఫిర్యాదును తిరస్కరించటంతో ఆయన న్యాయస్థానానికి మొర పెట్టుకున్నారు. విచారణ తర్వాత న్యాయమూర్తి సంతోశ్ గజానన హెగ్డే ఈ కేసుపై ఎఫ్ఐఆర్ నమోదు చేయమని పోలీసులను ఆదేశించారు. అక్టోబర్ 10కి తదుపరి విచారణ వాయిదా వేసినట్లు తెలిపారు.

# కుల్గాంలో ఎన్‌కౌంటర్ ,ఇద్దరు మిలిటెంట్లు హతం

## నలుగురుసైనికులు, అదనపు ఎస్పీకి తీవ్రగాయాలు



**శ్రీనగర్, సెప్టెంబరు 28:** జమ్ముకాశ్మీర్‌లోని కుల్గాం జిల్లాలో భద్రతా దళాలకు మిలిటెంట్లకు మధ్య జరిగిన కాల్పుల్లో ఇద్దరు మిలిటెంట్లు హతమయ్యారు. తొలుత కాల్పులు ప్రారంభించిన వెంటనే నలుగురు సైనికులు, ఒక పోలీస్ అదికారికి తీవ్ర గాయాలయ్యాయని వారిని వెంటనే ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. తెల్లవారుతుండగానే అడిగమ్ దేవ్‌సర్‌కుల్గామ్ ప్రాంతంలో కాల్పులు ప్రారంభించారు. భద్రతా దళాలు ఈప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టారు. ఉగ్రమూకల కదలికలను గుర్తించాయి. దీనితో వెంటనే కాలునపలుప్రారంభించారు. గాలింపు కాస్తా తర్వాత ఎదురుకాల్పులకు దారితీసింది. సమీపంలో నక్కి ఉన్న ఉగ్రవాదులు వెంటనే కాల్పులుజరిపారు. విచక్షణారహితంగా కాల్పులు జరపడంతో నలుగురు ఆర్మీ సిబ్బంది, పోలీస్ అదనపు ఎస్పీలు గాయపడ్డారు. ఈ కాల్పుల్లో ఇద్దరు మిలిటెంట్లు హతమయ్యారు. ఇద్దరూ కూడా స్థానికులేనని పోలీసులు గుర్తించారు. అవంతిపోరా ప్రాంతంలో పోలీసులు ఆరుగురు అనుమానిత మిలిటెంట్లను అరెస్టుచేయడంతో ఉగ్రవాదులు నక్కి ఉన్నట్లు గుర్తించారు. వారినుంచి అదునాతన పేలుడు సామగ్రి, ఆయుధాలు, ఆయుధ సామగ్రిని స్వాధీనంచేసుకున్నారు. అలాగే మిలిటెంట్ సాహిత్యం కూడా వారినుంచి రాబట్టారు. పాకిస్తాన్‌లోని జైషే ముహ్మద్ సంస్థనుంచి వారికి స్పష్టమైన ఆదేశాలు అందినట్లు మిలిటెంట్లు వెల్లడించారు. స్థానిక యువతకు శిక్షణ ఇచ్చి మనదేశంపైనే దాడులకు పురిగొలుపుతున్నట్లు గుర్తించారు. త్రాల్‌లోని పోలీస్ స్టేషన్‌లో ఈ ఏడుగురిపైనా కేసునమోదు చేసారు. అలాగే ఉగ్రవాదులకు కొంత నగదును కూడా పంపిణీచేసినట్లు తేలింది. ఇప్పటివరకూ ఆరుగురిని అరెస్టుచేసారు. భారీ ఎత్తున ఆయుధాలు ఆయుధ సామగ్రితోపాటు అధునాతన ఐఇడిలు, రిమోట్లు, 30 డిటొనేటర్లు, 17 బ్యాటరీలు 20వేల నగదును కూడా రికవరీ చేసారు.

# భద్రతామండలిలో భారత్ సభ్యత్వ డిమాండ్‌కు పెరుగుతున్న మద్దతు

## తాజాగా భూటాన్, పోర్చుగీస్ ప్రధానుల మద్దతు

**న్యూయార్క్, సెప్టెంబరు 28:** ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వతసభ్యత్వం కల్పించాలన్న డిమాండ్‌కు ప్రపంచ దేశాలనుంచి మద్దతు పెరుగుతోంది. సంస్కరణలు రావాలని ప్రవేశపెట్టిన ప్రతిపాదనకు కూడా ప్రపంచదేశాలు మద్దతిచ్చాయి. ఇప్పటికే అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ దేశాలు భద్రతా మండలిలోసభ్యత్వాన్ని సమిర్థించాయి. ఇపుడు కొత్తగా భూటాన్ ప్రధాని త్సే రింగ్ తోబ్గే, పోర్చుగీస్ ప్రధానమంత్రి లూయిస్ మోంటెనెగ్రోలు కూడా మద్దతు ప్రకటించారు. ప్రస్తుతం సమితి భద్రతా మండలిలో కేవలం అమెరికా, బ్రిటన్, చైనా, ఫ్రాన్స్, రష్యా దేశాలుమాత్రమే శాశ్వతసభ్యదేశాలుగా ఉన్నాయి.



వీటికి మాత్రమే ఏ తీర్మానంపైన అయినా వీటో చేసి వీగిపోయేటట్లు చేసే అధికారాలుం టాయి. ఏళ్లతరబడి ఇప్పటికీ భారత్ వివిధ అంతర్జాతీయ వేదికలపై శాశ్వత సభ్యత్వం కల్పించాలని డిమాండ్‌చేస్తూ వచ్చింది. అయితే చైనా ఇందుకు మొదటినుంచి మోకాలొడ్డుతూ వస్తోంది. ఐక్యరాజ్యసమితిలో సమగ్ర సంస్కరణలు రావాలని ప్రస్తుతపరిస్థితులకు అనుగుణంగా సంస్కరణలు అతనయవసపరమని భూటాన్‌ప్రధాని త్సే రింగ్ తోబ్గే అన్నారు. ప్రస్తుత మండలి గతకాలం నాటి అవశేషాలుమాత్రమేనని స్పష్టం చేసారు. దక్షిణాదిప్రపంచం ఇపుడు ఎంతో ఆర్థికవృద్ధితో ఉందని అందుకు అనుగుణంగా భారత్‌కు శాశ్వతసభ్యత్వం అత్యవసరమని వెల్లడించారు. గ్లోబల్ సౌత్ అంటే ఆర్థికంగా అభివృద్ధిచెందుతున్న దేశాలు, పేదరికం, ఆకలిమంటలు ఎక్కువ ఉన్న దేశాలను మండలి గ్లోబల్ సౌత్‌గా చూస్తోంది. ఉత్తరాది దేశాలకంటే ఈ దేశాల్లో ఆర్థికవృద్ధి తక్కువ అన్న నినాదానికి భారత్ చెక్‌పెట్టింది. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థ ఉన్న దేశంగా మారుతున్న సంగతి తెలిసిందే. తక్కువ ఆర్థికవృద్ధిచెందిన దేశాల కేటగిరీలో ఉన్న దేశాలకు భారత్ చేయూతనిస్తోందని ఆయన అన్నారు. అందువల్లనే భారత్‌కు విధిగా భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం భద్రతామండలి కూడిక కాలం చెల్లిందని, పోర్చుగీసు ప్రధాని లూయిస్ మోంటెనెగ్రో అన్నారు. మండలిలో సంస్కరణలు అవశ్యమని తాము భావిస్తున్నామన్నారు. కొన్ని దేశాల ప్రాతినిధ్యమే లేదని విధిగా వాటికిసైతం కల్పించాలని కోరారు. బ్రెజిల్, భారత్ లాంటి దేశాలకు కూడా యుఎన్ఎస్‌సిలో శాశ్వత సభ్యత్వం కల్పించాలని సూచించారు. విచక్షణారహితంగా వీటో అధికారాలు వినియోగించడానికి భవిష్యత్తులో తావీయకూడదని ఆయన అభిప్రాయపడ్డారు. దీనివల్ల సమితి సభ్యదేశాల్లో వివాదాలకు తెరతీసినట్లవుతున్నదని ఆయన అన్నారు.

# లెబనాన్ జనం బీరుట్‌ను విడిచివెళ్లాల్సిందే

## ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ హెచ్చరిక



**బీరుట్, సెప్టెంబరు 28:** హెజుబల్లాపై ఇజ్రాయెల్ దాడుల పరంపర కొనసాగుతుంది. ఈ తరుణంలో బీరుట్‌లోని దాహియాతోపాటు పొరురు ప్రాంత ప్రజలు తమ ఇళ్లను వదిలివెళ్లాలని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ హెచ్చరించింది. ఈ మేరకు ఎక్స్‌లో ఓ విడియోని పోస్ట్ చేశారు. 'మా యుద్ధం హెజ్‌బొల్లాతో కానీ.. లెబనాన్ ప్రజలతో కాదు. ఇజ్రాయెల్ పౌరులు లక్ష్యంగా హెజ్‌బొల్లా దాదాపు 1,50,000 రాకెట్లు లెబనాన్‌లో ఉంచింది. వాటిల్లో కొన్ని వ్యూహాత్మకంగా పౌరులు నివసించే ప్రాంతాల్లో ఉంచింది. మేము ఆ ప్రాంతాలను నిర్వీర్యం చేయాలని నిర్ణయించుకున్నాం. కాబట్టి ప్రజలు తక్షణమే ఆ ప్రాంతాలను విడిచివెళ్లండి' అని ఐడిఎఫ్ పేర్కొంది. ఇక, ఉత్తర ఇజ్రాయెల్‌లోని పౌరులను హెజ్‌బొల్లా లక్ష్యంగా చేసుకున్నట్లు ఐడిఎఫ్ అధికారి పేర్కొన్నారు. లెబనాన్ నుంచి ప్రయోగించిన రాకెట్‌తో ఆ ప్రాంతం మొత్తం ధ్వంసమైనట్లు వెల్లడించారు. తమ పౌరులను లక్ష్యంగా చేసుకున్న హెజ్‌బొల్లా నుంచి తమ దేశ ప్రజలతోపాటు గాలి, సముద్రాన్ని రక్షించుకుంటామన్నారు. ఇదిలా ఉండగా.. లెబనాన్ రాజధాని బీరుట్‌పై ఇజ్రాయెల్ శుక్రవారం విరుచుకుపడింది. ఈ దాడిలో 300 మంది మృతి చెందినట్లు అక్కడి మీడియా తెలిపింది. ఈ దాడుల్లో హెజ్‌బొల్లా అధిపతి హసన్ నస్రల్లా కూడా మృతి చెందినట్లు సమాచారం. అయితే ఈ విషయాన్ని హెజ్‌బొల్లా వర్గాలు ధ్రువీకరించలేదు.

# ఒకే ఇంట్లో తండ్రి నలుగురు కుమార్తెల అనుమానాస్పద మృతి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 28:** ఒకే ఇంట్లో నలుగురు కుమార్తెలతో సహా తండ్రి హతుడయి కనిపించడం పోలీసులను విస్మయానికి గురిచేసింది. ఆ వ్యక్తి తన కుమార్తెలను హత్య చేసి ఆ తర్వాత విషం సేవించి ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. నలుగురి మరణంపై కేసులునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. దేశ రాజధాని ఢిల్లీలోని రంగ్‌పురి ప్రాంతంలోని అద్దె ఇంట్లో నివసిస్తున్న ఒక వ్యక్తి ఆతడి నలుగురు కుమార్తెలు సెప్టెంబరు 24నుంచి బయటకు రాలేదు. తలుపులు మూసి ఉన్న ఇంటి నుంచి దుర్వాసన రావడాన్ని భవన యజమాని ముందురోజు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. ఇంటివద్దకు చేరుకున్న పోలీసులు ఫైర్ సిబ్బంది సాయంతో తలుపులు తెరిచి లోనికి వెళ్లారు. కార్పెంటర్‌గా పనిచేసే 46 ఏళ్ల హీరాలాల్‌శర్మ ఒక గదిలో ఆతడి కుమార్తెలయిన 26 ఏళ్ల నీతు, 24 ఏళ్ల నిక్కీ, 23 ఏళ్ల నీ2రూ 20 ఏళ్ల నిధి మరో గదిలో మరణించి ఉండటాన్ని చూసారు. కుమార్తెల నడుము మెడకు ఎర్రటి దారం కట్టి ఉన్నట్లు గమనించారు. అంతేకాకుండా గదిలో మూడు ప్యాకెట్ల విషం, ఐదు గ్లాసులు, అనుమానాస్పద ద్రవంతో కూడిన చెంచా ఆ ఇంట్లో కనిపించాయని పోలీసులు తెలిపారు. ఈ నేపథ్యంలో తండ్రి మొదట ఆడపిల్లలకు విషం ఇచ్చి చంపి ఆ తర్వాత విషం సేవించి ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని అనుమానిస్తున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఏడాది కిందటే కేన్సర్‌తో భార్య చనిపోవడంతో హీరాలాల్ అప్పటినుంచి కుటుంబాన్ని సరిగ్గా పట్టించుకోవడం లేదని పొరుగువారు పోలీసులకు తెలిపారు. అనారోగ్యంతో ఉన్న కుమార్తెలకు చికిత్సకోసం ఆసుపత్రుల చుట్టూ ఆతడు తిరిగినట్లు బంధువులు చెప్పారు. ఈ నేపథ్యంలో నలుగురి మరణాలకు కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



# జాషువా సాహిత్య స్వర్ణోత్సవ సభ




**ప్రభాతవార్త నరసాపురం :** కవి జాషువా సంపూర్ణమైన పద్య కవిని ఆయన జీవితం వడగాలుపు అయితే ఆయన కవిత్వం వెన్నెల వంటిదని జాషువా స్మరిస్తే పద్యం తరిస్తుందని ప్రముఖ కవులు రచయిత అవధాని అయిన రసరాజు బులుసు అపర్ణ అన్నారు. శనివారం సాయంత్రం సూర్య డిగ్రీ కళాశాలలో జరిగిన జాషువా జయంతి సమితి ఆధ్వర్యంలోని జాషువా సాహిత్య సభలో వారు మాట్లాడారు. సమితి అధ్యక్షులు జీవీకే రామారావు అధ్యక్షత వహించారు. మున్సిపల్ చైర్మన్ బర్రె శ్రీ వెంకటరమణ జ్యోతి ప్రజ్వలన చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే నాయకర్ మాట్లాడుతూ విద్యార్థులు జాషువాను బాగా చదవాలన్నారు. ఆయన కవిత్వాన్ని ఎంత బాగా చదివితే అంత ఉన్నత స్థానానికి చేరుకోగలుగుతారన్నారు. జాషువా పద్యాలను అపర్ణ ఎంతో బాగా వివరించారు. జాషువాని చూసిన భాగ్యం తనకు దక్కిందని ఆయనపై పద్యం రాసి తన బాల్యంలో జాషువా నుండి ప్రశంసందుకున్నాని రసరాజు తెలిపారు. తెలుగు పండిట్ టి కృష్ణవేణి మాస్టర్ను ఘనంగా సత్కరించారు . కళాశాల కరస్పాండెంట్ ఘంటసాల బ్రహ్మాజీ దేవ రంజిత్ కటకంశెట్టి నారాయణరావు పద్మజ మహిళా కళాశాల లెక్చరర్ నీరజ వనజ తదితరులు పాల్గొన్నారు. జాషువా చిత్రపటానికి ఎమ్మెల్యే నాయకర్ పూలమాలతో అలంకరించారు. స్కూల్ యాజమాన్యం సమిత అధ్యక్షులు జీవీకే రామారావును ఘనంగా సత్కరించారు. పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు.






# పశ్చిమగోదావరి,ఏలూరు వార్త



# కలెక్టరేట్ లోని వివిధ విభాగాల తనిఖీ

**- ప్రభుత్వ కార్యాలయాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి..**

**- కలెక్టరేట్ లోని సెక్షన్ల ను, కలెక్టరేట్ ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచాలి...**





**ఏలూరు, సెప్టెంబరు, 28 ప్రభాతవార్త :**

కలెక్టరేట్ లోని వివిధ సెక్షన్ల ను, ప్రభుత్వ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ సమయంలో కలెక్టరేట్ ఉద్యోగుల విధులకు సంబంధించిన అంశాలను ఆయా సెక్షన్ల వారీగా అడిగి తెలుసుకున్నారు. పక్కాగా రికార్డులను నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్టాబ్లిస్మెంట్, ల్యాండ్ అండ్ రెవిన్యూ, ప్రోటోకాల్ ఎన్నికలు, కో-ఆర్డినేషన్, తదితర విభాగాలను పరిశీలించారు. ఆయా సెక్షన్ల పరిశీలన సమయంలో అక్కడవున్న ఉద్యోగులను సమస్యలు ఏమైన ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు . రికార్డ్ రూమ్స్ ను పరిశీలించి ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా రికార్డు రూంను నిర్వహించాలన్నారు. మంచినీటి సరఫరా, వాష్ రూం ల నిర్వహణ తీరును ఆరా తీశారు. కలెక్టరేట్ ప్రాంగణంలోని డ్వామా ఆఫీస్ పక్కన ఉన్న సత్య సాయి వాటర్ ప్లాంట్ ను పరిశీలించి ఇందుకు సంబంధించిన మరమ్మత్తులను వెంటనే చేపట్టాలని ఆదేశించారు. కలెక్టరేట్ ఎవో రూమ్ ఎదురుగా ఉన్న వాటర్ ఫిల్టర్ ని కూడ వెంటనే మరమ్మత్తు చేయించి అందుబాటులో ఉంచాలన్నారు. కలెక్టరేట్లో ఉన్న క్యాంటీన్ ను ఆమె పరిశీలించారు. కలెక్టరేట్ , కలెక్టరేట్ ప్రాంగణంలోవున్న అన్ని ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలాగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ వెంట జిల్లా రెవిన్యూ అధికారి డి. పుష్పమణి, ఆర్డీవో ఎన్ఎస్ కె. ఖాజావలి, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, డిసివో శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఏవో నాంచారయ్య, మున్సిపల్ కమీషనరు ఎన్. భానూప్రతాప్, తదితరులు ఉన్నారు.



# సొంత ఇంటి కలను నెరవేర్చుకోండి కలెక్టర్ నాగరాణి

**భీమవరం సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :**

ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో గృహాలు నిర్మించుకుని సొంత ఇంటి కలను నెరవేర్చుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు."మన ఇళ్లు-మన గౌరవం" కార్యక్రమంలో భాగంగా భీమవరం పట్టణంలోని విస్సకొడేరు లేఅవుట్ లో గృహ నిర్మాణ లబ్ధిదారులకు అవగాహన సదస్సు శనివారం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతగా భావిస్తున్న నేపథ్యంలో "గృహ నిర్మాణ లబ్ధిదారులకు అధికారులు అవగాహన కల్పించారు". సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ గృహ నిర్మాణ పథకాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధిదారులు గృహాలు నిర్మించుకోవాలని తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం 2,558 ఇళ్లు రూఫ్, లెంటిల్ స్థాయిలో ఉన్నాయని డిసెంబర్ 2024 చివరి నాటికి లబ్ధిదారులు పూర్తి చేయాలన్నారు. అలాగే వివిధ దశలలో ఉన్న 18,097 ఇళ్లను మార్చి 2025 నాటికి పూర్తి చేయాలన్నారు. తదుపరి కేంద్రం నుంచి వచ్చే నిధులు ఆగిపోతాయన్నారు. మార్చి 2025 తరువాత యూనిట్ ధర పెంచటం కానీ, బిల్లులు చెల్లించటం వంటివి కేంద్రం నుంచి నిలిచిపోతాయన్నారు. నిర్మాణములో ఉన్న ప్రతి ఇంటికి లబ్ధిదారుల అవసరము మేరకు స్వయం సహాయక సంఘాల ద్వారా అదనపు రుణం మంజూరు చేసి, ఇంటి నిర్మాణం త్వరగా పూర్తి చేసుకోవడానికి సహకారము అందిస్తామన్నారు.




లబ్ధిదారులకు మంజూరైన ప్రతి ఇంటిని మార్చి 2025 లోపుగా పూర్తి చేసుకోవాలని కోరారు. ప్రతి మండలానికి ఒక ప్రత్యేక అధికారిని, అలానే ప్రతి లేఅవుట్ నకు ఒక లేఅవుట్ ప్రత్యేక అధికారిని, ప్రతి సచివాలయమునకు ఒక సచివాలయ ప్రత్యేక అధికారిని ఏర్పాటు చేశామన్నారు. ప్రతి ఒక్కరికి సొంత ఇల్లు అనేది ఒక కల అని, ఇంతవరకు నిర్మాణాన్ని ప్రారంభించనీ వారు మార్చి లోపు పూర్తి చేసుకుంటే ప్రయోజనం ఉంటుందని, లేనిపక్షంలో నిధులు మంజూరు నిలుపుదల చేస్తారని తెలిపారు. ఏప్రిల్ నుండి హౌసింగ్ 2.0 ప్రారంభమవుతుందన్నారు.

# ఆ యుద్ధానికి 25 సంవత్సరాలు

## అంబేద్కర్ ఆలోచన వేదిక ఆధ్వర్యంలో

## గుర్రం జాషువా జర్నలిస్ట్ బాబురావు సంస్మరణ సభ





**ప్రభాతవార్త నరసాపురం :**

జాషువా కవిత్వం హృదయాన్ని కదిలిస్తుందని ఆయన పద్యంలో ప్రకృతి కళ మానవత్వం ప్రస్ఫుటంగా కనబడతాయని తెలుగు భాషా సేవకురాలు టి కృష్ణవేణి అన్నారు. అంబేద్కర్ ఆలోచన వేదిక ఆధ్వర్యంలో సన్ షైన్ స్కూల్లో శనివారం ఉదయం జరిగిన సభలో ఆమె మాట్లాడారు. స్కూల్ కరస్పాండెంట్ ఎం జయ ప్రసాద్ మాట్లాడుతూ జాషువా ఖండకావ్యాలు పేద వెనుకబడిన వర్గాల్లో చిత్కారాలకు గురైన వారిపై ఆయన కలం పదునుగా నడిచింది అన్నారు. జాషువా తన కవిత్వాన్ని సమాజ అభ్యున్నతి వైపు నడిపించారన్నారు. కుల మతాలను కాదని కలాన్ని కదిలించారని తెలిపారు. పాత్రికేయులు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఇజ్రాయిల్ ఎన్ మారుతీ రావు లను ఘనంగా సత్కరించారు. జర్నలిస్టుగా సబ్ ఎడిటర్ గా కవిగా రచయితగా నర్సాపురం నుండి వెళ్లి ఎదిగిన ఎమ్మెస్ బాబురావు రచనలు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. రాజీలేని ఆయన రచనలు చైతన్యవంతంగా ముందుకు సాగాయని తెలిపారు. వేదిక అధ్యక్షులు సుధీర్ మోహన్ రౌతుల రామ్మోహన్ తెలుగు మాస్టారు నాగభూషణం తదితరులు మాట్లాడారు. విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

# తణుకు మున్సిపాలిటీ ఆర్థిక వనరులను విచ్ఛిన్నం చేశారు

## - మాజీమంత్రి కారుమూరిపై ఎమ్మెల్యే ఆరిమిల్లి ధ్వజం

**తణుకు ( ప్రభాత వార్త):**

తణుకు మున్సిపాలిటీ ఆర్థిక వనరులను విచ్ఛిన్నం చేసి సిబ్బందిని సైతం సొంత పనులకు వాడుకున్నారని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ధ్వజమెత్తారు. ఈ మేరకు ఆదివారం ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంకా మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వ హయాంలో తణుకు మున్సిపాలిటీను భ్రష్టు పట్టించారన్నారు. మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు తణుకు మునిసిపాలిటీను తన జేబు సంస్థగా వాడుకున్నారు. కౌన్సిల్ లేని సమయంలో మున్సిపాలిటీపై బాధ్యత లేకుండా వ్యవహరించారు. ఐదేళ్ల కాలంలో డ్రైనేజీల్లో కనీసం తట్ట మట్టి కూడా తీయలేదు. మున్సిపల్ సిబ్బంది 11 మందిని ఐదేళ్లపాటు తన సొంత అవసరాలకు మాజీ మంత్రి కారుమూరి వాడుకున్నారు. తన ఇంట్లో పనుల కోసం



మున్సిపల్ వర్కర్లు, కింది స్థాయి సిబ్బందిని ఇబ్బంది పెడుతూ వినియోగించుకున్నారు. వారికి ఒక్కొక్కరు రూ. 18000 నుంచి రూ. 21000 వరకు మున్సిపాలిటీ నుంచి జీతాలు పొందారు. మొత్తం అయిదేళ్ళ కాలంలో తణుకు మున్సిపాలిటీ నుంచి రూ. 1.18 కోట్లు మాజీ మంత్రి కారుమూరి ఇంట్లో పనిచేసే సిబ్బందికి చెల్లించారు. ఎవరు తనను ప్రశ్నించారనే అధికార మదంతో ఐదేళ్లపాటు మాజీ మంత్రి కారుమూరి వ్యవహరించారు. మాజీ మంత్రి కారుమూరి వద్ద పిఏగా పనిచేసిన ఒక వ్యక్తితో పాటు మరో అటెండర్ ఇంజనీరింగ్ సెక్షన్ లో ఐదేళ్లపాటు జీతం తీసుకున్నారు. తణుకు నియోజకవర్గం ప్రజలకు మాజీ మంత్రి కారుమూరి క్షమాపణలు చెప్పాలనీ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కౌన్సిల్లో వైసిపి ఆందోళన - చైర్ పర్సన్ పోడియం ముందు బైఠాయింపు

**ప్రభాతవార్త నరసాపురం :**

నరసాపురం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం తీవ్ర అరుపులు కేకలు ఆవేశం బైఠాయింపులతో సాగింది . శనివారం మధ్యాహ్నం జరిగిన సాధారణ సమావేశానికి చైర్ పర్సన్ శ్రీ వెంకటరమణ అధ్యక్షత వహించారు. అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవం సమయంలో మున్సిపల్ చైర్ పర్సన్ వైస్ చైర్ పర్సన్ తదితరు వైసీపీ నాయకుల ఫ్లెక్సీలను చించి వేయడం పట్ల వైసిపి కౌన్సిలర్లు తీవ్ర ఆందోళన జరిపారు. పోడియం ముందు బయట నుంచి బాధ్యులపై కమిషనర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై కమీషనర్



అంజయ్య వివరణ ఇస్తూ బాధ్యులను తెలుసుకునేందుకు కృషి చేస్తామన్నారు. ఈ వ్యవహారంలో ఆనాడు కమిషనర్ మీద అధికార పార్టీ వారు తీవ్ర స్థాయిలో ధ్వజం ఎత్తిన విషయం తెలిసిందే. ఇప్పుడు కౌన్సిల్లో మళ్ళీ కమిషనర్ కే ఈ సమస్య వచ్చి పడింది.

# వసతి గృహ వసతులను తనిఖీ చేసిన న్యాయమూర్తులు

**ప్రభాతవార్త నరసాపురం :**


ఉన్నత రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు నర్సాపురం మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు 10 వ అధనపు జిల్లా న్యాయ మూర్తి పి. విజయ దుర్గ ఈ రోజు సాయంత్రం వలందర రేవు దగ్గర ఉన్న హోలండ్ వార్ఫ్ బాలికల వసతి గృహం పరిశీలించారు. అనంతరం స్థానిక ఎన్. టీ.ఆర్ కాలనీ లోని బి. సి మరియు ఎస్. సి బాలికల వసతి గృహాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశించిన వివరాలను వసతి గృహాల వార్డెన్ నుంచి, బాలికల ను అడిగి తెలుసుకున్నారు.





వసతి గృహాల గదులు, వంటశాల, మరుగుదొడ్లు, మంచి నీటి సదుపాయం, మెడికల్, తదితర అంశాలు స్వయంగా పరిశీలించి తీసుకున్న వివరాలను ఉన్నత న్యాయస్థానాల కు పంపనున్నట్లు న్యాయమూర్తి పి. విజయ దుర్గ అన్నారు. సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో సరైన వసతులు లేకపోవడం, బాత్రూం లు అపరిశుభ్రంగా ఉండడం, కనీసం కిటికీలకు దోమలు రాకుండా మెష్ లు లేకపోవడం , డ్రైనేజ్ వ్యవస్థ లేకపోవడం వల్ల నిస్సహాయతను వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో అధనపు సివిల్ జడ్జి కె. శ్రీనివాస్, డి.ఎస్.పి మురళి కృష్ణ, నర్సాపురం పట్టణ సర్కిల్ ఇనస్పెక్టర్ బి. యాదగిరి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు చేగొండి బాలాజీ, లీగల్ సర్వీసెస్ సభ్యులు చల్లా దానయ్య నాయుడు, యర్రంశెట్టి దేవేంద్ర ఫణికర్, కె. కరుణ కుమార్ పాల్గొన్నారు.

# హౌసింగ్ బోర్డ్ కాలనీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :**

శనివారం భీమవరం హౌసింగ్ బోర్డ్ కాలనీలోని వెంకటేశ్వర స్వామిని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి వారి తల్లిదండ్రులు బంధువులతో కలిసి దర్శించుకున్నారు. తొలుత వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు మధ్య జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిని ఆలయ కమిటీ పాలకవర్గం అంతరాలయంలోనికి తోడ్కొని వెళ్లగా, ఆలయ అర్చకులు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం ఆశీర్వచనం మండపంలో ఆలయ పాలకవర్గం అధ్యక్షులు జిల్లా కలెక్టర్ కు శాలువను కప్పగా, ఆలయ ప్రధాన అర్చకులు పాణింగిపల్లి శ్రీనివాసాచార్యులు వేదమంత్రాలతో ఆశీర్వచనం పలికి తీర్థ,ప్రసాదాలను అందజేశారు. నడింపల్లి బంగార్రాజు ఆలయానికి రూ.5 లక్షల విలువ కలిగిన పుంగనూరు జాతి ఆవు, దూడను బహూకరించగా, ఆవు, దూడలను ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా వాటిని ఆలయ గోశాలకు శాస్త్రోక్తంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నడింపల్లి బంగారు రాజు, దేవస్థానం అధ్యక్షులు కంతేటి వెంకటరాజు, సెక్రటరీ కుక్కల బాల, కమిటీ సభ్యులు చెరుకువాడ రంగ సాయి, ఎస్.రామారావు, జ్ఞానపాటి మధుసూదన్ రావు, కడలి వెంకటేశ్వరరావు, అల్లం రమేష్, ఎండిఎం కోఆర్డినేటర్ కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.



# జంగారెడ్డిగూడెం వైసిపి నాయకుల పాదయాత్ర

**జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త :**

రాజకీయ దర్దుర్థితో వెంకటేశ్వరస్వామి లడ్డు పవిత్రతను దెబ్బతీసేలా చంద్రబాబు చేసిన తప్పులకు ప్రచారం, మహా ప్రచారాన్ని ప్రక్షాళన చేసేందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు శనివారం జంగారెడ్డిగూడెం పట్టణ, మండలాల పార్టీ అధ్యక్షులు చిటికెల అచ్యుతరామయ్య, వామిశెట్టి హరిబాబుల ఆధ్వర్యంలో పాదయాత్ర జరిగింది. స్థానిక గోకుల తిరుమల పారిజాతగిరి బైపాస్ ఎంట్రన్స్ ఆర్చి దగ్గర నుండి పాదయాత్రగా శ్రీవారి మెట్లు మార్గంలో ప్రతీ మెట్టుకు మత్తయిదువులతో బొట్లు



పెట్టుకుంటూ వెంకటేశ్వరస్వామి వారి సన్నిధి వరకు పాదయాత్ర జరిగింది. రాష్ట్ర మంతా సుఖ సంతోషాలతో ఉండాలని, తిరుపతి లడ్డూ వివరం త్వరగా తొలగిపోవాలని శ్రీ వెంకటేశ్వరస్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో పోలవరం నియోజకవర్గ పరిశీలకులు జెట్టి గుర్నాధరావు, చింతలపూడి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కంభం విజయరాజు, ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి, జడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, ఎంపిపి కొదమ జ్యోతి, నాయకులు మేడవరపు విద్యాసాగర్, బివిఆర్ చౌదరి, ముప్పిడి వీరాంజనేయులు,ముప్పిడి శ్రీను, కాసర తులసీరెడ్డి, ఎల్వీఆర్, సంకు సురేష్, నేకూరి కిషోర్, అయినాల వెంకటరమణమూర్తి, బత్తిన చిన్నా, మేక రమాదేవి, నేత్రు సుబ్బలక్ష్మి, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# వరాల వెంకన్నను దర్శించుకున్న భక్తులు.



అత్తిలి - సెప్టెంబర్ 28( ప్రభాత వార్త ): అత్తిలి మండలం ఈదూరు గ్రామం లోగల వరాల వేంకటేశ్వరస్వామిని అత్యధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఆలయ అర్చకుడు వాడపల్లి శేఖరాచార్యులు ఆధ్వర్యంలో సుప్రభాత సేవ , తోమాల సేవ , విశేష అర్చనలు జరిపారు. భక్తులకు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం జరిపారు. అత్తిలి రైల్వే స్టేషన్ రోడ్డులో గల బాలాజీ వేంకటేశ్వరస్వామి వారిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వాడపల్లి సత్యనారాయణాచార్యులు , వల్లి వెంకటేష్ , సూర్య ఆధ్వర్యంలో అర్చనలు జరిపారు. భక్తుల సహకారం తో ప్రసాద వితరణ జరిపారు.

# స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ రూపకల్పనలో జిల్లా అధికారులు

## -ప్రత్యేక శ్రద్ధ కనపరచాలి-జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం సెప్టెంబర్ 28 ప్రభాతవార్త : వికసిత్ భారత్ఏ2047 స్వర్ణాంధ్ర ప్రదేశ్ కొరకు వివిధ శాఖలు డాక్యుమెంట్లను రూపొందించడంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. శనివారం స్థానిక కలెక్టరేట్ వశిష్ట సమావేశం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్వర్ణాంధ్ర ప్రదేశ్ కు జిల్లా తరఫున వివిధ శాఖలు రూపొందించే డాక్యుమెంట్ లపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాను అన్ని రంగాల్లో ముందుంచేందుకు మనం రూపొందించే డాక్యుమెంట్ ఎంతో తోడ్పడుతుందన్నారు. వివిధ వర్గాల ప్రజలు, మేధావులు, తదితర వర్గాల ఆలోచనలు కూడా క్రోడీకరించుకుని మేలైన డాక్యుమెంటును రూపొందించడానికి కృషి చేయాలన్నారు. విద్య, వైద్య, వ్యవసాయ, మత్స్య, పరిశ్రమలు, ఇతర మౌలిక వసతులు తదితర అంశాలను డాక్యుమెంట్ రూపంలో ప్రత్యేక స్థానం కల్పించాలన్నారు. విజన్ డాక్యుమెంట్ లో ప్రజలను కూడా భాగస్వాములను చేసామని, విద్యావంతులు, అనుభవజ్ఞులు తమ సలహాలు, సూచనలు అందజేయాలని కలెక్టర్ కోరారు. ఇప్పటికే వివిధ శాఖలు తయారుచేసిన డ్రాఫ్ట్ డాక్యుమెంట్లను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్షించి ఆయా శాఖలకు మార్పులు చేర్పులపై దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జె. ఉదయభాస్కరరావు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి మోహనరావు, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫుడ్ సేఫ్టీ అధికారులమంటూ ఘరానా మోసం


## పోలీసులు అదుపులో నిందితులు

నిడమర్రు, ప్రభాతవార్త : నిడమర్రు మండలం నిడమర్రు గ్రామంలో ఫుడ్ తనిఖీ అధికారులమంటూ వ్యాపారస్తులను బెదిరిస్తూ డబ్బులు వసూలు చేస్తున్న ముఠా సభ్యులను అరెస్టు చేసినట్లు నిడమర్రు ఎస్సై వీర ప్రతాప్ తెలిపారు. ఎస్.ఐ. తెలిపిన వివరాల ప్రకారం నిడమర్రు గ్రామంలో హోటల్ యజమాని దగ్గరకు బొలెరో (ఎంపి5-ఈటి 6415)కారులో ఇద్దరు వ్యక్తులు హోటల్‌కి వచ్చి మేము ఫుడ్ సేఫ్టీ అధికారులమని ఆమెను బెదిరించారు. దీంతో ఆమెను అనుమానం వచ్చి స్థానిక మిగతా హోటల్ యజమానులు సమాచారం ఇవ్వగా వారు వచ్చి పోలీసులకు సమాచారం ఇవ్వటంతో ఇద్దరి వ్యక్తులు అరెస్టు చేసినట్లు ఎస్.ఐ.తెలిపారు. వీరు ఇతర ప్రాంతాల హోటళ్లలో కూడా ప్రభుత్వ ఫుడ్ సేఫ్టీ అధికారులుగా నటిస్తూ 500 నుండి 1000 వరకు వసూలు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కేసు విషయమై పెంటపాడు గ్రామానికి చెందిన మండ్రు అశోక్‌బాబు, తానేటి గీతా ప్రసాద్‌లను అదుపులోని తీసుకుని నిడమర్రు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. గతంలో ముద్దాయిపై ఒక కేసు నమోదు అయినట్లు, రెండవ ముద్దాయిపై ఎక్కడా కేసులు నమోదు కాలేదని పోలీసుల దర్యాప్తులో తేలిందన్నారు. ఈ సందర్భంగా నిడమర్రు ఎస్సై వీర ప్రతాప్ మాట్లాడుతూ అధికారులమని చెప్పి దోపిడీలకు పాల్పడుతున్న వాళ్లు ఎవరైనా వచ్చి డబ్బులు అడిగితే వెంటనే దగ్గరలో ఉన్న పోలీస్‌స్టేషన్‌కు గాని లేదా డయల్ 112 కు సమాచారం అందించాలన్నారు. ప్రభుత్వ అధికారులమని చెప్పి మోసాలకు పాల్పడే వారి పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని నిడమర్రు ఎస్సై తెలిపారు.

# బాల వెంకటేశ్వర స్వామి అన్న సమారాధ

నిడమర్రు ప్రభాతవార్త : నిడమర్రు గ్రామంలో బాల వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రతి శనివారం భక్తుల సహకారంతో జరిగే స్వామి వారి అన్న సమారాధన కార్యక్రమం పాల్గొని దర్శించుకొని, ఆలయం నందు జరుగుతున్న అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న ఉంగుటూరు నియోజకవర్గం శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు ఈ సందర్భంగా గత ప్రభుత్వం హయాంలో తిరుమల తిరుపతి లడ్డు కల్తీ అయినా నేపథ్యంలో స్వామి వారిని క్షమాపణ కోరటం జరిగింది. అనంతరం విచ్చేసిన భక్తులకు ఎమ్మెల్యే అన్న ప్రసాదం వడ్డించారు. ఈ కార్యక్రమంలో శ్రీ బాల వెంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త చైర్మన్ నాయుడు పుష్ప వెంకట సత్యనారాయణ నిడమర్రు మండలం జనసేన అధ్యక్షుడు బాసిరాజు వాసు రాజు నిడమర్రు గ్రామ జనసేన అధ్యక్షుడు కన్నాజిచిన్ని మైలవరపు సురేంద్ర కొట్టేసాయి అడవి కొలను జనసేన ఎంపీటీసీ నిమ్మల దొరబాబు టీడీపీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు..!

# జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, విద్యార్థులకు బస్సు పాసులు



నిడమర్రు ప్రభాతవార్త : ఉంగుటూరు మండలంనారాయణపురం నందు పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థిని, విద్యార్థులకు ఆర్టీసీ వారి ద్వారా ఉచిత బస్సు పాసులు శనివారం విద్యార్థిని, విద్యార్థులకు అందజేయడం జరిగినది,ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా ఏ.పీ.ఎస్.ఆర్టీసీ తాడేపల్లిగూడెం డిపోమేనేజర్ వై. సత్యనారాయణమూర్తి హాజరైనారు, ఉంగుటూరు మానవతా అధ్యక్షులు గౌరవి. రంగరాజు బొమ్మిడి అప్పారావు (మాజీ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్), సప్ప వీరబాబు, మాజీ ఉపసర్పంచ్, నారాయణపురం. బస్సు పాసుల దాత బల్ల . త్రిమూర్తులు విచ్చేసినారు ఈ కార్యక్రమంలో ఎస్.ఎం.సి చైర్మన్ దిడ్ల సంధ్యారాణి, ఏ.పీ.ఎస్.ఆర్టీసీ పి.ఆర్.ఓ. దొంతలవిజయ్ కుమార్ పాల్గొన్నారు, వారి చేతుల మీదుగా బస్సు పాసులను పంపిణీ చేసియన్నారు, సభకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మీరా సాహెబ్ అధ్యక్షతన సభ నిర్వహించినారు ఉపాధ్యాయులు ఉనుముల రాంబాబు సభ కార్యక్రమం నిర్వహించారు, విద్యార్థులను ఉద్దేశించి గౌరవ డిపో మేనేజర్ వై.సత్యనారాయణమూర్తి మాట్లా డినారు, ఈనాటి విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకుని భావితరానికి పునాదులు కావాలని కోరినారు, గత ఎనిమిది సంవత్సరాలుగా ఈ పాఠశాలలో ఫ్రీ బస్సు పాసులకు స్పాన్సర్ చేస్తున్నటువంటి బల్ల త్రిమూర్తులు గారిని, వారి యొక్క సేవలను కొనియాడారు, బస్సు పాసులు దాత మానవతావాది %దీ%. త్రిమూర్తులు గారిని, ఆర్టీసీ తాడేపల్లిగూడెండిపో మేనేజర్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కలసి మెమెంటు అందజేసి సాలువతో సత్కరించారు, పాఠశాలలో చదువుతున్న,200 విద్యార్థిని,విద్యార్థులకు ఉచిత బస్సు పాసులను అందజేశారు ఈ సభలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు, బస్సు పాసులు కార్యక్రమంలో భాగంగా సాలువతో సత్కరించి ఆర్టీసీ డిపో మేనేజర్ మెమొంటో అందజేసినారు.

# కార్మిక వర్గం అప్రమత్తంగా ఉండాలి : సిఐటియు




జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త : రాష్ట్రంలో జరుగుతున్న మత రాజకీయాల నుండి కార్మిక వర్గం అప్రమత్తంగా ఉండాలని ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఇల్ల వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. స్థానిక జంగారెడ్డిగూడెం మానవతా కళ్యాణ మండపంలో శనివారం జరిగిన సిఐటియు జిల్లా సదస్సును ప్రారంభించి ఆయన మాట్లాడారు. దేశంలో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం మతోన్మాద రాజకీయాలను ప్రోత్సహిస్తుందని కార్మిక వర్గం చైతన్యవంతంగా దానిని తిప్పి కొట్టాలని అయన అన్నారు. సీతారాం ఏచూరి తన జీవితాన్ని సమస్త శ్రామిక వర్గానికి సమాన అవకాశాలు పొందడం కోసం పోరాడారని ఆయన ఆశయాలను కొనసాగాలించాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వ సమయంలో పోరాడి సాధించుకున్న హామీలను అమలుపరిచేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒత్తిడి చేసి సాధించుకోవాలన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి కార్మికులపై రాజకీయ వేధింపులకు పాల్పడుతోందని దానిని కార్మిక వర్గం ఐక్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. సదస్సు ప్రారంభానికి ముందు సిఐటియు పతాకాన్ని జిల్లా అధ్యక్షులు ఆర్ లింగరాజు ఆవిష్కరించగా, ప్రధాన కార్యదర్శి డిఎన్ఏడి ప్రసాద్ ప్రారంభోపన్యాసం చేశారు. ఈ సదస్సుకు సిఐటియు జిల్లా కమిటీ ఆఫీసు బ్యారర్స్ ఎస్ కె సుభాషిని, కె. విజయలక్ష్మి, ఎం నాగమణి, ఎం రమణారావు, ఎం దుర్గారావు, భారతి బి సౌమ్య, పి సూర్యారావు నాయకత్వం వహించగా, జిల్లా వ్యాప్తంగా 27 మండలాల నుండి దాదాపు 300 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

# కోళ్లు పెంపకంతో ఆదాయం, ఆరోగ్యం - మండల టిడిపి అధ్యక్షులు రాజా



నూజివీడు, సెప్టెంబర్28 ప్రభాతవార్త: కోళ్లు పెంపకం ద్వారా డ్వాక్రా సంఘాల వారికి ఆదాయం , ఆరోగ్యం పెంపు0దుతాయని నూజివీడు మండల టిడిపి అధ్యక్షులు ముసునూరు రాజాబాబు అన్నారు. శనివారం స్థానిక వెలుగు కార్యాలయంలో స్వయం సహాయక సంఘ మహిళల ఆదాయం పెంచడానికి , పౌష్టికాహారం తీసుకోని, ఆరోగ్యంగా ఉండడానికి 78 యూనిట్ల కోళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు పౌష్టికాహారం అందాలనే ఉద్దేశంతోనూ, ప్రతి కుటుంబం ఆదాయం పొందాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఒక్కొక్క యూనిట్ విలువ రూ. 4,450 తో మొత్తం 12 కోళ్లు, అనగా 9 కోడి పెట్టలు మరియు 3 కోడిపుంజులు ను,మొత్తం 78 మంది లబ్ధిదారులకు నాయకుల చేతుల మీదుగా పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో నూజివీడు మండల సమైక్య అధ్యక్షురాలు కె. నవత , వెలుగు ఏపి సుందర్ రావు , పల్లెర్లమూడి ఎం ఎన్ పాలెం, టిడిపి అధ్యక్షులు రామోజీ, ఏపిఎం రాజారావు సీసీలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్

## ఓ అలుపెరుగని యోధుడు




తణుకు ( ప్రభాత వార్త): దేశానికి స్వాతంత్ర్య సముపార్జనతో పాటు సోషలిస్టు సమాజ స్థాపనే ధ్యేయంగా పోరాడిన విప్లవ యోధుడు భగత్ సింగ్ అలుపెరుగని యోధుడని, ఆయన ఆశయ సాధనకు యువత నడుం బిగించాలని సిపిఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు అన్నారు. భగత్ సింగ్ 117 వ జయంతి సందర్భంగా శనివారం తణుకు కామ్రేడ్ వంక సత్యనారాయణ సురాజ్య భవన్ లో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించి మాట్లాడుతూ దేశంలో బ్రిటిషు పాలన అంతం కావాలని, స్వతంత్ర భారత దేశంలో కుల, మతాల కతీతంగా ధనిక, పేద తేడాలేని సమసమాజ స్థాపనే ధ్యేయంగా ఉద్యమించి 23 ఏళ్ల అతి చిన్న ప్రాయంలోనే తన ప్రాణాలను ఉరి కంబానికర్పించిన ధన్యజీవి భగత్ సింగ్ అన్నారు. దేశంలో బిజెపి పాలనలో పెచ్చుమీరుతున్న మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా మతసామరస్య సాధనకు భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలని భీమారావు కోరారు. సిపిఐ తణుకు పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు, మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సికిలే పుష్పకుమారి,సిపిఐ నాయకులు డివిఎన్ హనుమంతరావు, బండి సత్యనారాయణ,గుబ్బల వెంకటేశ్వరరావు, నూనె రాధాకృష్ణ,ఉప్పాటి జార్జి తదితరులు పాల్గొన్నారు.

### నేడు పాలకొల్లులో మున్సిపల్ మంత్రి

పాలకొల్లు: ప్రభాతవార్త : నేడు ( ఆదివారం ) పాలకొల్లుకు ఆదివారం రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పి. నారాయణ రానున్నారని, ఆయన పర్యటన ఏర్పాటుపై శనివారం పాలకొల్లు తన కార్యాలయంలో పురపాలక అధికారులు,నాయకులతో మంత్రి నిమ్మల రామానాయుడు సమీక్ష చేశారు. ఉదయం 10:00 గంటలకు మున్సిపల్ వాటర్ వర్క్స్ కు మంత్రి నారాయణ వస్తారు. ఆయనకు మంత్రి రామానాయుడు నేతృత్వంలో నాయకులు,అధికారులు ఘన స్వాగతం పలుకుతారు. అక్కడి నుంచి హిందూ కైలాస వనం, డంపింగు యార్డ్, అబ్దుల్ కలాం పార్క్, రామగుండం ఉద్యానవనం, ఎన్టీఆర్ కళాక్షేత్రం, అన్న క్యాంటీన్ లను సందర్శిస్తారు. అనంతరం టిడ్కో గృహాల సముదాయ కాలనీకి వెళ్లి అక్కడ అసంపూర్తిగా మిగిలిన గృహాలను పరిశీలిస్తారు. అక్కడే మీడియాతో మాట్లాడుతారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో రివ్యూ సమావేశంను మంత్రి రామానాయుడుతో కలిసి మంత్రి నారాయణ నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాలకు జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి పాల్గొంటారు. సమీక్ష సమావేశంలో మున్సిపల్ కమిషనరు బి.విజయ్ సారథి, మున్సిపల్ ఇంజనీరు కె.రాజకుమార్, నాయకులు పెచ్చెట్టి బాబు, జీవి, ధనాన్ని సూర్య ప్రకాష్, పొట్నూరి శ్రీనివాస్, బోణం మునుసుబు, కర్నేన గౌరు నాయుడు, మల్లంపల్లి పకీర్ బాబు, వల్లభు శ్రీనివాస్, మీసాల రాము, మండాది అవినాష్, బందెల భాస్కర రావు,తదితరులు పాల్గొన్నారు.

### ఆగిరిపల్లి ఏపీఎంగారాజశేఖర్.



ఆగిరిపల్లి సెప్టెంబర్ 27 ప్రభాతవార్త. ఆగిరిపల్లి మండల ఏపీఎంగా దయాల రాజశేఖర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. నూజివీడు మండలం నుండి ఆగిరిపల్లి మండలానికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో స్వయం సహాయక సంఘాలు బలోపేతానికి అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఇప్పుడు వరకు పనిచేసిన బోలగాని రామకృష్ణ బదిలీపై రెడ్డిగూడెం వెళ్లడం జరిగింది.

### తిరుమల ప్రతిష్టతను పెంచిందే జగన్

### -చంద్రబాబును దేవుడు క్షమించడు

### -మాజీ మంత్రి కారుమూరి

తణుకు ( ప్రభాత వార్త): పలు సంస్కరణల ద్వారా తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్టతను వైసిపి ప్రభుత్వం పెంచిందని అందుకు మనసా వాచా కర్మణా సహకరించింది అప్పటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు వెంకటేశ్వర స్వామి గుడిలో పూజ అనంతరం తణుకులో మీడియా సమావేశంలో మాట్లాడారు. లడ్డుకు వినియోగించిన నెయ్యిలో వెజిటబుల్ ఫ్యాట్ కలిసిందని సాక్షాత్తు ఈవో వివరణ ఇచ్చారు. అయినాసరే లడ్డులో కల్తీ జరిగిందని రెండు నెలల తర్వాత చంద్రబాబు ఆరోపించడం సబబు కాదన్నారు గతంలో చంద్రబాబు నాయుడు సీఎం గా ఉన్న సమయంలో 18 సార్లు నెయ్యి నాణ్యత లోపించిందని వెనక్కి పంపించారు. జగన్మోహన్ రెడ్డి హయాంలో సైతం 15 సార్లు వెనక్కు పంపించారు. వెంకటేశ్వర స్వామితో పెట్టుకున్న చంద్రబాబు గతంలో ఒకసారి అనుభవించారు. భక్తులను అయోమయానికి గురిచేస్తే మరోసారి ఆయన ఉగ్రతను చూస్తారని జోస్యం చెప్పారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి- రామరాజు



ప్రభాతవార్త నరసాపురం: నరసాపురంహో పట్టణంలోని స్థానిక బస్టాండ్ వద్ద ఉదయం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో అర్బన్ మార్కెట్ ప్రారంభోత్సవంలోహో నర్సాపురం శాసనసభ సభ్యుల బొమ్మిడి నాయకర్, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రామరాజు పాల్గొని మాట్లాడారు. ఆధ్యాత్మికంగా, రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా స్త్రీలను బలోపేతం చెయ్యటమే ప్రభుత్వం యొక్క లక్ష్యము . అని అన్నారు డ్వాక్రా గ్రూపులలోని సభ్యులు చే తయారు చేయబడిన వివిధ రకాల వస్తువులు పదార్థాలు, బట్టలు తదితర వస్తువులను పరిశీలించి, వాటి వివరాలు తెలుసుకున్నారు. మహిళా సాధికారత, స్త్రీ శక్తి మహిళను ఎప్పుడూ ముందు ఉంచాలని ప్రభుత్వం యొక్క ఉద్దేశమని,డ్వాక్రా మహిళలు వారి సొంత కష్టంతో చేసిన హ్యాండ్లూమ్స్, మోడరన్ వర్క్స్, స్నాక్స్, బాగ్స్ లాంటి ఉత్పతులను ప్రభుత్వ సహకారంతో ఈ మెప్మా అర్బన్ మార్కెట్ ద్వారా విక్రయిస్తున్నారు. వారికి ఎప్పుడు మా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# పెరటి కోళ్లు 130 యూనిట్లు పంపిణీ



ఆగిరిపల్లి సెప్టెంబర్ 28 ప్రభాత వార్త. అగిరిపల్లి మండలం లోని వెలుగు కార్యాలయ ఆవరణలో శనివారం పెరటికోళ్ళు యూనిట్లు పంపిణీ చేయడం జరిగింది. మండలం లో మొత్తం 130 యూనిట్లు పంపిణీ చేయడం జరిగింద ని ఏపీఎం బోలగాని రామకృష్ణ తెలిపారు. ప్రతి యూనిట్ లో 4 పుంజులు, 8 పెట్టలు మొత్తం 12 కోళ్ళు ఇవ్వడం జరుగుతుంది. అలాగే లబ్దిదారులకు ప్రతి కోళ్ల యూనిట్ తో పాటు ఒక మెడికల్ కిట్ కూడా పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. మండలం లో మొత్తం 5 పాయింట్ లలో పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ పంపిణీ కార్యక్రమంలో అగిరిపల్లి గ్రామ సర్పంచ్ చౌటపల్లి విజయలక్ష్మి , విక్టర్ బాబు ఇంచార్జి ఎంపీడీవో అబ్దుల్ సలాం , మండల వ్యవసాయ అధికారి పలగాని చెన్నారావు, బొలగాని రామకృష్ణ, టీడీపీ మండల నాయకులు అరెపల్లి శ్రీనివాసరావు , అగిరిపల్లి గ్రామ టీడీపీ టౌన్ అధ్యక్షులు పామర్తి నరసింహరావు , గ్రామ టీడీపీ నాయకులు కె. కిషోర్ , ముల్లంగి శ్రావణ్ , సీసీ లు వెంకటరత్నం, CH. లక్ష్మీ, అరుణకుమారి, భాగ్యలక్ష్మి, సిబ్బంది రాంబాబు, అన్ని గ్రామాల VOA లు, ప్రజాప్రతినిధులు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ సభ్యత్వాల నమోదులో రాష్ట్రంలోనే మొదటి స్థానంకోసం కృషి చేస్తా

## - తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ

తణుకు (ప్రభాతవార్త) : తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు కార్యక్రమం త్వరలో ప్రారంభం కానుందని నియోజకవర్గంలోని సభ్యత్వ నమోదులో నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలబెట్టడానికి కృషి చేస్తానని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ మాటిచ్చారు. ఈ మేరకు శనివారం తణుకు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం బైపాస్ రోడ్డులో శ్రీ భోగవల్లి బాపయ్య శ్రీమతి అన్నపూర్ణమ్మల కాకతీయ కల్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సమావేశమునకు ముఖ్య అతిధులుగా వచ్చిన ఆరిమిల్లి రాధాకృష్ణ, ఏపిఐఐసీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు, ఉండి మాజీ శాసన సభ్యులు మంతెన రామరాజు, మాజీ ఎమ్మెల్యే శ్రీ ముళ్ళపూడి వెంకట కృష్ణారావు గారు మరియు తెదేపా ముఖ్య నాయకులు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లోనే అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందించడం జరిగిందని, రాష్ట్ర ప్రజలకు సమర్థవంతమైన నాయకత్వాన్ని అందిస్తూ ప్రజలకు సేవ చేయడమే పరమావధిగా రాష్ట్రాన్ని నడిపిస్తున్న నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్ గా మార్చుకుందామని అన్నారు. గత వైసీపీ పాలనలో అనేక డిపార్ట్మెంట్ లలో కనీస నిధులు కూడా లేకుండా ఖాళీ చేసిన దుర్మాగపు పాలన చేసారని గ్రామాల్లో రోడ్ల పరిస్థితి దయనీయంగా మారిందని అన్నారు. ఇటువంటి సంక్షోభంలో కూడా రాష్ట్రాన్ని సమర్థవంతంగా నడిపిస్తున్న ఘనత చంద్రబాబుకు దక్కుతుందని అన్నారు. ఎన్నికల హామీలలో భాగంగా ఇప్పటికే పెన్షన్ లను పెంపొందించి పేద వారికి అండగా నిలుస్తున్నామని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా వచ్చే దీపావళి నుండి ప్రతి ఇంటికి మూడు గ్యాస్ సిలిండర్ లు అందించే కార్యక్రమం కు శ్రీకారం చూడతునట్టు చెప్పారు. పార్టీలకు అతీతంగా గ్రామాలని అభివృద్ధి చేసుకోవలసిన అవసరం ఉందని ప్రతి ఒక్కరూ సమన్వయంగా ముందుకు వెళ్లాలని కోరారు. గతంలో గ్రామాలలో నెలకొన్నటువంటి సమస్యలు తీసుకోవడం కోసం గ్రామ దర్శని కార్యక్రమం చేపట్టడం జరిగిందని, నాడు గ్రామ దర్శిని కార్యక్రమం లో అనేక సమస్యలకు పరిష్కారం చూపడం జరిగిందని రాబోవు విజయదశమి తర్వాత మళ్ళీ గ్రామాలలో స్వయంగా పర్యటించి అక్కడ నెలకొన్నటువంటి సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారాలకు తగిన చర్యలు తీసుకోవడం జరిగుతుందని అన్నారు. రానున్న అక్టోబర్ నెలలో తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమం మొదలుకానుందని ప్రతి కార్యకర్త, నాయకులు ఈ సభ్యత్వ కార్యక్రమం ను పూర్తి చేసి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో తణుకు నియోజకవర్గంను నిలిపే బాధ్యత తీసుకోవాలని సూచించారు. రాబోవు రోజుల్లో ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాలలో పాల్గొని నియోజకవర్గం ను అభివృద్ధి పథం వైపు నడిపేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యేను పార్టీ కార్యకర్తలు గజమాలతో సత్కరించారు.

# 300 మంది విద్యార్థులకు విద్య సామాగ్రి అందజేత



భీమవరం సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :నిత్యం ప్రజల్లో ఉండే మంచి మనిషి మల్లినీడి బాబీ అని, పుట్టినరోజు వేడుకలను వారి అభిమానాలు శ్రేయాబిలాషులు సేవా కార్యక్రమాలతో నిర్వహించడం అభినందనీయమని జనసేన నాయకులు భీమాల శ్రీరామూర్తి అన్నారు. జనసేన పార్టీ రాష్ట్ర ప్రొటొకాల్ చైర్మన్ మల్లినీడి తిరుమలరావు (బాబీ) పుట్టినరోజు సందర్భంగా గొల్లవానితిప్ప గ్రామ జనసేన పార్టీ నాయకులు పోకల కిషోర్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను 300 మంది విద్యార్థులకు విద్య సామాగ్రి, కెక్స్ పంపిణీ చేశారు. గ్రామ మాజీ అద్యక్షులు పోకల కిషోర్, ఎంపీటీసీ తాతపూడి రాంబాబు, గుద్దటి త్రిమూర్తులు మాట్లాడుతూ బాబీ పుట్టినరోజు సందర్భంగా పలు చోట్ల సేవా కార్యక్రమాలను చేపట్టామని, గొల్లవానితిప్ప జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులకు బుక్స్, పెన్స్ కేకులు అందించామని అన్నారు. కార్యక్రమంలో రాట్నల శ్రీనివాస్, గరికిపాటి చిట్టి, కొట్టి సుమన్, బొర్రా సత్యనారాయణ ఇన్ ఛార్జ్ హెచ్ ఎం పద్మ కుమారి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మంచి ఆరోగ్యంతోనే ఉన్నత చదువులు సాధ్యం!



భీమవరం సెప్టెంబర్ 28 ప్రభాతవార్త : మంచి ఆరోగ్యంతోనే విద్యార్థినీ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగాలు సంపాదించుకోగలరని ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ ఆర్ జగదీశ్వరి అన్నారు. కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు ప్రత్యేకంగా ఆరోగ్య సమస్యలపై హెల్త్ అండ్ న్యూట్రిషన్ ఫర్ యంగ్ వుమెన్ అనే అంశంపై ప్రత్యేక వర్క్ షాప్ కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి భువనేశ్వరి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జగదీశ్వరి మాట్లాడుతూ మహిళలు దయనందిని జీవితంలో సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే తమ జీవన ప్రమాణంలో ఏ విధమైన అలవాట్లతో ముందుకు వెళ్లాలి అనే అంశాలు వివరించారు అదేవిధంగా కొన్ని వ్యాధులు వాటి లక్షణాలను కూడా వివరించారు. వీటిని గమనించి వెంటనే చికిత్స పొందితే ప్రాథమిక దశలోనే సంపూర్ణ ఆరోగ్యాన్ని అందుకోగలరని ఆమె పేర్కొన్నారు. ఆరోగ్యం విషయంలో అశ్రద్ధ వద్దని ఆమె నొక్కి చెప్పారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణం రాజు మాట్లాడుతూ ప్రత్యేకంగా విద్యార్థినిలు తల్లి తండ్రులకు దూరంగా హాస్టల్స్ లో ఉన్నప్పుడు తమ ఆరోగ్య విషయంలో అనేక జాగ్రత్తలు తీసుకోవాలని అందువల్లనే మహిళా డాక్టర్లతో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. దీనిని విద్యార్థినిలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థినులకు నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు డాక్టర్ జగదీశ్వరి చేతుల మీదుగా బహుమతులు అందించారు.

# మన ఇల్లు - మన గౌరవం గ్రామసభలు విజయవంతం

జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కామవరపుకోట మండలంలో ని 15 గ్రామపంచాయతీల లో "మన ఇల్లు మన గౌరవం" కార్యక్రమం విజయవంతంగా జరిగింది. చింతలపూడి మాజీ శాసనసభ్యులు ఘంటా మురళీ రామకృష్ణ కామవరపుకోట గ్రామసభలోను, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కిలారు సత్యనారాయణ గుంటుపల్లి పంచాయతీలోని గ్రామసభలోను పాల్గొన్నారు. చింతలపూడి శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ ఆదేశాల మేరకు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం అన్ని గ్రామ పంచాయతీలలో నిర్వహించడం జరిగిందని, పొలం పిలుస్తోంది కార్యక్రమం కూడా ప్రతి మంగళ, బుధవారాల్లో నిర్వహిస్తున్నామన్నారు. గుంటుపల్లి సర్పంచ్ గోరింకదాసు మాట్లాడుతూ గుంటుపల్లి బౌద్ధ క్షేత్రాన్ని ప్రసిద్ధ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి విషయమై శాసనసభ్యులు రోషన్ కుమార్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లి మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కంఠమనేని పుష్పరాజ్యం అంజి మూర్తి, గ్రామ కమిటీ అధ్యక్షుడు బేతిన వెంకటరావు, పంచాయతీ ఉపాధ్యక్షుడు మోహన్ సింగ్, టిడిపి సీనియర్ నాయకులు రేగుంట సురేష్, డాకూరి ఆశీర్వాదం, బిజెపి మండల కన్వీనర్ బాల వర్ధిరాజు, జనసేన గ్రామ అధ్యక్షుడు సత్యనారాయణ, వార్డు మెంబర్లు, హౌసింగ్ ఏఈ రాధాకృష్ణ, పంచాయతీ కార్యదర్శి రత్నకుమారి తదితర అధికారులు పాల్గొన్నారు.


## ప్రభాతవార్తకు విలేకరులు కావలెను

తెలుగు జాతీయ దినపత్రిక వార్తలో విలేకరులుగా పని చేయుటకు ఈదిగువ సెంటర్లలో అనుభవం ఆసక్తి ఉన్నవారు ప్రభాతవార్త విలేకరిగా పనిచేయుటకు కావలెను. ఏలూరు, తాడేపల్లిగూడెం, ఆచంట , పెనుగొండ, పెదవేగి, భీమడోలు, గణపవరం , ఆకివీడు,పోలవరం, చింతలపూడి, లింగపాలెం, మొగల్తూరు, బుట్టాయిగూడెం , దెందులూరు, పెంటపాడు, కామవరపు కోట మండలాలుకు పట్టణాలకు. ఖాళీగా ఉన్న సెంటర్లలో పనిచేయుటకు కావలెను. అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

కాంటాక్ట్ నెంబర్: 9440374577

## ఘనంగా గుర్రం జాషువా భగత్ సింగ్ జయంతి వేడుకలు




పెనుమంట్ర-ప్రభాతవార్త :ఆచంట మండలం ఆచంట వేమవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గుర్రం జాషువ 130వ జయంతి మహోత్సవము, దేశ స్వాతంత్ర సమరయోధుడు, దేశభక్తుడు భగత్ సింగ్ జయంతిని ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు కట్టా మల్లికార్జున శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరిగింది.ముఖ్య అతిథిగా పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ గుత్తుల చిరంజీవి చిత్రపటాలకు పుష్పమాల అలంకరించిన అనంతరం మాట్లాడుతూ సమాజంలోని అసమానతలను తొలగించడానికి అక్షరాలను ఆయుధాలుగా చేసుకుని ఆనాటి కుల వ్యవస్థను గూర్చి జాషువా రాసిన గబ్బిలం ఖండకావ్యం చారిత్రాత్మకమైనదని కొనియాడారు. విద్యార్థులు కులమతాలు లేని భావి భారత సమాజాన్ని నిర్మించడానికి ఇప్పటి నుంచే కృషి చేయాలని అన్నారు. పీడిత భారతదేశాన్ని ఆంగ్లేయుల చేత నుండి విడిపించాలని ప్రాణత్యాగం చేసిన భగత్ సింగ్ స్ఫూర్తి విద్యార్థులు అలవర్చుకుని జాతీయ సమైక్యతకు కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సెక్రటరీ ఈడీవి ప్రసాద్, చల్ల సుజాత, మాతా మహాలక్ష్మి, ఎం సూర్యనారాయణ మూర్తి, నాగభూషణం పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన బండి ప్రసాద్ మాస్టర్ పలువురు కుఅభినందనలు తెలియజేశారు.



మండలంలోని పి అంకంపాలెం ఎంపీటీసీ నాలి శ్రీనివాసరావు శనివారం స్థానిక ఎస్సై నవీన్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలసిన దృశ్యం. జీలుగుమిల్లి-ప్రభాతవార్త

## చక్రదేవరపల్లిలో మన ఇల్లు-మన గౌరవం

జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త : మండలంలోని చక్రదేవరపల్లిలో శనివారం మన ఇల్లు- మన గౌరవం గ్రామ సభ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జరిగింది. సభల మండల టిడిపి అధ్యక్షులు, సర్పంచ్ అయినాల సాయిల సత్యనారాయణ, ఎంపిటిసి సాయిల రాంబాబు, స్పెషల్ ఆఫీసర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం. విజయలక్ష్మిలు ప్రసంగిస్తూ ఇక నుండి కట్టుకొనే ఇళ్ళకు రూ. 4 లక్షల చొప్పున కాలనీలకు కేటాయిస్తారని తెలిపారు. పూర్తికాని ఇళ్ళను వచ్చే మార్చిలోగా పూర్తి చేయాలని కోరారు. అలాగే 2014-19 సంవత్సరాల కాలంలో కాలనీలు పూర్తయి బిల్లులు పండని వారికి కూడా అమౌంట్ జమ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కరుటూరి దుర్గ, వార్డు మెంబర్లు మానికల మంగరాజు, నులకని వాసు, వైట్ల మల్లి, మానుకొండ సుశీల, పంచాయతీ కార్యదర్శి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానం

పెనుమంట్ర-ప్రభాతవార్త : పెనుమంట్ర ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో పలు అంగన్వాడీ ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐసిడిఎస్ కార్యాలయం తెలిపింది. అవి క్రింది విధంగా ఉన్నాయి. మల్లిపూడి-ఎస్సి, పెనుగొండ మండలం జిలం చెరువు-ఒపెన్, కట్టవారిపాలెం మినీ అంగన్వాడి కేంద్రం నడిపూడి-బిసి బి, ఆలమూరు-03-ఎస్సి, ములపర్రు-03 ఓపెన్, ఆచంట చిన్న పేట- ఎస్సీ , కొనబోతుల గుంట (ఆచంట)-ఎస్ సి ఖాళీగా ఉన్నవి. ఈ పోస్టులకు వచ్చేనెల 5వ తారీఖు సాయంత్రం ఐదు గంటల లోపు దరఖాస్తు చేసుకోవాలి. పోస్టులకు అర్హతలు, ఇతర సమాచారానికి అర్హులైన అభ్యర్థులు ఐసిడిఎస్ కార్యాలయాన్ని సంప్రదించగలరు లరు .

## హానికర పదార్థాలను తినవద్దు



అత్తిలి - సెప్టెంబర్ 28 ( ప్రభాత వార్త ): పిల్లలకు హాని కల్గించే జంక్ ఫుడ్ పానీ పూరి , లేస్ , కురికిరి , నూడిల్స్ వంటివి పెట్టరాదని ఐసిడిఎస్ పర్యవేక్షకురాలు ఎం. శ్రీదేవి అన్నారు . అత్తిలి మండలం పాలూరు గ్రామం లో హిందూ ప్రాథమిక పాఠశాలలో పౌష్టికాహారం పై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. పిల్లలు చేసే రోజువారీ కార్యకలాపాలను తల్లి తండ్రులకు చెప్పాలన్నారు. రోజువారీ ఆహారంలో పండ్లు , కారట్ , చిక్కీలు వంటివి తీసుకోవాలని కోరారు. ఆకు కూరలు తినాలని , వేడి ఆహార పదార్థాలను భుజించాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శివకుమార్ ఉపాధ్యాయురాలు నాగలక్ష్మి , అంగన్వాడీ కార్యకర్త కె . లలిత కుమారి, జయకుమారి , సుకన్య పాల్గొన్నారు.

## పేదలు స్వంతింటి కలను సాకారం చేసుకోవాలి, పసుపులేటి రాము



జీలుగుమిల్లి-ప్రభాతవార్త : మన ఇల్లు -మన గౌరవంతో స్వంతింటి కలను పేదలు సాకారం చేసుకోవాలని జనసేన పార్టీ మండల అధ్యక్షులు పసుపులేటి రాము పిలుపు నిచ్చారు. శనివారం జీలుగుమిల్లిలోని సొసైటీ వద్ద మన ఇల్లు -మన గౌరవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ పరిధిలో ఇల్లు మంజూరైన ప్రతి ఒక్కరూ ఇంటికి అవసరమైన ఇసుకను ఉచితంగా ప్రభుత్వం అందజేసే సౌలభ్యం కల్పించిందని అన్నారు. ప్రభుత్వం గుర్తించిన కాలువల నుంచి ఇసుక తరలించుకుని తక్కువ ఖర్చుతోనే ఇల్లు నిర్మించుకునేందుకు అవకాశం కల్పిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, స్థానిక ఎమ్మెల్యే చిర్రి బాలరాజులకు కృతజ్ఞతలు తెలిపారు.

**గర్భిణీలకు సీమంతాలు:**

ఐసిడిఎస్ అంగన్వాడి ద్వారా మహిళలకు అందించే పౌష్టికాహారం తీసుకోవడం పండంటి బిడ్డకు జన్మనివ్వచ్చని ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీ దేవమ్మ అన్నారు. శనివారం పౌష్టికాహార మాసోత్సవాలు సందర్భంగా స్థానిక సొసైటీ వద్ద నిర్వహించిన "మన ఇల్లు మన గౌరవం' గ్రామసభ వద్ద పలువురు గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ కొప్పుల సత్యనారాయణ, జనసేన నాయకులు జువ్వాల బాబ్జి, టౌన్ అధ్యక్షులు కోల మధు, బిజెపి మండల అధ్యక్షులు కొండపల్లి దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రైకార్ చైర్మన్.., బొరగానికి సన్మానం



జీలుగుమిల్లి-ప్రభాతవార్త : మండల కేంద్రం లో ట్రైకార్ చైర్మన్ గా నియామకమైన టిడిపి పోలవరం నియోజకవర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాసరావును కూటమి శ్రేణులు మండల టిడిపి అధ్యక్షులు సుంకవల్లి సాయి ఇంటి వద్ద శనివారం ఘనంగా సత్కరించాయి. ఈ సందర్భంగా బొరగం మాట్లాడుతూ అందరి ఆశీస్సులు వల్లనే ట్రైకార్ చైర్మన్ పదవి వరించిందని అన్నారు. ట్రైకార్ చైర్మన్ గా గిరిజనుల సంక్షేమానికి, వారి అభివృద్ధికి కృషి చేసే భాగ్యం కలిగిందని అన్నారు. ఈ పదవి తనకు అప్పగించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు, నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఉండవల్లి సోమ సుందరం, పసుపులేటి రాము, ఎంపీటీసీ నాలి శ్రీను, సురేష్ రెడ్డి, జాస్తి సత్యనారాయణ, మరీదు పండు, ఆకిరెడ్డి ప్రసాద్, పులుమోలు శివాజీ, సాంబ, పద్దం వెంకటేశ్వరావు, చిర్రి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మార్టేరులో.., జిల్లా స్థాయి బాస్కెట్ బాల్ ఎంపికలు



పెనుమంట్ర-ప్రభాతవార్త : మండలంలోని మార్టేరు శ్రీ వేణు గోపాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో జిల్లా స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో అండర్-14, అండర్-17 బాలుర విభాగంలో బాస్కెట్ బాల్ జిల్లా స్థాయి క్రీడా జట్ల ఎంపికలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ ఎస్ ఎన్ రెడ్డి అధ్యక్షత శనివారం జరిగాయి. ఈ ఎంపికకు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా నుంచి సుమారు 300 మంది క్రీడాకారులు హాజరైయ్యారు. న్యాయ నిర్ణేతలుగా కర్రి వినాయక రెడ్డి, జె సురేష్ కుమార్, టి సరస్వతి, పి శ్రీనివాసరెడ్డి, మను సందీప్, జి ఎస్ ఎస్ ప్రసాదరెడ్డి క్రీడా జట్లను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్ జి ఎఫ్ కార్యదర్శి పి ఎస్ ఎన్ మల్లేశ్వర రావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కే కృష్ణారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు బి జాన్సన్, ఎండి ఖుద్దుస్ ,ఆర్ రామకృష్ణ, చిరంజీవి, ఎస్ ఎఫ్ ఎస్ రాజు, సుజాత పాల్గొన్నారు.

## టి. నర్సాపురంలో గ్రామసభ



టి. నర్సాపురం, సెప్టెంబర్-28, ప్రభాతవార్త: మన ఇల్లు మన గౌరవంలో భాగంగా శనివారం టీ నర్సాపురంలో గ్రామసభ జరిగింది. ఈ సభలో బిజెపి జిల్లా నాయకులు యుగంధర్ మాట్లాడుతూ గ్రామాల్లో పెండింగ్లో ఉన్న కాలనీ ఇళ్లు తక్షణమే పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం పట్ల అధికారులు తక్షణమే స్పందించాలన్నారు .ప్రజలు కూటమికి అధికారం ఇచ్చారని వారి న్యాయం చేసేందుకు నిరంతరం శ్రమిస్తామన్నారు. ఇళ్లు పూర్తి చేసిన వారికి బిల్లులు కూడా సకాలంలో ఇస్తామని అధికారులు తెలిపారు. ఈ గ్రామ సభలో టీ.నరసాపురంలోని హిందూ స్మశాన వాటికను అభివృద్ధి పరచాలని అక్కడ షెడ్డు మంచినీటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు వినతిపత్రం ఇచ్చారు. సరైన కారణం లేకుండా విధులను తొలగించిన ఆశ వర్కర్ లక్ష్మి మంగను తిరిగి తీసుకోవాలని గండిగూడెం గ్రామ ప్రజలు మరియు ఆశ వర్కర్ల యూనియన్ వేరువేరుగా వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పాలేటీ సత్యనారాయణ, సిహెచ్ నవీన్, సర్పంచ్ సునంద ఎండిఓ మంగ కుమారి సెక్రెటరీ లక్ష్మీనారాయణ హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

## సత్యసాయి మంచినీటి మెయింటెనెన్స్ యూనియన్ అధ్యక్షులుగా డేగ ప్రభాకర్



ప్రభాతవార్త కొయ్యలగూడెం సెప్టెంబర్ 28 :శ్రీ సత్య సాయి మంచినీటి పథక యూనియన్ నూతన కమిటీ ఎన్నికను కొయ్యలగూడెం లో మార్కెట్ యార్డ్ వద్ద ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా, శ్రీ సత్య సాయి మెయింటినెన్స్ వర్కర్స్ యూనియన్ మూడవ మహాసభలో ఎన్నుకున్నారు. యూనియన్ గౌరవ అధ్యక్షులుగా డేగ ప్రభాకర్, అధ్యక్షులుగా జి. సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా ఆచంట. సత్యనారాయణ, కోశాధికారిగా పిల్లి. నాగ వీరబాబు, ఉపాధ్యక్షులుగా బొంత .వరప్రసాద్, సిహెచ్ . పోసి బాబు, ఉప కార్యదర్శిగా టి .రవీంద్ర, ఎం శ్రీనివాస్, కమిటీ సభ్యులుగా జి. రమేష్, డివి. చారి, పి. సురేష్ ,అల్లు .రాజు, వి .రేగులయ్య, బి. సురేష్, దాసరి. రవి, పి. ప్రసాద్, యు. రవికుమార్, సిహెచ్ .సత్యనారాయణ, లను ఎన్నుకోవడం జరిగింది.

## సమసమాజ నిర్మాణం కోసం విద్యార్థులు, యువత పాటుపడాలి: ప్రిన్సిపాల్ ఎన్.శ్రీదేవి



పోడూరు,(ఆచంట ) సెప్టెంబర్ 28, ప్రభాత వార్త : సామాజిక అసమానతలు, సాంఘిక దురాచారాలు లేని సమసమాజ నిర్మాణం కోసం విద్యార్థులు,యువత పాటుపడాలని ఆచంట ఎమ్.వి.ఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.శ్రీదేవి విద్యార్థులకు పిలుపు నిచ్చారు. భారత స్వాతంత్ర్య పోరాట అమరవీరుడు షహీద్ భగత్ సింగ్ 117 వ జయంతి, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, అభ్యుదయ కవి పద్మభూషణ్ గుర్రం జాషువా129 వ జయంతి వేడుకలు స్థానిక ఎమ్.వి.ఆర్ జూనియర్ కళాశాల ఆవరణలో డి.వై.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షులు ఎస్.వి.ఎన్ శర్మ అధ్యక్షతన జరిగాయి. తొలుత భగత్ సింగ్ చిత్రపటానికి చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, కళాశాల లైబ్రేరియన్ కె.హరిరామలింగేశ్వర్రావు, గుర్రం జాషువా చిత్రపటానికి ఎకనమిక్స్ లెక్చరర్ ఎమ్.మహంకాళి, కెమిస్ట్రీ లెక్చరర్ ఎన్ సూరపురాజు లు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సంధర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర్య పోరాటంలో కేవలం 23 ఏళ్ళకే వీర మరణం పొందిన యోధుడు భగత్‌సింగ్ అని కొనియాడారు. కుల,మత, ప్రాంతీయ ద్వేషాలకు అతీతంగా లౌకిక, జాతీయవాద భావనలకు ప్రతిరూపంగా భారతదేశ చరిత్రలో నిలిచిపోయిన మహోన్నత వీరుడు భగత్ సింగ్ అని అన్నారు. అలాగే అంటరానితనం,వివక్షత, దురాచారాలకు వ్యతిరేకంగా తన అక్షరాలనే ఆయుధంగా మలుచుకుని తన కలంతో గళమెత్తి తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన అభ్యుదయ కవి దిగ్గజం గుర్రం జాషువా అని అన్నారు. జాషువా తన అపారమైన సంస్కృతాంధ్ర భాషా పరిజ్ఞానంతో కుల ఆధారిత వివక్ష, అసమానతలపై పదునైన కవిత్వం, రచనలతో సమాజాన్ని మేలుకొలిపారని అన్నారు. సాహితీ అభిమానులు తెలుగు సాహిత్యంతో ఆయన్ని “మిలీనియం కవి”గా కీర్తించేవారని అన్నారు. సమాజ మార్పు కోసమే జాషువా విశేష సాహిత్య సంపదను సృష్టించారని అన్నారు. కుల,మత ద్వేషాలకు అతీతంగా అంటరానితనం, అసమానతలపై విద్యార్థులు,యువత ఐఖ్యంగా పోరాటం చేయడమే భగత్ సింగ్, గుర్రం జాషువాలకు మనమిచ్చే నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సాహితీ స్రవంతి నాయకులు పి.మోహనరావు, నాగలక్ష్మి తదితరులు కళాశాల విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

## తాడువాయిలో స్వచ్ఛతా హి సేవ

జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త: మండలంలోని తాడువాయిలో శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ యరమాల సత్యవతి ఆధ్వర్యంలో మండల ప్రత్యేక అధికారి, సెట్వెల్ సీఈవో కె.ఎస్. ప్రభాకరరావు ఆధ్వర్యంలో సచ్ఛతా హి సేవ కార్యక్రమం జరిగింది. ముందుగా పాఠశాల విద్యార్థులతో కలసి స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించి, స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో మానవహారం, స్వచ్ఛతా హీ సేవా ర్యాలీని నిర్వహించారు. అనంతరం సర్పంచ్ యరమాల సత్యవతి అధ్యక్షతన మండల ప్రత్యేక అధికారి ప్రభాకరరావుముఖ్య అధితిగా తాడువాయి హౌసింగ్ కాలనీ వద్ద మన ఇల్లు - మన గౌరవం సంబంధించి గ్రామసభ జరిగింది. మార్చిలోగా అందరికీ ఇళ్ళు పూర్తి చేయాల్సిందిగా లబ్ధిదారులకు హౌసింగ్ డిఈ డి. రంగారావు, ఏఈ జి.సందీప్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వర్ణాంధ్ర 2047 గురించి తెలియజేసి, క్యూఆర్ కోడ్ స్కాన్ కేటాయించారు. అనంతరం జరిగిన శ్రమదాన కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యూపిసి షెడ్డును పున:ప్రారంభించి, వానపాములను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ స్లీవజోజి, ఎంపిడివో కె.వి. ప్రసాద్, మండల విస్తరణ నాగిరెడ్డి, ఎంఈవో రాముడు, డిపిఆర్‌సి ఎఫ్‌టిసి నాగేశ్వరరావు, సచివాలయం, హౌసింగ్ సిబ్బంది, ఎపిఎం, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల లడ్డు దుష్ప్రచారంపై వైకాపా పూజలు



జీలుగుమిల్లి-ప్రభాతవార్త :తిరుమల లడ్డు ప్రసాదంపై కూటమి ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచారంపై, వైకాపా శ్రేణులు స్థానిక జగదాంబ అమ్మవారికి శ్రీ వేంకటేశ్వరుని పవిత్రతను కాపాడాలని మండల వైకాపా అధ్యక్షులు సందా ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైకాపా నాయకులు మాట్లాడుతూ శ్రీవేంకటేశ్వరస్వామి ప్రసాదమైన లడ్డూ పవిత్రతను రాజకీయ దుర్బుద్ధితో కావాలని అబద్ధాలాడుతూ జంతువుల కొవ్వుతో కల్తీ జరిగిన్నట్టుగా అసత్య ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి హోదాలో ఉన్న చంద్రబాబునాయుడు ఇలా మాట్లాడటం దారుణం అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లం వసంతరావు, , వైస్ ఎం.పి.పి సోమగాని శ్రీనివాసరావు, మాజీ సొసైటీ అధ్యక్షులు బొదా శ్రీనివాసరెడ్డి, నాయకులు వనమా రామకృష్ణ, సున్నం సురేష్, బి.ప్రేమ్ కుమార్, తగరం రాంబాబు, గంధం బోస్, చిట్టిబొమ్మ శ్రీను, ఉప్పల రాంపండు, బోడిక భోగేశ్వరరావు, కొప్పుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ఆధ్వర్యంలో అత్తిలి లో పూజలు .



అత్తిలి - సెప్టెంబర్ 28 ( ప్రభాత వార్త ): తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డును వైసీపీ ప్రభుత్వ హయాంలో అపవిత్రం చేసారంటూ తెలుగుదేశం మిత్ర పక్షాలు చేస్తున్న ఆరోపణలను ఖండిస్తూ వైస్సార్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అత్తిలి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ,కూటమి నాయకులు ప్రచారం ప్రచారం తగదని వారు పేర్కొన్నారు .తిరుమల లడ్డు కు ఎటువంటి అపవిత్రం జరగలేదని హిందువులు గుర్తించాలని కోరారు. హిందువుల మనోభావాలకు ఎటువంటి హాని జరగరాదంటూ దేవుడిని ప్రార్థించినట్లు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ , మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ఇచ్చిన పిలుపు మేరకు ఈ అర్చనలు జరిపినట్లు తెలిపారు. కార్యక్రమం లో అత్తిలి ఎంపిపి సుంకర నాగేశ్వరరావు , భరణి ప్రసాద్ , పైబోయిన సత్యనారాయణ , రంభ సూరిబాబు , మద్దాల శ్రీనివాస్ , కంకటాల సతీష్ , దిరిశాల నాగబాబు , నల్లమిల్లి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు. మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ఆదేశానుసారం మంచిలి గ్రామంలో గల వైఎస్ఆర్సీపీ నాయకులు పార్టీ అధ్యక్షులు సత్తి పవన్ మహేష్ రెడ్డి సమక్షంలో వెంకటేశ్వర స్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఇరగవరం మండలం ఇరగవరం గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మద్దతుగా ఇరగవరం లో పాలేశ్వర స్వామి ఆలయంలో పూజలు కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నవరాత్రి ఉత్సవాలకు అంకురార్పణం.



అత్తిలి - సెప్టెంబర్ 28 ( ప్రభాత వార్త ): అత్తిలి రామన్నపేట లో గల ఐశ్వర్య దుర్గ అమ్మవారి ఆలయంలో అక్టోబర్ 3 నుండి దేవి శరన్నవరాత్రులు ఉత్సవాలను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఉత్సవాలు నిమిత్తం రాటా పాతే కార్యక్రమాన్ని ఆలయ అర్చకుడు చేబోలు రామలింగేశ్వర శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## పారిజాత గిరిలో ప్రవిత్రోత్సవాలు

జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త : స్థానిక గోకుల తిరుమల పారిజాతగిరి దేవస్థానంలో రెండవ రోజు శనివారం కూడా ప్రవిత్రోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా జరిగిన పూజా కార్యక్రమాల్లో ఆయల అర్చకులు నల్లూరి రవికుమారాచార్యులు, రుషికేశ ఆచార్యులు, ఆలయ కార్యనిర్వాహాధికారి మానికల రాంబాబు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పేరిచర్ల జగపతిరాజు, రెడ్డి రంగ ప్రసాద్, దండు ధనరాజు, వాసవి సాయినగేష్, కంది బాలకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## అత్తిలి పశువైద్య శాలలో ప్రపంచ రేబిస్ దినోత్సవం .



అత్తిలి - సెప్టెంబర్ 28 (ప్రభాత వార్త ):ప్రపంచ రేబిస్ దినం సందర్భంగా అత్తిలి ప్రాంతీయ పశు వైద్యశాల లో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ . మురళీకృష్ణ పాల్గొని 32పెంపుడు కుక్కలకి యాంటీ రేబిస్ టీ కా లు ఉచితంగా వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంపుడు కుక్కలకి, వీధి కుక్కలకి యాంటీ రే బిస్ టీకాలు పశుసంవర్ధక శాఖ తరపున అన్ని రైతు సేవా కేంద్రాల వద్ద , వెటర్నరీ డిస్పెన్సరీలు , గ్రామీణ వైద్యశాలల వద్ద అన్ని మండలాల్లో ఉచితంగా వేస్తున్నామని తెలియజేశారు. అన్ని పశువైద్యశాలలకి ,ఆర్ఎస్కె లకి వెటర్నరీ డిస్పెన్సరీలు గ్రామీణ పశువైద్యశాలలకి యాంటీ రేబిస్ టీకాలని ఉచితంగా జిల్లా అంతటా సరఫరా చేసామని చెప్పారు. అత్తిలి జిల్లా పరిషత్ హై స్కూల్ లోడాక్టర్ నరసింహారావు, 9వ తరగతి స్కూల్ పిల్లలకి రేబిస్ వ్యాధి సోగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు.పిచ్చి లక్షణాలు ఉన్న కుక్కలు మనుషులను గాని పశువులను గాని కరిచినప్పుడు ఆ గాయాన్ని సోపు వాటర్ తో కడగవలెన ని, కరిచిన 24 గంటల్లోగా మొదటి టీ కా, తర్వాత మూడవరోజు, ఏడవ రోజు 14, 28వ రోజున రేబిస్ వ్యాధి సోగకుండా టీకాలు వేయించాలని తెలియజేశారు . ఇది చాలా ప్రమాదకరమైన వ్యాధి అని గ్రామాల్లోని పెంపుడు కుక్కలకి, వీధి కుక్కలకి ఉచిత టీకాలు వేస్తున్నామని అందరూ కూడా పెంపుడు కుక్కలకి ఉచితంగా టీకాలు వేయించుకోవాలని కోరారు. పంచాయతీ వారు గ్రామాల్లో వీధి కుక్కలు పట్టుకునే వారిని ఏర్పాటు చేసినట్లయితే వీధి కుక్కలకు కూడా ఉచితంగా యాంటీ రేబిస్ టీకాలు సిబ్బంది ద్వారా వేయిస్తామని తెలియజేశారు. ప్రతి సంవత్సరము క్రమం తప్పకుండా వాక్సినేషన్ వేయించుకోవడం ద్వారా వ్యాధిని 70 శాతం వరకు అరికట్ట వచ్చని తెలియజేశారు.

## మార్చి లోగా గృహాలు నిర్మాణం పూర్తి చెయ్యాలి.



అత్తిలి - సెప్టెంబర్ 28 ( ప్రభాత వార్త ):అత్తిలి గ్రామ పంచాయతీ కార్యాలయంలో “మన ఇల్లు మన గౌరవం” కార్యక్రమం క్రింద హౌసింగ్ స్పెషల్ ఆఫీసర్ తాసిల్దార్ దశిక వంశీ , ఎంపీడీవోవివిఎస్ రామారావు ఆధ్వర్యంలో హౌసింగ్ లబ్ధిదారులు సిబ్బంది తో సమావేశం జరిపారు. 2025 మార్చి 31 లోగా గృహాలు నిర్మించుకోవాలని కోరారు గ్రామ సర్పంచి గంటా విజేత నాగరాజు , ఉప సర్పంచ్ మద్దాల శ్రీనివాస్ , మండల టీడీపీ అధ్యక్షుడు ఆనాల ఆదినారాయణరావు మండల కూటమి నాయకులు,పంచాయతీ కార్యదర్శి లు, కార్యాలయ సిబ్బంది, హౌసింగ్ లబ్ధిదారులు,పార్టీ కార్యకర్తలు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.


## రాజకీయ దురుద్దేశంతోనే లడ్డుపై అసత్య ప్రచారం,వైకాపా



కుక్కునూరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త: ప్రజా సమస్యలను పక్కదారి పట్టించేందుకు మాజీ ముఖ్యమంత్రి పై బురద చల్లెందుకు రాజకీయ దుర్బుద్ధితో కావాలనే తిరుపతి లడ్డు నెయ్యి లో కల్తి జరిగిందని ముఖ్యమంత్రి చంద్రబాబు అసత్యాప్రచారము చేస్తున్నారని వైసిపి మండల కమిటీ ఆరోపించింది. శనివారం కుక్కునూరు మండల కేంద్రంలో వైసిపి మండల కమిటీ ఆధ్యర్యంలో రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి హోదాలో ఉన్న చంద్రబాబు నాయుడు అబద్ధాలతో తిరుమల లడ్డును, కలియుగ దైవం వెంకన్న విశిష్టతను అపవిత్రం చేసేలా కల్తీ నెయ్యితో లడ్డూ అంటూ దుర్మార్గంగా రాష్ట్రంలోని, దేశంలో ఉన్న కోట్లాది మంది హిందూ భక్తులు మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరించిన తీరును ప్రజలు క్షమించరు అని అన్నారు.

చంద్రబాబు సారధ్యంలో రాష్ట్రంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఈ వంద రోజుల్లో అమలు విషయంలో వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు, విజయవాడ ముంపు బాధితుల విమర్శల నుంచి తప్పించుకునేందుకే చంద్రబాబు నాయుడు డైవర్షన్ పాలిటిక్స్ కు తెరలేపరన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ-01 తాండ్ర రాజేష్, ఎంపీటీసీ కుండా సూరి, రావు వినోద్, రాయి రవి, మాధిరాజు వెంకన్నబాబు, కుచర్లపాటి కృష్ణం రాజు, చిన్న నర్సింహారాజు, రాయి సత్యనారాయణ, మల్లేలా చంటి నాయుడు, సూర్ల రాము, పగిల్లా అల్లేశ్, జక్కం నాగేశ్వర్రావు, వేల్పుల రవి, రావిమధు, ఊట్కూరి సతీష్, కొంగ బాబీ, నాగరాజు, కరిముల్లా, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో 66 కోళ్ల యూనిట్లు పంపిణి - ఏపీఎం శేఖర్




చాట్రాయి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త : చాట్రాయి మండలంలో 18 గ్రామ పంచాయతీలకు గాను 38 గ్రామ సంఘాల పరిధిలో 66 కోళ్ల యూనిట్లను పంపిణీ చేసినట్లు వెలుగు ఏపీఎంశేఖర్ చెప్పారు.మండలంలో అన్ని గ్రామాల పంచాయతీ పరిధిలో శనివారం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన వివరించారు. ఒక్కొక్క యూనిట్ కు 9 పెట్టలతో పాటు మూడు పుంజులను పంపిణీ చేసినట్లు ఆయన వివరించారు. మండలంలో చనుబండ గ్రామంలో తెలుగు రైతు ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, కృష్ణారావు పాలెం లో సర్పంచ్ పుల్లారావు, ఎంపీటీసీ చింతకుంట్ల వెంకటేశ్వరరావు మండలంలో అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నట్లుఆయన వివరించారు.వివో ప్రెసిడెంట్ సెక్రటరీలు, బుక్కు కీపర్లు పాల్గొన్నారు.

# అది మర్చిపోవడం కాదు ..



'ఫ్రెండ్ బర్త్‌డే' ఈ నెలే కానీ.. తేదీ ఎప్పుడు? అని ఫేస్‌బుక్‌లో వెతికేయడం! చిన్న లెక్కకీ మెదడు తికమకపడిపోయి కాల్క్యులేటర్‌పై ఆధారపడటం. బాగా ఇష్టమైన సినిమా.. ఆస్వాదించే వంటకం.. మెచ్చిన పాట, నటుడు.. పేర్లు గుర్తుకు తెచ్చుకోవడానికి నానా తిప్పలు పడటం! చివరకు గూగుల్‌లో వెతికి.. అబ్బా.. ఎంత ఆలోచించినా తట్టలేదు అనుకోవడం. ఎప్పుడోకప్పుడు అందరికీ ఎదురయ్యేవే! కానీ తరచుగా జరుగుతోంటేనే డిజిటల్ డిమెన్షియా అయ్యుండొచ్చు అంటున్నారు నిపుణులు.

పిల్లలు స్కూలుకి వెళ్లారు. కాస్త సేదతీరుదామనో.. ఆఫీసు పని కోసమనో అస్తమానం 'తెర'కే అతుక్కుపోతోంటే దీని బారిన పడటం ఖాయం. కొన్నిసార్లు ఆలోచించడానికి బద్ధకించి ప్రతిదానికీ ఫోన్ తీయడం వల్ల కూడా మెదడు వేగంగా స్పందించడం, చకచకా జ్ఞాపకాలను వెతికేయడం వంటివి ఆపేస్తుంది. ఫలితమే ఈ మర్చిపోవడమనే సమస్య. చిన్నదే అని పక్కన పెట్టేస్తే.. దీర్ఘకాలంలో మానసిక సమస్యలకు గురికావాల్సి వస్తుంది. కాబట్టి, స్క్రీన్ వాడకాన్ని తగ్గించుకోండి. ఆఫీసులో అయినా సరే.. అస్తమానం కుర్చీకే పరిమితం కాక గంటకోసారి అయినా లేచి అలా నాలుగు అడుగులు వేయండి.

వ్యాయామం సంగతేంటి? ఇంట్లో పని ఎక్సర్‌సైజ్‌కి ప్రత్యామ్నాయం కాదు. వారానికి 5 గంటలు వ్యాయామానికి కేటాయించాలిసనందే. ఇది శరీరానికే కాదు మెదడునీ దృఢంగా, ఉత్సాహంగా మారుస్తుంది. ధ్యానానికీ అందులో చోటివ్వాలి. ఇక నిద్రకి ఉండే మ్యాజిక్కే వేరు. మెదడుకీ, శరీరానికీ విశ్రాంతినివ్వడమే కాదు జ్ఞాపకాలను జాగ్రత్తగా పొందుపరుస్తుంది. కాబట్టి, దానికి తగిన ప్రాధాన్యం ఇవ్వాల్సిందే. అమ్మాయిలు.. మీకేం మల్టీ టాస్కింగ్ సులువుగా చేసేయ్యగలరు. అంటే పొగడ్తలా తీసుకుని పనులన్నీ నెత్తిన వేసుకునేరు! ఒక సమయంలో ఒక పనినే చేయండి. మెదడుకు కాస్త భారం తగ్గుతుంది. ఏకాగ్రతా కుదురుతుంది. చివరగా ఫోన్ అయినా.. కంప్యూటర్ తెర అయినా బ్లూ లైట్ ఫిల్టర్ తప్పక వేయండి. నీలికాంతి ప్రభావం మెదడుపై పడకుండా ఉంటుంది. □

# క్రీడాలోకం ప్రశంసలు కురిపిస్తోంది..



**మనలోని లోపాల్ని తలచుకుంటూ కూర్చుంటే అక్కడే ఆగిపోతాం.. అదే వాటిని అధిగమించే ప్రయత్నం చేస్తే నలుగురికీ స్ఫూర్తినివ్వగలుగుతాం.. తాజాగా ఈ విషయం మరోసారి నిరూపించి చూపించింది యువ ఆర్చర్ శీతల్ దేవి. పుట్టుకతోనే చేతులు లేకపోయినా.. సమాజంలో తనకంటూ గుర్తింపు సంపాదించు కోవాలనుకుంది. ఈ పట్టుదలే తనను విలు విద్యలో ఆరితేరేలా చేసింది.** చేతుల్లేకపోతేనేం. కాళ్లతో బాణం వేయడం నేర్చుకొని.. అంతర్జాతీయ స్థాయిలో పతకాలు కొల్లగొడుతోంది. ప్యారిస్ పారాలింపిక్స్ క్రీడల్లోనూ అత్యుత్తమ ప్రదర్శనే చేసిందామె. తొలి షాట్‌లోనే 10 పాయింట్లు సాధించిన ఆమె వీడియో సోషల్ మీడియాలో వైరలవుతోంది. త్రుటిలో పతకాన్ని చేజార్చుకున్నా.. అంగ వైకల్యాన్ని జయించి ఆమె చేసిన అద్భుత ప్రదర్శనకు క్రీడా లోకం ఆమెపై ప్రశంసలు కురిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ యువ ఆర్చర్ స్ఫూర్తిదాయక క్రీడా ప్రయాణం గురించి తెలుసుకుందాం..

జమ్మూకశ్మీర్‌లోని ఓ మారుమూల గ్రామంలో పుట్టి పెరిగింది పదహారేళ్ల శీతల్. ఆమెది నిరుపేద కుటుంబం. తండ్రి రైతు. తల్లి మేకల కాపరి. Phocomelia Syndryme అనే అరుదైన సమస్య కారణంగా రెండు చేతుల్లేకుండానే పుట్టింది శీతల్. దీంతో తమ కూతురిలోని వైకల్యాన్ని చూసి వారు తొలుత చాలా బాధపడ్డారు. అయినా తనకు ఆసక్తి ఉన్నరంగంలో ప్రోత్సహించాలనుకున్నారు.

**ఫోన్ కాల్ ఇచ్చిన ఆలోచన...** శీతల్ కూడా తన శారీరక లోపాన్ని చూసి ఎప్పుడూ అధైర్యపడలేదు. దీన్ని అధిగమించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకోవాలనుకుంది. ఆ సమయం కోసం వేచి చూసింది. అయితే అనుకోకుండా ఓ రోజు స్థానిక ఆర్చరీ కోచ్ నుంచి వచ్చిన ఫోన్ కాల్ తన జీవితాన్నే మార్చేసిందంటోంది శీతల్. అసలు నేను క్రీడల్లోకి అడుగుపెడతారని కలలో కూడా అనుకోలేదు. అందులోనూ చేతుల్లేకపోయినా ఆర్చరీలో రాణిస్తానని అస్సలు ఊహించలేదు. అయితే ఓ రోజు ఇక్కడి 'మాతా వైష్ణోదేవి ష్రైన్ బోర్డ్ ఆర్చరీ అకాడమీ' కోచ్ కుల్‌దీప్ సర్ నాకు ఫోన్ చేశారు. ఓ ఆర్మీ ఆఫీసర్ ద్వారా నా గురించి తెలుసుకున్నట్లు చెప్పారు. ఓసారి అకాడమీకి రమ్మని ఆహ్వానించారు. అక్కడికెళ్లాక.. ఎంతో మంది శారీరక, మానసిక లోపాలున్న వారు ఆర్చరీ సాధన చేయడం చూశా.. తమ లోపాల్ని అధిగమిస్తూ రాణించడం చూసి స్ఫూర్తి పొందా.. అప్పుడే నేనూ విలువిద్య సాధన చేయాలని నిర్ణయించుకున్నా.. అంటోంది పారా అథ్లెట్.

**ఆరు నెలల్లోనే ఆరితేరింది!..** విల్లు ఎక్కు పెట్టి బాణం సంధించాలంటే రెండు చేతులే కీలకం! కానీ చేతుల్లేని శీతల్ కాళ్లతో ఆర్చరీ సాధన చేయాలనుకుంది. ఇలా తనలోని పట్టుదలను గుర్తించిన కోచ్ కుల్‌దీప్ ఆమె కోసం ప్రత్యేక విల్లును తయారుచేయించారు. రెండు కాళ్లతో విల్లును ఎక్కుపెట్టి మెడ-భుజం సహాయంతో బాణానినన సంధించడం నేర్చుకుందామె. ఇలా ఆరు నెలల్లోనే ఈ క్రీడలో ఆరితేరింది శీతల్. చేతుల్లేకుండా కాళ్లతో బాణం వేయడానికి తొలుత చాలా ఇబ్బంది పడ్డా. ఈ సమయంలో కుల్‌దీప్ సర్ నాకు ఓ స్ఫూర్తిదాయక వీడియో చూపించారు. ప్రపంచంలోనే తొలి చేతుల్లేని ఆర్చర్‌గా గుర్తింపు పొందిన అమెరికన్ ఆర్చర్ మట్ స్టుజ్‌మ్యాన్ కూడా కాళ్లతో బాణం వేస్తూ కీర్తి గడించారు. ఆ వీడియో చూశాక నాలో పట్టుదల పెరిగింది. ఫలితంగా నేను ఆరు నెలల్లోనే పర్‌ఫెక్ట్‌గా లక్ష్యానికిగురిపెట్టేలా నైపుణ్యాలు సాధించగలిగాను. అంటోన్న ఈ యువ ఆర్చర్. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా చేతుల్లేకుండా రాణిస్తోన్న ఆరుగురు ఆర్చర్లలో ఒకరిగా గుర్తింపు పొందింది. వీరిలో శీతల్ ఒక్కరే అమ్మాయి కావడం విశేషం!



**.ఆ ఘనత శీతల్‌దే !........** ప్రస్తుతం శీతల్ ఆర్చరీ క్రీడలోకి అడుగుపెట్టి దాదాపు రెండున్నరేళ్లు పూర్తైంది. ఇంత తక్కువ సమయంలోనే అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడుతూ పలు పతకాలూ సాధించిందామె. గతేడాది మేలో జరిగిన యూరోపియన్ పారా ఆర్చరీ కప్‌లో రజత పతకం కైవసం చేసుకున్న శీతల్.. మరో అంతర్జాతీయ పోటీలో కాంస్యం చేజిక్కించుకుంది. ఆపై చెక్ రిపబ్లిక్ వేదికగా జరిగిన 'ప్రపంచ పారా ఆర్చరీ ఛాంపియన్ షిప్‌లో పసిడి పతకమే లక్ష్యంగా బరిలోకి దిగిన ఆమె.. రెండు పాయింట్ల తేడాతో రన్నరప్‌గా రజత పతకంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. అయితేనేం.. ఈ ప్రతిష్ఠాత్మక టోర్నమెంట్ ఫైనల్స్ చేరిన తొలి చేతుల్లేని మహిళా ఆర్చర్‌గా చరిత్ర సృష్టించింది శీతల్.

**ఆమె షాట్‌కు ఫిదా!..** ప్రతిష్ఠాత్మక ప్యారిస్ పారాలింపిక్స్‌లో ఏకంగా పసిడి పతకానికే గురిపెట్టిన ఈ ఆర్చర్.. తొలి షాట్‌లోనే పది పాయింట్లు సాధించింది. అయితే త్రుటిలో పతకం చేజారినా.. కాళ్లతో ఆమె చేసిన అద్భుత ఆర్చరీ ప్రదర్శనపై క్రీడాలోకం ప్రశంసలు కురిపిస్తోంది. ఇలా ఆమె ఆర్చరీ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరలవుతోంది. ప్రముఖ వ్యాపారవేత్త ఆనంద్ మహింద్రా స్పందిస్తూ.. శీతల్ తన మండే మోటివేషన్ అంటూ కొనియాడారు. గతేడాది మాటిచ్చినట్లుగా ఆమె కోరుకున్న కారును బహుమతిగా ఇచ్చేందుకు ఎదురుచూస్తున్నట్లు ఎక్స్‌లో రాసుకొచ్చారు. ప్యారిస్ పారాలింపిక్స్‌లో శీతల్ ప్రదర్శనకు సంబంధించిన వీడియోను ఎక్స్‌లో పోస్ట్ చేసిన ఆయన.. అసాధారణ ధైర్యం, నిబద్ధత, పట్టుదలకు పతకాలతో సంబంధం ఉండదు. శీతల్ దేవి..నువ్వు ఈ దేశానికి యావత్ ప్రపంచానికి స్ఫూర్తిదాయకం. నీ అలుపెరగని ప్రయాణానికి అభినందనగా.. మా కంపెనీ నుంచి ఓ కారు బహుమతిగా తీసుకోవాలని ఏడాది కిందట కోరా. నీకు నచ్చిన కారును సౌకర్యవంతంగా ఉండేలా కస్టమైజ్ చేసిస్తాననీ మాటిచ్చా. అయితే 18ఏళ్లు వస్తేనే గానీ ఆ ఆఫర్ తీసుకోలేదని అప్పుడు నువ్వు చెప్పావు. వచ్చే ఏడాది నువ్వు 18 పడిలోకి అడుగు పెట్టబోతు న్నావ్. నీకిచ్చిన మాటను నెరవేర్చుకోవడానికి ఎదురుచూస్తున్నా. అంతేకాదు.. నువ్వే నా మండే మోటివేషన్! అంటూ శీతల్ ప్రదర్శనను కొనయాడారాయన. □

# చర్మ నిగారింపుకు కాఫీ మాస్క్



ఫేస్ మాస్క్‌ను వేయడానికి కాఫీ గ్రౌండ్‌లను పెరుగు లేదా పాలతో కలపాలి. దీన్ని ముఖానికి అప్లయ్ చేసి, 15 నిమిషాల పాటు అలాగే ఉంచి చర్మాన్ని ప్రకాశంతంగా మార్చుకోవచ్చు.

కాఫీ తాగగానే మంచి ఫీల్ వస్తుంది. ఇందులోని కెఫిన్ ఉత్సాహంగా ఉండేలా చేస్తుంది. అదే కాఫీ పొడిని ముఖానికి అప్లయ్ చేసి చూడండి. ముఖ చర్మం ఎంత నిగారింపుతో మెరుస్తుందో..

**కాఫీ స్క్రబ్...** స్క్రబ్ చేయడానికి కొబ్బరి నూనె లేదా తేనెతో కాఫీ గ్రౌండ్‌ఖు కలపండి. మృత చర్మ కణాలను ఎక్స్ ఫోలియేట్ చేయడానికి, కణాలను తొలగించడానికి చర్మంపై సున్నితంగా మసాజ్ చేయాలి.

**కాఫీ ఫేస్ మాస్క్...** ఫేస్ మాస్క్‌ను వేయడానికి కాఫీ గ్రౌండ్‌లను పెరుగు లేదా పాలతో కలపాలి. దీన్ని ముఖానికి అప్లయ్ చేసి, 15 నిమిషాల పాటు అలాగే ఉంచి, చర్మాన్ని ప్రకాశవంతంగా మార్చుకోవచ్చు. చర్మం మరింత శుభ్రంగా కూడా మారుతుంది. □

# రోజంతా తాజాగా..



లడ్డూల తయారీలో పచ్చ కర్పూరాన్ని వాడటం తెలిసిందే. దీనివల్ల ఆహార పదార్థాల రుచీ, వాసనా పెరుగుతుంది. **ఇది సుమాసనను మాత్రమే కాకుండా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలనూ అందిస్తుంది.**

కీళ్లు, కండరాల నొప్పుల నివారణకు తోడ్పడుతుంది. కొబ్బరి నూనెను వెడిచేసి పచ్చకర్పూరం కలిపి నొప్పి ఉన్న చోట రాసేనత ఉపశమనం లభిస్తుంది.

1. స్నానం చేసే నీటిలో కాస్త పచ్చకర్పూరం కలపడం వల్ల చర్మం తాజాగా ఉండటంతోపాటు సువాసనలూ వెదజల్లుతుంది.
2. పంటి నొప్పిని కూడా దీంతో తగ్గించుకోవచ్చు. కొబ్బరి నూనెలో కర్పూరాన్ని కరిగించి.. దూది ముంచి పంటి నొప్పి ఉన్న చోట పెడితే ఫలితం ఉంటుందంటారు.
3. గంధంలో పచ్చ కర్పూరం, కొన్ని నీళ్లు కలిపి ఆ మిశ్రమాన్ని నుదిటికి రాస్తే జ్వర తీవ్రత తగ్గుతుంది.
4. దీని వాసనను పీల్చడం ద్వారా శ్వాస సంబంధిత సమస్యల నుంచీ ఉపశమనం పొందొచ్చు.
5. జీర్ణసంబంధిత ఇబ్బందులనూ ఇది నియంత్రిస్తుంది. □

# 'యేసుక్రీస్తు అందరికి ప్రభువు'



'యేసుక్రీస్తు అందరికి ప్రభువు' (అపొ 10:36). యూదుడని లేదు గ్రీసుదేశస్తుడని లేదు, సమరయుడని లేదు యేసుప్రభువును ఎవరైతే తమ సొంత రక్షకుడిగా అంగీకరిస్తారో వారందరూ ప్రభువు మహిమరాజ్యంలో ప్రవేశించి, ఆయనను సదాకాలం ఆరాధించే ధన్యత కలిగి ఉంటారు. యేసుక్రీస్తు విదేశీ దేవుడని, ఈ మతం భారతదేశానికి సంబంధించినది కాదని, కాబట్టి క్రైస్తవులు ఈ దేశంలో జీవించే హక్కులేదని ఎన్నో వాదనలు, విబేధాలు వినిపిస్తున్నాయి. ఎవరి వాదన ఎలాగున్నా ప్రభువు క్రైస్తవ మతాన్ని స్థాపించేందుకు రాలేదు. నిత్యరాజ్యం గురించి, మారమనసు, పాపక్షమాపణ గురించి ప్రకటించేందుకు వచ్చాడు. అందుకే 'క్రైస్తవ్యం' అనేది ఒక మతం కాదు, అదొక 'జీవమార్గం'. తాము పుట్టుకతోనే పాపులమని, ప్రభువు తమకోసం సిలువలో మరణించాడని, ఆయన నామంలో రక్షణ ఉందని విశ్వసించి, ప్రభువును శరణువేడుకునే వారు ఎవరైనా 'రక్షణ' భాగ్యాన్ని ఉచితంగా పొందవచ్చు. ఇదే సువార్తను ఆదిఅపొస్తలులు ప్రకటించారు. క్రైస్తవ మిషనరీలు బోధించారు. నేడు కూడా క్రైస్తవులు వీధుల్లో, సంఘాల్లో ప్రకటిస్తూనే ఉన్నారు. ప్రభువును విశ్వసిస్తే, ఉద్యోగం వస్తుందని, రోగాలు నయమవుతాయని, అప్పులు తీరతాయని, లేదా కుటుంబ సమస్యలు తీరతాయనే తప్పుడు బోధనలను విని, అనేకులు వీటికోసం చర్చిలకు పరుగులుతీస్తూ వస్తున్నారు. మనకు ఏదో దొరుకుతుందని కాదు, ప్రభువు మనకు ఇచ్చిన రక్షణను బట్టి, ఆయనను సదా ఆరాధిస్తూ, ఆయనతో కలిసి పయనించాలి. నిత్యం ప్రభువు సన్నిధిలో గడపాలి. ఆయనతో మన జీవితం పెనవేసుకుని జీవించాలి. మనకు చక్కటి జీవితాన్ని ఇచ్చి, రక్షణ భాగ్యాన్ని ఇచ్చిన దేవుడిని ఎంతగా ఆరాధించినా తనివితీరనిది. ప్రభువులో మన ప్రతి అవసరం తీరుతుంది, ప్రతి సమస్య పరిష్కారం అవుతుంది. ఇందులో ఎలాంటి సందేహం లేదు. కానీ సమస్యల పరిష్కారం కోసం కాదు లేదా ఇంకేదో దొరుకుతుందని కాదు, ఆయన సమస్తం మనకు ఇచ్చాడు. ఆయన ప్రాణాలనే మనకు ఇచ్చాడు. నిత్యరాజ్యాన్ని కూడా మనకు ఇచ్చాడు. మనకు ఇంతకంటే ఏం కావాలి? కాబట్టి ప్రభువును కలిగి ఉండేందుకు మనం ప్రయాస పడదాం. ఆయన కోసమే జీవిద్దాం. భౌతికమైన ప్రతి అవసరాలు ప్రభువుకు తెలుసు. మనం వేడుకొనకముందే దేవుడికి తెలుసు. ఆయన ప్రేమను లోతుల్లో అనుభవించడం అలవర్చుకోవాలి. ఆయన పరిశుద్ధుడు కాబట్టి మనం పరిశుద్ధంగా జీవించాలి. మనం భావోద్వేగమైన ప్రవర్తనతో అనేకసార్లు దేవుడిని బాధిస్తూ ఉండవచ్చు. ఇది మన శరీరంలో ఒక ముల్లుగా మనతో పోరాడుతూనే ఉంటుంది. కాబట్టి వాటిని ప్రభువు శక్తితో అదుపులో ఉంచుకుంటూ, క్షమాపణలతో ముందుకు సాగిపోదాం. నొప్పించే మాటలు మాట్లాడితే క్షమాపణ వేడుకునేందుకు వెనుకాడకూడదు. అన్నింట్లో మనం అందరినీ మెప్పించలేం. సాధ్యమైనంత వరకు ప్రభువు మెచ్చే జీవితాన్ని జీవిద్దాం.

-పి.వాణిపుష్ప

అంతర్వాణి

# రుచికరమైన స్టార్టర్లు

పండుగలు మొదలయ్యింది కదా! మీ పాకశాస్త్ర నైపుణ్యం చూపించడానికి ఇదే మంచి అవకాశం అనుకుంటున్నారా? అయితే రుచికరమైన స్టార్టర్లతో శుభారంభం చేయండి. ఇంటిల్లపాదీ మనసు దోచేయండి..

## చికెన్ పాప్‌కార్న్

**కావాల్సినవి :** బోన్‌లెస్ చికెన్-500గ్రా

మారినేషన్ కోసం : అల్లంవెల్లుల్లి పేస్ట్-చెంచా, ఉప్పు-తగినంత,కారం-చెంచాన్నర, పసుపు-పావుచెంచా, ధనియాలపొడి-అరచెంచా, వెనిగర్-చెంచా, కొత్తిమీర తరుగు-చెంచాన్నర, గుడ్డు-1, మొక్కజొన్నపిండి-చెంచాన్నర, కోటింగ్ కోసం: బ్రెడ్‌క్రంబ్స్-ముప్పావుకప్పు, కార్న్ ఫ్లేక్స్ పొడి-కప్పులో మూడోవంతు, ఉప్పు-అరచెంచా, కారం-చెంచా, నూనె- వేయించడానికి సరిపడ.



**తయారీ :** ఒక పాత్రలో చికెన్ వేసుకుని మారినేషన్ చేయడానికి కావాల్సిన పదార్థాలన్నీ బాగా కలిపి ఫ్రిజ్‌లో రెండు గంటపాటు ఉంచాలి. మరొక పాత్ర తీసుకుని దీనిలో కోటింగ్ కోసం మొక్కజొన్నపిండి, బ్రెడ్‌క్రంబ్స్, కార్న్‌ఫ్లేక్స్ పొడి, ఉప్పు, కారం అన్నీ బాగా కలపాలి. మారినేట్ చేసి సిద్ధంగా పెట్టుకుననన చికెన్ ముక్కలని ఈ కోటింగ్ పొడిలో వేసి దొర్లించుకోవాలి. వీటిని నూనెలో ఎర్రగా వేయించుకుంటే చికెన్ పాప్‌కార్న్ సిద్ధం. వెజ్, నాన్‌వెజ్ ఏ స్టార్టర్‌లు చేసినా.. పదార్థాల్ని ఒకటి రెండు గంటలు మారినేట్ చేసి పెట్టుకుంటే ఆ రుచి ప్రత్యేకంగా ఉంటుంది.

## మష్రూమ్ 65..

**కావాల్సినవి :** పెరుగు-అర కప్పు, అల్లంవెల్లుల్లి పేస్ట్-చెంచా, ఎర్రని కశ్మీరి కారం-రెండు చెంచాలు, జీలకర్ర-చెంచా, ధనియాల పొడి-రెండు చెంచాలు, గరం మసాలా-చెంచా, కరివేపాకు-రెబ్బ, కార్న్‌ఫ్లోర్-రెండు చెంచాలు, మైదా-4 చెంచాలు, నిమ్మరసం-అరచెంచా, ఉప్పు-తగినంత, పుట్టగొడుగులు-200 గ్రా, నూనె-వేయించడానికి సరిపడ, ఉల్లికాడ-ఒకటి, బియ్యప్పిండి-రెండు చెంచాలు.



**తయారీ :** ముందుగా పుట్టగొడుగులని శుభ్రం చేసుకుని నిలువుగా తరిగి పెట్టుకోవాలి. ఒక పాత్రలో పెరుగుని క్రీంలా అయ్యేలా చిలికి పెట్టుకోవాలి. దీనికి అల్లం, వెల్లుల్లిపేస్ట్, గరంమసాలా, కారం, జీలకర్ర పొడి, ధనియాలపొడి, సన్నగా తరిగిన కరివేపాకు, మొక్కజొన్న పిండి, మైదా, బియ్యప్పిండి, ఉప్పు చివరిగా నిమ్మరసం వేసుకోవాలి. స్టౌ వెలిగించి కడాయి పెట్టుకుని నూనె పోసి వేడెక్కాక.. అప్పుడు మొక్కజొన్నపిండి మిశ్రమంలో మష్రూమ్స్‌ని వేసుకోవాలి. ముందే వేసుకుంటే వాటి నుంచి నీళ్లు ఊరి పిండి పలచబడుతుంది. వీలైనంత వరకూ పిండి పలచగా లేకుండా జాగ్రత్తపడాలి. లేదంటే కాస్త వియ్యప్పిండి వేసుకోవాలి. పిండిలో ముంచి మష్రూమ్స్‌ని నూనెలో దోరగా వేయించుకోవడమే. ఉల్లికాడల్ని సన్నగా తరిగి వడ్డించుకుంటే సరి.



## చట్‌పటా ఆలూ..

**కావాల్సినవి :** బేబీ ఆలూ (చిన్న బంగాళాదుంపలు)-15 (ఆలూ ముక్కలు కూడా తీసుకోవచ్చు), ధనియాల పొడి-రెండు చెంచాలు, కారం-చెంచా, ఆమ్‌చూర్ పొడి-రెండు చెంచాలు, గరంమసాలా- చెంచా, వేయించిన నువ్వులు-రెండు చెంచాలు, సోంపు పొడి-చెంచా, ఉప్పు-రుచికి తగినంత, నూనె-తగినంత, కరివేపాకు-రెబ్బ.

**తయారీ :** బంగాళా దుంపల్ని ఉడికించి పొట్టు తీసి పక్కన పెట్టుకోవాలి. వీటిని నూనెలో ఎర్రగా వేయించుకోవాలి. స్టౌ వెలిగించి మరొంక కడాయి పెట్టుకుని కొద్దిగా నూనె పోసుకుని వేడెక్కాక అందులో కరివేపాకు, వేయించిన ఆలూ,పైన చెప్పుకొన్న మసాలా పొడులు వేసి రెండు నిమిషాలు వేయించుకుంటే చట్‌పటా ఆలూ సిద్ధం.

## ప్రాన్ 65 ..



**కావాల్సినవి :** రొయ్యలు-250 గ్రా, పసుపు-పావుచెంచా, మిరియాలపొడి-పావుచెంచా, జీలకర్రపొడి- అరచెంచా, ఉప్పు-తగినం, ధనియాల పొడి-చెంచా, కారం-చెంచా, మొక్కజొన్న పిండి-చెంచా, సెనగపిండి-చెంచా, బియ్యప్పిండి-చెంచా, కరివేపాకు-రెబ్బ, నిమ్మరసం-చెంచా, నూనె తగినంత.

**తయారీ :** పసుపు వేసి రొయ్యల్ని శుభ్రం చేసుకోవాలి. గిన్నెలో రొయ్యలు, మసాలా పొడులు, పిండ్లు వేసి రొయ్యలకు బాగా పట్టించాలి. చివరిగా నిమ్మరసం, ఉప్పువేసి మరో కలపాలి. ఈ మసాలా పట్టించిన రొయ్యలని ఒక్కోటిగా నూనెలో వేయించుకుంటే ప్రాన్ 65 సిద్ధం.

## క్రిస్పీ కార్న్..

**కావాల్సినవి :** స్వీట్‌కార్న్-కప్పు, మైదా-రెండు చెంచాలు, మిరియాలపొడి-అరచెంచా, వెల్లుల్లి పలుకులు-అరచెంచా, ఉప్పు-తగినంత, నూనె-వేయించడానికి సరిపడ, టాంపరింగ్ కోసం: నూనె-రెండు చెంచాలు, వెల్లుల్లి రెబ్బలు-మూడు, పచ్చిమిర్చి- రెండు, ఉల్లికాడల తరుగు-పావుకప్పు, టొమాటోసాస్-పావుకప్పు, చిల్లీసాస్-చెంచా, సన్నగా తరిగిన క్యాప్సికమ్ ముక్కలు-పావు కప్పు, వెనిగర్-చెంచా, సోయాసాస్-చెంచా, ఉప్పు-తగినంత.



**తయారీ :** ఒక పాత్రలో మొక్కజొన్నపిండి, మైదా, ఉప్పు, మిరియాలపొడి చెంచాన్నర నీళ్లు పోసి కలిపి అందులో మొక్కజొన్న గింజల్ని కలిపి.. డిప్ ఫ్రై చేసుకోవాలి. ఎక్కువగా ఉన్న నూనె పీల్చుకొనేందుకు ఒక టిష్యూ పేపర్‌పై వేసుకోవాలి. వేరే కడాయిలో.. కొద్దిగా నూనె పోసుకుని వెల్లుల్లి పలుకులు, పచ్చిమిర్చి వేయించుకోవాలి. తర్వాత ఉల్లికాడలు. వీటిని సన్నగా తరిగి ఒక నిమిషం వేయించుకుని.. క్యాప్సికమ్ ముక్కలని వేయించుకోవాలి. ఇందులో టొమాటో సాస్, చిల్లీసాస్, సోయాసాస్, వెనిగర్ వేశాక డీప్‌ఫ్రై చేసి పెట్టుకున్న కార్న్ గింజలు, ఉప్పు వేసి వేయించుకుంటే క్రిస్పీకార్న్ సిద్ధం. □

# నీళ్లు చిందవిక !



చిన్న చిన్న గిన్నెలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసేస్తాం. లేదంటే సింక్ చుట్టూ పేరుకుపోయి వికారంగా కనిపిస్తాయి. కడిగే పని తేలిగ్గానే అయిపోతుంది. కానీ.. చుట్టూ నీళ్లు చిందడం, దుస్తులు తడవటమే చిరాకు తెప్పిస్తుంది. ఆ బాధ నుంచి తప్పించేందుకు 'స్ప్లాష్ గార్‌నడ బోర్డ్' వచ్చేసింది. దీనినన సింక్ కు అమర్చితే.. ఇక నీళ్లు చిందవు. నాణ్యమైన మెటీరియల్‌తో తయారై నదున ఎక్కువ కాలం మన్నుతుంది. ఇదెంత మెత్తగా ఉంటుందంటే అమర్చేటప్పుడు, తీసి శుభ్రం చేసేటప్పుడు చేతులకు ఇబ్బంది ఉండదు. స్టీలు, చెక్క కాదు కనుక తుప్పుపట్టదు. అరిటాకు లాంటి ఈ సాధనం వంటింటి అందాన్నీ పెంచుతుంది. □

# గ్రూప్ ఆఫ్ డెత్‌లో టీమిండియా




## బడా జట్లతో కఠిన పరీక్ష

### ఛాలెంజ్‌గా ఉమెన్స్ టి20 వరల్డ్ కప్

**న్యూఢిల్లీ:** మహిళల టి20 వరల్డ్ కప్-2024 కోసం భారత్ మహిళా జట్టు రెడీ అవుతోంది. అక్టోబరు 3వ తేదీ నుండి యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్ వేదికగా ఈ టోర్నమెంట్ జరగనుంది. ఉమెన్స్ టి20 వరల్డ్ కప్ టోర్నమెంట్ టీమిండియాకు గ్రూప్ ఆఫ్ డెత్ కానుంది. బడా జట్లతో కఠిన పరీక్షను ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఈ వరల్డ్ కప్ టోర్నీలో పాల్గొనే జట్లను రెండు గ్రూప్‌లుగా విభజించారు. ప్రతీ గ్రూప్‌లో 5 జట్లు ఉన్నాయి. గ్రూప్ ఎ లో ఇండియా, ఆస్ట్రేలియా, పాకిస్థాన్, న్యూజిలాండ్, శ్రీలంక ఉన్నాయి. ఇక గ్రూప్ బి లో దక్షిణాఫ్రికా ఇంగ్లాండ్, వెస్టిండీస్, బంగ్లాదేశ్, స్కాట్లాండ్ ఉన్నాయి. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 23 మ్యాచ్‌లు జరగనున్నాయి. అయితే హర్మన్ ప్రీత్ సేనకు ఈ వరల్డ్ కప్ టోర్నమెంట్‌లో గట్టి పోటీ ఎదురు కానుంది.

ప్రధానంగా మహిళా జట్లలో బలమైన ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, పాకిస్థాన్ వంటి టాప్ టీమ్‌ను ఓడిస్తేనే టోర్నీలో ముందుకు వెళుతుంది. ఆస్ట్రేలియా ఉమెన్స్ టీమ్ ఎంత స్ట్రాంగ్ అనేది ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. వారిని ఓడించాలంటే టీమిండియా అసాధరణ ప్రదర్శన చేయాల్సి ఉంటుంది. ఆస్ట్రేలియా ఉమెన్ టీమ్ 6 సార్లు ఛాంపియన్లు, డిఫెండింగ్ టైటిల్ హోల్డర్‌ను కూడా దక్కించుకున్న చరిత్ర జట్టుకు ఉంది. ఇక న్యూజిలాండ్ మహిళల జట్టు సైతం బలమైనదే. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ టీ20 ర్యాంకింగ్స్‌లో ఆ టీమ్ మూడో స్థానంలో ఉంది. మరోవైపు టీమిండియా మొదటిసారి టి20 ప్రపంచ కప్ కైవసం చేసుకునేందుకు లక్ష్యంగా పెట్టుకుంది. ఆస్ట్రేలియా, పాకిస్థాన్‌తో ఇండియా ఆడే మ్యాచ్‌లపై భారీ అంచనాలు ఉన్నాయ. అయితే గ్రూప్ ఎ లో శ్రీలంక మినహాయిస్తూ, మిగిలిన మూడు జట్లపై గెలవడం అంత ఈజీ కాదు. అందుకే టీమిండియాకు ఇది గ్రూప్ ఆఫ్ డెత్ అవుతుందని క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి.

**ఇండియా స్క్వాడ్:** హర్మన్ ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మందాన, షఫాలీ వర్మ, దీప్తి శర్మ, జెమిమా రోడ్రిగ్స్, రిచా ఘోష్, యాస్తికా భాటియా (ఫిట్‌నెస్ సాధించాల్సి ఉంది), పూజా వస్త్రాకర్, అరుంధతి రెడ్డి, రేణుకా సింగ్ ఠాకూర్, దయాళన్ హేమలత, ఆశా శోభన, రాధా యాదవ్, శ్రేయాంక పాటిల్ (ఫిట్‌నెస్ సాధిస్తే), సజన సజీవన్.

**ఆస్ట్రేలియా స్క్వాడ్:** అలిస్సా హిలీ (కెప్టెన్), డార్సి బ్రౌన్, యాష్ గార్డనర్, కిమ్ గార్త్, గ్రేస్ హారిస్, అలానా కింగ్, ఫోటో లిచ్‌ఫీల్డ్, తహ్లియా మెక్‌గ్రాతత్ (వికెట్ కీపర్), సఫీ మోలినక్స్, బెత్ మూనీ, ఎల్లీస్ పెర్రీ, మేగాన్ షట్, అన్నాబెల్ సదర్లాండ్, టేలా వ్లామిన్క్, జార్జియా వేర్‌హామ్.

**పాకిస్థాన్:** ఫాతిమా సనా (కెప్టెన్), అలియా రియాజ్, దయానా బేగ్, గుల్ ఫిరోజా, ఇరామ్ జావేద్, మునీబా అలీ, నష్రా సుంధు, నిదా దార్, ఒమైమా సోహైల్, సదాఫ్ షహాస్ సాదియా ఇక్బాల్ (షిట్‌నెస్ సాధిస్తే), సిద్రా అమీన్, సయ్యదా, అరూబ్ షా, తస్మియా రుబాబ్, తుబా హసన్.

**న్యూజిలాండ్:** సోఫీ డివైన్ (కెప్టెన్), జుజీ బేట్స్, ఈడెన్ కార్సన్, ఇజ్జీ గేజ్, మ్యాడీ గ్రీన్, బ్రూక్ మాలిడె, ఫ్రాన్స్ జోనాస్, లి కాస్పెరెక్, మెలీ కెర్, జెస్ కెర్, రోజ్మేరీ మెయిర్, మోలీ పెన్ ఫోల్డ్, జార్జియా ప్లిమ్మర్, హన్నా రోవ్, లీ తహు.




## ఓపెన్ వరల్డ్ బ్యాడ్మింటన్ సెమీస్‌లో భారత్ జోడీ

### చైనీస్ తైపీ జంటపై గెలిచిన గాయత్రి, జాలీ

### క్వార్టర్ ఫైనల్లో ఓడిన వరల్డ్ మాజీ నంబర్ వన్ శ్రీకాంత్

**న్యూఢిల్లీ:** వరుసగా ఐదు టోర్నమెంట్లలో క్వార్ట్ ఫైనల్ దాటి ముందుకు వెళ్ల లేకపోయిన భారత్‌కు చెందిన పుల్లెల గాయత్రి-ట్రెసా జాలీ ద్వయం ఆ అడ్డంకిని ఎట్టకేలకు ఆరో ప్రయత్నంలో అధిగమించింది. మకావ్ ఓపెన్ వరల్డ్ టూర్ సపర్-300 బ్యాడ్మింట్ టోర్నమెంట్‌లో మూడో సీడ్ గాయత్రి-జాలీ జంట సెమీ ఫైనల్లోకి దూసుకెళ్లింది. మకావ్‌లో జరిగిన క్వార్టర్ ఫైనల్లో గాయత్రి-జాలీ జోడీ 21-12, 21-17తో ఆరో సీడ్ చైనీస్ తైపీకి చెందిన సు యిన్ హుయ్-లోన్ జియున్ జంటపై గెలిచింది. గత జూన్‌లో సింగపూర్ ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-750 టోర్నీలో సెమీ ఫైనల్ చేరి తర్వాత గాయత్రి-జాలీ జోడీ ఐదు టోర్నీలు ఆడారు. అయితే ఈ ఐదు టోర్నీలో వారు క్వార్టర్ ఫైనల్ దాటలేకపోయారు. మరోవైపు పురుషుల సింగిల్స్ విభాగంలో భారత్ ఆటగాళ్లు అర్థంతరంగా ఇంటిదారి పట్టారు. బరిలో మిగిలిన భారత్‌కు చెందిన ఒకే ఒక్కడు ప్రపంచ మాజీ నంబర్ వన్ క్రీడాకారుడు కిడాంబి శ్రీకాంత్ క్వార్టర్ ఫైనల్లో పరాజయంతో వెనుదిరిగాడు. హాంకాంగ్‌కు చెందిన ఎన్జీ కా లాంగ్ అంగుస్‌తో జరిగిన మ్యాచ్‌లో శ్రీకాంత్ 16-21, 12-21తో ఓడిపోయాడు.



### చైనా ఓపెన్‌లో క్వార్టర్స్‌కు ముందే

## బోపన్న ఓటమి

**న్యూఢిల్లీ:** భారత్ సీనియర్ టెన్నిస్ స్టార్ ఆటగాడు రోహన్ బోపన్న ఓటముల పరంపర కొనసాగుతోంది. యూఎస్ ఓపెన్‌లో క్వార్టర్స్‌కు ముందే ఇంటిదారి పట్టిన బోపన్న తాజాగా శనివారం జరిగిన చైనా ఓపెన్‌లోనూ నిరాశపరిచాడు. అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఎటిపి)-500 టోర్నీ అయిన చైనా ఓపెన్ పురుషుల డబుల్స్‌లో క్రొయేషియాకు చెందిన ఇవాన్ డోడిగ్‌తో కలిసి ఆడిన భారత్ స్టార్‌కు తొలి రౌండ్‌లోనే చుక్కెదురైంది. ఈ మ్యాచ్‌లో బోపన్న ద్వయానికి అన్‌సీడెడ్ ఆటగాళ్లు చెక్ పెట్టారు. చైనా ఓపెన్‌లో ఫేవరెట్‌గా అడుగుపెట్టిన బోపన్న-ఇవాన్ జోడీకి ఫ్రాన్సిస్కోకు చెందిన సెరునుడొలో, నికోలస్ ద్వయం బోపన్న జంటకు గట్టి పోటీ ఇచ్చింది. తొలి సెట్‌ను ఒక్క పాయింట్ తేడాతో గెలుపొంది, రెండో సెట్‌ను కూడా అంతే తేడాతో సొంతం చేసుకుంది. దాంతో బోపన్నద్వయం 5-6, 6-7తోఅనూహ్యంగా ఓటమిపాలైంది.

# రెండో రోజు ఆట రద్దు

### నిరాశలో భారత్, బంగ్లా జట్లు

**న్యూఢిల్లీ:** టీమిండియా-బంగ్లాదేశ్ జట్ల మధ్య జరుగుతున్న రెండో టెస్టు మళ్లీ రద్దయింది. శనివారం నాడు కాన్పూర్ వేదికగా జరగాల్సిన రెండో రోజు ఆట ఒక్క బంతి కూడా పడకుండానే రద్దయింది. వర్షం కారణంగా రెండో రోజు మ్యాచ్‌ను నిర్వహించడం సాధ్యం రాలేదని, అందువల్ల ఈ మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు రిఫరీలు ప్రకటించారు. ఇక కాన్పూర్‌లో గురువారం రాత్రి నుండి వర్షం కురుస్తోంది. దీంతో మైదానం చిత్తడిగా మారింది. అందుకే తొలి రోజు శుక్రవారం ఉదయం 9 గంటలకు టాస్ వేయాల్సి ఉండగా, గంట సేపు ఆలస్యం అయ్యింది. ఇక మ్యాచ్ 10.30 గంటలకు ప్రారంభమైంది. 8.3 ఓవర్ వద్ద ఓపెనర్ జకీర్ హసన్‌ను పేసర్ ఆకాశ్ దీప్ డకౌట్ చేశాడు. ఆకాశ్ వేసిన బంతిని డిఫెన్స్ ఆడబోయిన జకీర్ స్లిప్‌లో యశస్వీ జైస్వాల్‌కు చిక్కాడు. కాసేపటికే మరోఓపెనర్ షదమన్ స్లామ్ 24 పరుగులు చేసేటప్పటికి ఆకాశ్ పెవిలియన్ పంపాడు. అతడిని ఎల్‌బీడబ్ల్యూగా ఔట్ చేశాడు. ఈ దశలో మొమినుల్ హక్,



నజ్ముల్ షాంటో 31పరుగులతో ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే ప్రయత్నం చేశారు. వీరద్దరూ 3 వికెట్‌కు 51 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. బాంగ్లాదేశ్ 3 వికెట్ల నష్టానికి 107 పరుగులు చేసే సమయానికి వర్షం భారీగా పెరగడంతో ఆ మ్యాచ్‌ను రిఫరీలు రద్దు చేశారు. ఆ సమయంలో బంగ్లా బ్యాటర్లు మొమినుల్ హక్ 40 పరుగులు, ముష్ఫికర్ రహీమ్ 6 పరుగులతో క్రీజులో ఉన్నారు. కాగా ఇప్పటికే రెండు టెస్టుల సిరీస్‌లో భాగంగా ఒక టెస్టు గెలిచిన భారత్ 1-0 ఆధిక్యంలో కొనసాగుతోంది.

## వన్డేలో ఆసిస్ అతి పెద్ద ఓటమి

### ఇంగ్లండ్ చేతిలో ఘోర పరాజయం

**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్‌తో జరిగిన వన్డే మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ఘోర పరాజయాన్ని చవిచూడాల్సి వచ్చింది. వన్డేల్లో ఇది 4వ అతి పెద్ద ఓటమిగా నమోదైంది. ఇంగ్లండ్-ఆస్ట్రేలియా జట్ల మధ్య ఐదు వన్డేల సిరీస్‌లో నాలుగో మ్యాచ్ లార్డ్స్ వేదికగా జరిగింది. వర్షం కారణంగా అంపైర్లు మ్యాచ్‌ను 39-39 ఓవర్లకు కుదించారు. తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ 39 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 312 పరుగులు చేసింది. అనంతరం ఆస్ట్రేలియా జట్టు 24.4 ఓవర్లలో 126 పరుగులులకే కుప్పకూలింది. ఆస్ట్రేలియా కెప్టెన్ మిచెల్ మార్ష్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్నాడు. ప్రారంభం నుండి ఇంగ్లండ్ వైపు నుండి చాలా దూకుడు బ్యాటింగ్ కనిపించింది. ఓపెనర్ ఫీల్‌స్టార్ 27 బంతుల్లో 22 పరుగులు చేశాడు. ఇది కాకుండా బెన్ డకెట్ 62 పరుగులు చేశాడు. మిచెల్ స్టార్క్ వేసిన ఒకే ఓవర్‌లో లియామ్ లివింగ్‌స్టోన్ 28 పరుగులు ఇచ్చాడు. ఇక లక్ష్య ఛేదనలో ఆస్ట్రేలియాకు శుభారంభం లభించింది. ఓపెనర్ ట్రావిస్ హెడ్, కెప్టెన్ మిచెల్ మార్ష్‌లు తొలి వికెట్‌కు 8.4 ఓవర్లలో 68 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. మార్ష్ 34 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్ సాయంతో 28 పరుగులు చేశాడు. కాగా ట్రావిస్ హెడ్ 23 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో 34 పరుగులు చేశాడు. అయితే ఆ తర్వాత ఇన్నింగ్స్ తడబడింది. జట్టులోని మిడిల్, లోయర్ ఆర్డర్ పూర్తిగా ఫ్లాప్ అయింది. ఇంగ్లండ్ తరపున మాథ్యూ పాట్స్ 4 వికెట్లు తీయగా, బ్రైడెన్ కార్సే 3 వికెట్లు తీయడంతో వెంటనే ఇన్నింగ్స్‌ను ముగించారు. ప్రస్తుతం 5 మ్యాచ్‌ల సిరీస్ 2-2తో సమమైంది. ఇంగ్లండ్ కెప్టెన్ హ్యారీ బ్రూక్ తన అద్భుతమైన ఇన్నింగ్స్‌తో ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

# ఇకపై ఈజీగా రుణాలు: ఆర్‌బిఐ


**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 28:** పెద్ద సంఖ్యలో రుణ గ్రహీతలకు ఉపశమనం కలిగించేలా రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. లోన్ల జారీని మరింత సులభతరం చేసే దిశగా, న్యూ టెక్నాలజీ ప్లాట్‌ఫామ్ యూనిఫైడ్ లెండింగ్ ఇంటర్‌ఫేస్ (యుఎల్ఐ) తీసుకురాబోతుంది. ఇది ఒక డిజిటల్ ప్లాట్‌ఫాం. ఇది రుణాల జారీ ప్రక్రియను క్రమబద్ధీకరించి, మరింత సులభతరం చేస్తుందని చెప్పారు స్పైస్ మనీ ఫౌండర్ అండ్ సిఇఒ దిలీప్ మోడీ. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని రైతులకు పంట రుణాల జారీకి, చిన్న మొత్తాల్లో లోన్లు పొందాలనుకునే చిన్న వ్యాపారులు వంటి వారికి ఈజీగా లోన్లు అందించేందుకు తోడ్పడుతుంది. యుఎల్ఐని ఇండియాలో మరో యుపిఐగా చెప్పొచ్చు. యుపిఐలా ప్రాచుర్యం కల్పించాలని ఆర్‌బిఐ చూస్తోంది. యుఎల్ఐ అనేది సదరు రుణ గ్రహీత సంబంధిత సమాచారాన్ని అంతా ఒకే ప్లాట్ ఫాంలో నిక్షిప్తం చేస్తుంది. ఇక్కడ ఫైనాన్షియల్, నాన్ ఫైనాన్షియల్ సమాచారం పొందవచ్చు. రుణ గ్రహీత అర్హతను నిర్ధరించేందుకు ఆధార్, ఇ-కెవైసి రికార్డులు, పాన్ వివరాలు, స్టేట్ ల్యాండ్ రికార్డ్స్ వంటివి సరిపోతాయని భావిస్తోంది. రియల్ టైమ్ ప్రాతిపదికన రుణ గ్రహీత డేటా మొత్తం ఒకే ప్లాట్‌ఫాంలో కనిపిస్తుంది. దీంతో రుణం పొందే అర్హతను తెలుసుకునేందుకు పెద్దగా సమయం అవసరం లేదు. దీంతో లోన్




అప్లికేషన్ల పరిశీలన, జారీ ఈజీ అయిపోతుంది. బ్యాంకు బ్రాంచ్‌ను సందర్శించాల్సి అవసరం లేకుండానే సమయాన్ని ఆదా చేస్తూ క్షణాల్లో లోన్ పొందే వెసులుబాటును కూడా ఇది కల్పిస్తుందని తెలుస్తోంది.

## ఎన్ఎస్ఇ, బిఎస్ఇ ట్రాన్సాక్షన్ ఛార్జీలు పెంపు ..

**ముంబై, సెప్టెంబర్ 28:** దేశీయ స్టాక్ మార్కెట్లు కొన్ని నెలలుగా తమ ప్రతాపాన్ని చూపిస్తున్నాయి. ఈ క్రమంలో బుల్ జోరును కొనసాగిస్తూ సరికొత్త జీవిత కాల గరిష్టాలకు ఎగబాకుతున్నాయి. ఈ క్రమంలో బెంచ్ మార్క్ సూచి సెన్సెక్స్ ఇటీవల 85వేల మార్కును అధిగమించింది. మార్కెట్లో రోజు రోజుకూ కొత్త కంపెనీ ఐపిఒలు రావడం కూడా మార్కెట్ బెంచ్ మార్క్ సూచీల పెరుగుదలకు కారణంగా కొందరు నిపుణులు చెబుతున్నారు. అయితే ప్రస్తుతం మార్కెట్లో ఇన్వెస్టర్లు, నిపుణులు త్వరలోనే సెన్సెక్స్ సూచి లక్ష పాయింట్ల మార్కును తాకుతుందని భావిస్తున్నారు. అయితే ఈ యేడాదే సూచి మార్కును అందుకోవడంలో విజయం సాధిస్తుందా లేక ఇంకా సమయం పడుతుందా అనే దానిపై మార్కెట్లో పెద్ద చర్చ కొనసాగుతోంది. వాస్తవానికి భారతీయ స్టాక్ మార్కెట్లు క్రమంగా పెరగడానికి గల కారణాలను పరిశీలిస్తే బలమైన ఆర్థిక అంచనాలు, ప్రపంచ మార్కెట్ పరిస్థితులను మెరుగుపరచడం, సహాయక విధాన నిర్ణయాలు, దేశీయ స్థాయిలో పెట్టుబడులను పెంచడం వంటి కీలక కారణాలు తోడ్పాటును అందిస్తున్నాయి. దీనికి తోడు భారీగా రిటైల్ ఇన్వెస్టర్లు రాకతో లిక్విడిటీ,డిమాండ్ పెరిగిందని నిపుణులు చెబుతున్నారు. సెన్సెక్స్‌ను ట్రాక్ చేస్తున్న కొందరు నిపుణులు వచ్చే యేడాది ప్రారంభంలో సెన్సెక్స్ సూచి లక్ష పాయింట్లకు చేరుకోవచ్చని భావిస్తున్నారు. కాబట్టి కొంతమంది నిపుణులు ఈ విషయంలో భిన్నమైన అభిప్రాయాలను కలిగి ఉన్నారు. వారు




మాత్రం బెంచ్ మార్క్ సూచి లక్ష పాయింట్ల స్థాయికి చేరుకోవడానికి దాదాపు మూడేళ్లు పట్టొచ్చని వాదిస్తున్నారు. ఇదిలా ఉండగా, భారతీయ స్టాక్ ఎక్స్ఛేంజీలు ఎన్ఎస్ఇ, బిఎస్ఇ కరెన్సీ, ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ డీల్స్ కోసం తమ లావాదేవీల ఛార్జీలను సవరించాయి. ఎన్ఎస్ఇ, బిఎస్ఇ సవరించిన లావాదేవీ ఛార్జీలు అక్టోబర్ 1 నుంచి వర్తిస్తాయని స్టాక్ ఎక్స్ఛేంజీలు వేర్వేరు సర్క్యూలర్‌లలో తెలిపాయి. సెబి స్టాక్ ఎక్స్ఛేంజీలతో సహా మార్కెట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో వ్యవహరించే సంస్థల సభ్యులందరికీ ఒకే విధమైన రుసుము నిర్మాణాన్ని తప్పనిసరి చేసిన తర్వాత ఈ చర్య వచ్చింది. ఛార్జీలు సవరించిన తర్వాత కోటి ప్రీమియం ట్రేడ్‌కు రూ.3,250 చెల్లించాల్సి ఉంది. మార్కెట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్‌స్టిట్యూషన్‌ల ఛార్జీలకు సంబంధించి సెబి జులైలో సర్క్యులర్‌లను జారీ చేసింది.

## భారత్‌లో పెరుగుతున్న వైద్య ఖర్చులు..

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 28:** దేశంలో వైద్య ఖర్చులు మరింత భారంగా మారుతున్నాయి. ద్రవ్యోల్బణం కారణంగా వీటి వ్యయం వార్షికంగా 14 శాతం మేర పెరుగుతోంది. ఇది కుటుంబాలపై ఆర్థికభారం కానుంది. ఈ విషయాన్ని ఎసికెఓ ఇండియా హెల్త్ ఇన్సూరెన్స్ ఇండెక్స్ 2024 నివేదికలో వెల్లడించింది. దీంతో పాటు పలు ఆసక్తికర విషయాలను ఈ నివేదిక విడుదల చేసింది. ఎసికెఓ విడుదల చేసిన నివేదిక ప్రకారం, చాలా మంది ఆసుపత్రి ఖర్చుల్లో 23శాతం మొత్తాన్ని రుణాల ద్వారా తీరుస్తున్నట్లు తెలిసింది.



దీంతో ఈ కుటుంబాలపై తీవ్ర ఆర్థికభారం పడుతోంది. ఆరోగ్య సంరక్షణ ఖర్చుల్లో 62 శాతాన్ని జేబుల నుంచి స్వయంగా వెచ్చిస్తున్నారని తెలుస్తోంది. అనుకోకుండా వచ్చే అనారోగ్య సమస్యల నుంచి బయపడేందుకు మెరుగైన ఆరోగ్య కవరేజీ ముఖ్యమని ఈ నివేదిక అభిప్రాయపడింది. ఢిల్లీ ఎన్‌సిఆర్‌లోనే కిడ్నీకి సంబంధించి ఎక్కువగా క్లెయిమ్‌లు నమోదయ్యాయని నివేదిక తెలిపింది. ఆ తర్వాత కొచ్చి, సికింద్రాబాద్, బెంగళూరు, జైపూర్ నగరాల్లో కిడ్నీ సంబంధిత క్లెయిమ్‌ల సంఖ్య సగటు కంటే అధికంగా ఉందని వెల్లడించింది. కిడ్నీ సమస్యతో బాధపడుతున్న వారి సగటు వయసు 47 కాగా, ఈ సమస్య కారణంగా అందించిన చికిత్సతో నమోదైన బిల్లు మొత్తం ఒక్కరికి గరిష్ఠంగా రూ.24,73,894గా ఉందని తెలిపింది. కోల్‌కత్తా, ముంబై నగరాల్లో మరీ ముఖ్యంగా 31-35 మధ్య వయసున్న వారు ఎక్కువగా గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నట్లు వెల్లడించింది. కేన్సర్ రేటు రానున్న యేళ్లలో పెరిగే అవకాశం ఉందని నివేదిక తెలిపింది. 2020 నుంచి 2025 నాటికి కేన్సర్ కేసులు 13శాతం పెరగొచ్చని అంచనా వేసింది. ఇదిలా ఉండగా, తాజాగా కేంద్రకేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలోని 70 యేళ్లు, అంతకంటే ఎక్కువ వయసు కలిగిన సీనియర్ సిటిజన్లందరికీ ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య బీమా కింద బీమా కవరేజ్ అందిస్తున్నట్లు ప్రకటించింది. దీంతో ఆర్థికస్థితితో సంబంధం లేకుండా రూ.5 లక్షల వరకు ఉచిత చికిత్స సౌకర్యాన్ని పొందొచ్చు.

## భారీగా పెరిగిన నిత్యావసరాల ధరలు


**ముంబై, సెప్టెంబర్ 28:** దసరా పండుగకు ముందు నిత్యవసర సరుకుల ధరలు పెరగడంతో సామాన్యుడు భగ్గుమంటున్నాడు. కూరగాయల ధరలు, పప్పులు, నూనెలు, బియ్యం ఇలా ఒక్కటేమిటీ దేనిని పట్టుకున్నా షాక్ కొట్టేలా ఉంది పరిస్థితి. పిల్లల చదువులు, ఇంట్లో నిత్యావసర సరుకులు, ఇంటి కిరాయిలు ఇతర ఖర్చులకు అరకొర సంపాదించే సామాన్యుడి జీతం నెల తిరిగేసరికి ఆవిరైపోతుంది. ఇక దినసరి కూలీ విషయం సరేసరి. నిత్యావసర సరుకులు పెరుగుదలపై ప్రభుత్వ నియంత్రణ లేకపోవడంతో ఇష్టారీతిగా సరుకులధరలు పెరిగిపోతున్నాయి. ఫలితంగా సామాన్యుడు పెరిగిన ధరలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నాడు. గత కొంతకాలంగా పెరిగినధరలు, ఇతర వ్యయాలతో కుటుంబ బడ్జెట్ తలకిందులవుతుంది. ఇంటి కిరాయిలు, పాలు, చక్కెర, పప్పులు, బియ్యం, కూరగాయలు, ఇలా ఒక్కటేమిటి అన్ని రకాల నిత్యావసర ధరలు భగ్గుమంటున్నాయి. పెరిగిన ధరలతో సామాన్యుల నోట మాట రావడం లేదు. ప్రస్తుతం లీటరు నూనె ప్యాకెట్‌పై ఏకంగా రూ.20 నుంచి రూ.45కు పెరిగింది. బియ్యం ధరలు క్వింటాల్‌కు రూ.300 నుంచి రూ.500 పెరిగాయి. ఇక పప్పుల ధరలు కూడా కొండెక్కి కూర్చున్నాయి. అందులో భాగంగా కందిపప్పు కేజీ రూ.150నుంచిరూ.175, పెసరపప్పుకేజీరూ.135 నుంచి రూ.150, మినపప్పు రూ.135కి చేరింది. అల్లం కిలో రూ.100 నుంచి రూ.150 వరకుఉంది. వెల్లుల్లి కిలోరూ.300 నుంచి రూ.360, ఎండు మిర్చి రూ.200గా ఉంది. ఇక ఉల్లిధరలు అయితే రూ.60 నుంచి కిందకు దిగడం లేదు. అటూ కూరగాయల ధరలు కూడా అంతే ఉన్నాయి.



# వాణిజ్యం

## బుక్ మై షో సిఇఒకు సమన్లు

**ముంబై, సెప్టెంబర్ 28:** ప్రముఖ టిక్కెట్ బుకింగ్ ప్లాట్‌ఫామ్ బుక్ మై షో సిఇఒ, సహ వ్యవస్థాపకుడు అశీష్ హేమరాజనికి చుక్కెదురైంది. బ్రిటిష్ రాక్ బ్యాండ్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమానికి సంబంధించిన టిక్కెట్లను బ్లాక్‌లో విక్రయించిన ఆరోపణ తీవ్ర వివాదానికి దారితీసింది. దీంతో ముంబై పోలీసులు ఆయనకు సమన్లు జారీ చేసినట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. సిఇఒతో పాటు కంపెనీ టెక్నికల్ హెడ్‌కు కూడా సమన్లు పంపినట్లు తెలుస్తోంది. వచ్చే యేడాది జనవరిలో 19 నుంచి 21 వరకు నవీ ముంబైలోని డివై పాటిల్ స్టేడియంలో కోల్డ్ ప్లే కార్యక్రమం జరగనుంది. బ్రిటిష్ రాక్‌బ్యాండ్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కన్సర్ట్‌కు అనూహ్య స్పందన వస్తోంది. దీంతో బ్లాక్‌లో ఈ ప్రోగ్రామ్ టిక్కెట్ల విక్రయం జరిగినట్లుగా ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ అంశంపై న్యాయవాది అవిత్ వ్యాస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కోల్డ్‌ప్లే టిక్కెట్ ధర వాస్తవానికి రూ.2500 ఉందని, కానీ థర్డ్‌పార్టీ ద్వారా రూ.3 లక్షలకు విక్రయిస్తున్నారని అందులో ఆరోపించారు. కోల్డ్‌ప్లే అభిమానులను బుక్‌మై షో మోసం చేసిందని, అందుకుగానూ వీరిపై కేసు నమోదుచేయాలని ఆయన కోరారు. ఇచ్చిన ఫిర్యాదుపై ముంబై పోలీస్ ఎకనామిక్ అఫెన్సెస్ వింగ్ విచారణ ప్రారంభించింది. ఇప్పటికే పలువురు బ్రోకర్లను గుర్తించింది.




## 4 బిలియన్ డాలర్లతో అదానీ డేటా సెంటర్

**ముంబై, సెప్టెంబర్ 28:** ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా డేటా సెంటర్లకు భారీ డిమాండ్‌ఏర్పడింది. దీంతో దిగ్గజ కంపెనీలు ఈ వ్యాపారంపై దృష్టిసారించాయి. ఈ నేపథ్యంలో దేశీయ దిగ్గజ సంస్థ అదానీ గ్రూప్ ఒకడుగు ముందుకేసి 4 బిలియన్ డాలర్లతో డేటా సెంటర్‌విస్తరన చేపట్టడానికి ప్రయత్నాలను వేగవంతం చేస్తుంది. డేటా సెంటర్ సేవలతో అదానీ గ్రూప్ తన అవసరాలను తీర్చుకోవాలని చూస్తుంది. ఇప్పటికే సంస్థ ఆధ్వర్యంలోని అదానీ కన్నెక్స్ ప్రైవేట్ లిమిటెడ్, అదానీ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్, వర్జీనియా-ఆధారిత ఎడ్జ్‌కనెక్ట్ మధ్య జాయింట్ వెంచర్, ప్రస్తుతం 17 మెగావాట్ల డేటా సెంటర్ సామర్థ్యాన్ని నిర్వహిస్తోంది. దీనితో పాటు నిర్మాణ దశల్లో 210 ఎండబ్ల్యూల ప్రాజెక్ట్ జరుగుతుంది. డేటా సెంటర్ సేవలకు డిమాండ్ విపరీతంగా పెరగడంతో, అదానీ గ్రూప్ ఇప్పుడు ఒకటి నుంచి 1.5 గిగావాట్ల డేటా సెంటర్ సామర్థ్యాన్ని రాబోయే ఒకటి నుంచి రెండు సంవత్సరాలలో సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీంతో భారీ ఖర్చులకు కూడా వెనుకాడడం లేదు. అందుకే వేగంగా ఈ సామర్థ్యాన్ని సాధించడానికి అదనంగా 4బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టాలని కంపెనీయోచిస్తోంది. వ్యూహాత్మక మార్పులో భాగంగా డేటా సెంటర్ వ్యాపారంలోకి నిధులను మళ్లించడానికి ఇతర రంగాల్లో పెట్టుబడులు తగ్గించే అవకాశం ఉంది. ప్రస్తుతం అదానీగ్రూప్ భారత దేశ డేటాసెంటర్ మార్కెట్లో కేవలం 2.5 శాతంవాటాను మాత్రమే కలిగి ఉంది. ఇది దాని ప్రస్తుత సామర్థ్యం 700 ఎండబ్ల్యూ నుంచి 2030 నాటికి 4 జిడబ్ల్యూకి విస్తరిస్తుంది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.